Pubilshed from Vijayawada

PRGI NO : APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




విజయవాడ VIJAYAWADA | సంపుటి : 15 Vol.No : 15 | సంచిక : 181 Issue No : 181 | ఆదివారం Sunday | అక్టోబర్ 25, 2026 25 OCTOBER 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## అధికారులు, సిబ్బంది 24 గంటలూ అప్రమత్తంగా ఉండాలి

### మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

» ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉండాలని ఆదేశం

ప్రజాభూమి ప్రతినిధి అమరావతి : అర్నాబ్ తుపాను హెచ్చరికల నేపథ్యంలో ఆర్‌అండ్‌బీ శాఖ యంత్రాగాన్ని రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అప్రమత్తం చేశారు. తుపాను ప్రభావం పూర్తిగా తగ్గే వరకు అధికారులు, సిబ్బంది 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండాలని స్పష్టం చేస్తూ.. ఎలాంటి అత్యవసర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. తుపాను పరిస్థితులపై ఈఎన్‌సీ, సీఈ, ఇతర ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని దిశా నిర్దేశం చేశారు.

- మిగతా 2లో..

# మీ ఏకగ్రీవాలు మరిచారా..?




### నేరమయ రాజకీయాలతో ఫ్యాక్షనిజం, నక్సలిజం తరహా సమస్యలు

» దాడులు చేస్తుంటే రాష్ట్రాన్ని రాక్షసులకు వదిలేయాలా..? » దాడులు..పిటిషన్లు..
» టిగెంట్లు-ఇదె గొడ్డలి పార్టీ నైజం » ఏపీ వ్యాప్తంగా స్వేచ్ఛగా నామినేషన్లు వేస్తూనే వ్యవస్థలను తప్పు పడుతున్నారు » ఎన్నికలే కాదు... మేనకోడలు పెళ్లికి సైతం అడ్డుపడుతున్నాడు » గొడ్డలి పార్టీ అధ్యక్షునికి రాజకీయ విలువలే కాదు... కుటుంబ బంధాలూ లేవు » మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: జగన్ అన్ని విధాలా ఫెయిల్యూర్ వ్యక్తి అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ చేసిన అరాచకాలను వివరిస్తూ శనివారం క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల సందర్భంగా చేసిన అరాచకాలను... అకృత్యాలను ఏకరువు పెట్టారు. వీడియోలను ప్రదర్శించారు. అదే హింస, అవే అబద్ధాలు, అవే అరాచకాలు పేరుతో బుక్ లెట్ విడుదల చేశారు. ఇదే క్రమంలో గొడ్డలి పార్టీ అధ్యక్షుడి నైజాన్ని వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."సీఎంగా, పార్టీ నాయకుడిగా, విద్యార్థిగా, కొడుకుగా, అన్నగా, ఓ పౌరుడిగా ఇలా అన్నిట్లోనూ గొడ్డలి పార్టీ అధ్యక్షుడు విఫలం అయ్యాడు. కనీసం పౌరుడిగానూ ఆలోచన చేసే శక్తి అతనికి లేకుండా పోయింది. ఇలాంటి వ్యక్తులను ఎంచుకోవటం వల్ల సమాజానికి భద్రత వస్తుందా అనేది ప్రజలు ఆలోచన చేయాలి.

2 పేజీలో..



## పీసుమామిడి పేలుడు ఘటనపై జగన్ దిగ్భ్రాంతి..

» ఏడుగురు మృతి చెందడంపై తీవ్ర విచారం » మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి

ప్రజాభూమి ప్రతినిధి అమరావతి : అల్లూరి సీతారామరాజు జిల్లా పీసీమామిడి గ్రామంలో జరిగిన పేలుడు ఘటనపై మాజీ ముఖ్య మంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ఆరుగురు కార్మికులతో పాటు ప్రభుత్వ ఉపాధ్యాయురాలు సునీత మృతి చెందడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి కోసం వచ్చిన కార్మికులు, విధి నిర్వహణలో ఉన్న ఉపాధ్యాయురాలు ఇలా ఆకస్మికంగా ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదాన్ని మిగిల్చిందన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసినవైయస్ జగన్, ఈ కష్ట సమయంలో వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవం తుడిని ప్రార్థించారు.ప్రమా దానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపించాలని, మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తగిన ఆర్థిక పరిహారం అందించి అన్ని విధాలుగా అండగా నిలవాలని కోరారు.

## అల్లూరి జిల్లాలో పేలుడు ప్రమాదం..



» ఐదుగురి మృతి » రోడ్డు పనుల కోసం కొండను పేల్చుతుండగా ఘటన » ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి » మృతుల్లో టీచర్, డ్రైవర్, ముగ్గురు కూలీలు

ప్రజాభూమి ప్రతినిధి, అల్లూరి జిల్లా : ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డు నిర్మాణ పనుల కోసం కొండను పేల్చే క్రమంలో జరిగిన పేలుడులో ఐదుగురు మరణించగా, పలువురు గాయపడ్డారు.వివరాల్లోకి వెళితే.. అనంతగిరి మండలం పినకోట సమీపంలో రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి.

ఇందులో భాగంగా కొండను తొలగించేందుకు కార్మికులు జిలెటిన్ స్టిక్స్‌ను ఉపయోగించి పేలుడుకు సిద్ధమయ్యారు. అదే సమయంలో అటుగా వస్తున్న ఓ టిప్పర్ లారీ పేలుడు ధాటికి అదుపుతప్పి బోల్తా పడింది.ఈ దుర్ఘటనలో ఒక టీచర్, టిప్పర్ డ్రైవర్‌తో పాటు ముగ్గురు కార్మికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న వెంటనే అధికారులు, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతులను టీచర్ సునీత (వైజాగ్), మణి (దేవరాపల్లి), నారాయణ రావు (చీడకాడ), పవన్ కుమార్ (కడప)గా గుర్తించారు. మరొకరి వివరాలు తెలియాల్సి ఉంది. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## చంద్రబాబు చేతిలో కీలుబొమ్మలా ఎస్ఈసీ

### ప్రభుత్వం, ఎస్ఈసీ, పోలీసులు కుమ్మక్కై ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నారు



» టీడీపీ దుర్మార్గాలకు వంతపాడిన పోలీసులను ఇప్పటికే గుర్తించాం
» చట్టాలను ఉల్లంఘించిన పోలీసులపై న్యాయపోరాటం చేస్తాం
» మీడియా కళ్లుగప్పి నామినేషన్ కేంద్రాల్లో టీడీపీ అరాచకాలు
» పోలీసుల సమక్షంలోనే నామినేషన్ పత్రాల చించివేతలు
» ఫ్యాన్ గుర్తుకు ఓటేసి కూటమి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి
» మాజీ మంత్రి అంబటి రాంబాబు

ప్రజాభూమి ప్రతినిధి,గుంటూరు: స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో తెలుగుదేశం ప్రభుత్వం, పోలీసులు, ఎన్నికల కమిషన్ కుమ్మక్కై రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నాయని వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్రంగా మండిపడ్డారు. గుంటూరులోని తన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..

2 పేజీలో..

## బందరు కార్పొరేషన్ కూటమిదే

### మచిలీపట్నంలో కూటమి నాయకుల ప్రచార జోరు

» కూటమి పాలనలోనే మాత్రమే బందరు అభివృద్ధి సాధ్యం
» 58, 60 వార్డుల్లో ప్రచారంలో పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర



ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం : మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి జెండా ఎగరేయడం తథ్యమని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు మచిలీపట్నం నగరంలోని 58, 60వ డివిజన్ల అభ్యర్థులు వడ్డీ చిరంజీవి, వల్లే సీతామహ లక్ష్మీ, పార్టీ సీనియర్ నాయకులు కొనకళ్ల జగన్నాథ రావు గారు, కూటమి మేయర్ అభ్యర్థి అబ్దుల్ అబిదా గారితో కలిసి ఎన్నికల ప్రచారం చేపట్టారు.

2 పేజీలో..



## మచిలీపట్నంలో జయహో కూటమి..

### కూటమి అభ్యర్థులకు పెరుగుతున్న ప్రజాదరణ

» విజయీభవా..అంటూ మేయర్ అభ్యర్థి అబ్దుల్ అబీదాకు ఆశీర్వచనాలు » వీర తిలకం దిద్ది దీవిస్తున్న ప్రజలు » ప్రజల నుండి వస్తున్న ఆదరణకు అభ్యర్థుల్లో రెట్టించిన ఉత్సాహం » తమను గెలిపిస్తే మీకు సేవకులమై పని చేస్తాం » మేయర్ అభ్యర్థి అబీదా » మచిలీపట్నంను మహా నగరంగా తీర్చిదిద్దుతాం » ఏ సమస్య వచ్చినా తక్షణమే స్పందించి పరిష్కరిస్తాం - అబీదా

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం : రాజకీయ చైతన్యం కలిగిన మచిలీపట్నం ప్రజలు జయహో కూటమి అంటున్నారు. గత సాధారణ ఎన్నికల్లో 50వేల బంపర్ మెజార్టీతో మంత్రి కొల్లు రవీంద్రను గెలిపించుకున్న ప్రజలు రేపు జరగబోయే నగర పాలక సంస్థ ఎన్నికల్లో కూడా కూటమికి ఓటు వేసి అభివృద్ధికి మరింత ఊతమిచ్చేందుకు సిద్ధమయ్యారు. గత రెండు రోజులుగా కూటమి బలపర్చిన టీడీపీ మేయర్ అభ్యర్థి అబ్దుల్ అబీదా నిర్వహిస్తున్న రోడ్ షోకు వస్తున్న అనూహ్య స్పందనను చూస్తుంటే విజయం కూటమిదే అన్న మాట ప్రతి ఒక్కరి నోట వినిపిస్తోంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆమె నగరంలోని 17, 18, 19, 28, 29, 30, 31, 34, 35, 43 డివిజన్లలో రోడ్ షో నిర్వహించారు. ఉదయం నుండి రాత్రి పొద్దుపోయే వరకు నిర్వహించిన ఈ రోడ్ షోకు ప్రజల నుండి మంచి స్పందన

2 పేజీలో..



## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో భారీగా విదేశీ కరెన్సీ పట్టివేత

ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్ : హైదరాబాద్ నగర శివారులోని శంషాబాద్ ఎయిర్‌పోర్టులో తనిఖీలను ఎంత కట్టుదిట్టం చేసినా బంగారం స్మగ్లింగ్ విదేశీ కరెన్సీ అక్రమ రవాణా యథేచ్ఛగా జరుగుతూనే ఉన్నాయి. నిత్యం ఎయిర్‌పోర్టు సెక్యూరిటీ అధికారులకు స్మగ్లర్‌లు పట్టుబడుతూనే ఉన్నారు. తాజాగా ఇద్దరు ప్రయాణికుల నుంచి భారీగా ఫారిన్ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. శనివారం ఉదయం ఇద్దరు ప్రయాణికులు కౌలాలంపూర్ వెళ్లేందుకు శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వచ్చారు.

- మిగతా 2లో..

ప్రజాభూమి
ఆదివారం, అక్టోబర్ 25, 2026




## పీసుమామిడి పేలుడు ఘటనపై
# జగన్ దిగ్భ్రాంతి..

ఈ దుర్ఘటనపై వైసీపీ అధినేత జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "ఈ ఘటనలో మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. ఈ దుర్ఘటనలో కార్మికులతో పాటు ప్రభుత్వ టీచర్ సునీత కూడా మృతి చెందడం అత్యంత బాధాకరం. ఉపాధి కోసం వచ్చిన కార్మికులు, విధి నిర్వహణలో ఉన్న ఉపాధ్యాయురాలు ఇలా ఆకస్మికంగా ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపించాలి. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తగిన ఆర్థిక పరిహారం అందించాలి" అని డిమాండ్ చేశారు.

ప్రమాదంపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత కూడా స్పందించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలకు అండగా నిలవాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో భారీగా విదేశీ కరెన్సీ పట్టివేత



అయితే వారి నడవడిక అనుమానాస్పదంగా కనిపించడంతో డిఆర్ఐ అధికారులు నిశితంగా తనిఖీ చేశారు. ఈ సోదాల్లో వారి దగ్గర భారీగా విదేశీ కరెన్సీ లభ్యమైంది. పట్టుబడ్డ నగదు విలువ దాదాపుగా రూ.1.56 కోట్లుగా ఉంటుందని డిఆర్ఐ అధికారులు తెలిపారు. ఇద్దరు నిందితులు ఎయిర్‌ఏషియా ఏకే-68 విమానంలో వెళ్లేందుకు వచ్చి పట్టుబడ్డారు. పోలీసులు ఇద్దరినీ అరెస్టు చేశారు.

## అధికారులు, సిబ్బంది 24 గంటలూ
# అప్రమత్తంగా ఉండాలి

పరిస్థితులు పూర్తిగా సద్దుమణిగే వరకు అధికారులు హెడ్‌క్వార్టర్స్‌ను విడిచి వెళ్లరాదని స్పష్టం చేశారు.ప్రమాదకర వాగులు, కాజ్‌వేలు, వంతెనల వద్ద ముందస్తుగా బారికేడ్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని పేర్కొన్నారు. రహదారులపై చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలిన వెంటనే తొలగించేలా జేసీబీలు, రెస్క్యూ బృందాలను అందుబాటులో ఉంచాలని సూచించారు.భారీ వర్షాలతో దెబ్బతిన్న రహదారులకు తక్షణమే తాత్కాలిక మరమ్మతులు చేపట్టి రాకపోకలను పునరుద్ధరించడంతో పాటు.. ప్రజా రవాణాకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను ముందుగానే గుర్తించాలని ఆదేశించారు.జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, అత్యవసర సమాచారం అందిన వెంటనే స్పందించేలా అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ.. ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా ఆర్అండ్‌బీ శాఖ యంత్రాంగం పూర్తి అప్రమత్తతతో పనిచేయాలని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి స్పష్టం చేశారు.

## బందరు కార్పొరేషన్ కూటమిదే



ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వ హామీలను, చేసిన అభివృద్ధిని వివరించారు. పట్టణంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమాలకు ప్రజల నుంచి చాలా మంచి స్పందన లభిస్తోందని, కూటమి అభ్యర్థులను అమూల్యమైన ఓట్లతో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఘనమైన చరిత్ర కలిగిన మచిలీపట్నంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో తరకటూరులో 200 ఎకరాల్లో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ఏర్పాటు చేశాం. వాటర్ ఫిల్ట్రేషన్ కోసం రూ. 16 కోట్లు వెచ్చించి ప్రతిరోజూ మంచినీరు అందించేలా చర్యలు చేపట్టాము. భవిష్యత్తులో కృష్ణా నీటిని నేరుగా పంపింగ్ చేసి మచిలీపట్నానికి తీసుకువచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. గతంలో నిలిచిపోయిన డ్రైనేజీ పనులను మళ్లీ గాడినపెట్టి, సుమారు రూ. 65 కోట్ల వ్యయంతో నూతన పనులు చేపట్టబోతున్నట్లు ప్రకటించారు. నివాస స్థలాల కేటాయింపు, జీ3 ఇళ్ల నిర్మాణం ద్వారా ప్రతి ఒక్కరికీ స్వగృహం కల్పించడమే తమ లక్ష్యం. అదేసమయంలో రోడ్లు డ్రైనేజీలు, స్ట్రీట్ లైట్లు మరియు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందిస్తున్నాం. ఆక్రమణకు గురైన పార్కులను పునరుద్ధరించడంతో పాటు, సీఎస్ఆర్ ఫండ్స్ మరియు ఫీనిక్స్ సంస్థ సహకారంతో రూ. 1.5 నుండి 2 కోట్ల వ్యయంతో శ్మశానవాటికలను సుందరమైన పార్కులుగా తీర్చిదిద్దనున్నట్లు పేర్కొన్నారు. రైల్వే స్టేషన్ వద్ద ఇప్పటికే ఫైలాన్ పార్క్‌ను ఏర్పాటు చేసినట్లు మంత్రి కొల్లు రవీంద్ర గుర్తుచేశారు.

# మీ ఏకగ్రీవాలు మరిచారా..?

ఎవరికి నేర చరిత్ర ఉందో ప్రజలు అర్థం చేసుకుని వ్యవహరించాలి. ప్రజాహితం కోసం కూటమి రాజ్యాంగ బద్ధంగా పని చేస్తుంది. అందరి చరిత్ర తెరిచిన పుస్తకమే. ఎవరు మంచి చేశారో వారికి మద్దతు ఇచ్చి ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలి. రాష్ట్రంలో వైసీపీ నేరమయ రాజకీయాలు చేస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో తొలి రోజు నుంచి అడ్డంకులు సృష్టించే ప్రయత్నం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో దౌర్జన్యాలకు పాల్పడ్డారు. గొడ్డలి పార్టీకి చెందిన ఓ ఎంపీ వాహనంతో ఎన్డీఏ కార్యకర్తలను తొక్కించారు. ఆ కారులో, మద్యం బాటిళ్లు మారణాయుధాలు ఉన్నాయి. పుంగనూరు, రాయచోటి, కనిగిరి, దర్శి, కడప తంబళ్లపల్లె, తిరుపతి ఇలా వేర్వేరు ప్రాంతాల్లో అరాచకం సృష్టించారు. రాష్ట్రం తగులబడి పోయినా ఫర్వాలేదని... తమ అజెండా నెగ్గాలనే ఆలోచనతోనే వైసీపీ ఇదంతా చేసింది. పంజాబ్ రాష్ట్రం నుంచి కిరాయి ముఠాలను తీసుకువచ్చి భయభ్రాంతులకు గురిచేశారు. కనిగిరిలో నామినేషన్ కేంద్రంలోకి వైసీపీ కార్యకర్తలు దూసుకెళ్లారు. తంబళ్లపల్లెలో జనసేన కార్యాలయంపై దాడి చేశారు. హింసాత్మక రాజకీయాలను ప్రోత్సహిస్తున్న వైసీపీ విధానంపై ప్రజల్లో చర్చ జరగాలి."అని ముఖ్యమంత్రి అన్నారు.

**క్రిమినల్ లిటిగెంట్లు :** "ఎస్ఈసీ నిబంధనల ప్రకారమే కూటమి పార్టీలు వ్యవహరిస్తున్నాయి. కానీ దీనికి విరుద్ధంగా వైసీపీ వ్యవహరిస్తోంది. రాష్ట్ర ప్రతిష్ఠ దెబ్బ తీయాలనే ఫేక్ ప్రచారం, సొంత మీడియా ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారు. హింస చేస్తోంది వాళ్లే, పిటిషనర్లూ వాళ్లే ఇదెక్కడి అరాచకం. గతంలో బాబాయిని హత్య చేసి ఫేక్ ప్రచారం చేశారు. ఇప్పుడూ అదే తంతు. ఫేక్ ప్రచారం చేసి పిటిషన్లు వేస్తున్నారు. కోర్టులకు వెళ్లి తప్పుడు లిటిగేషన్లు వేసి క్రిమినల్ లిటిగెంట్లుగా తయారయ్యారు. హైకోర్టుతో పాటు సుప్రీం కోర్టుకు కూడా తప్పుడు సమాచారం ఇచ్చారు. సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం ఎస్ఈసీ ఆదేశాలు అనుసరిస్తామని కూటమి పార్టీల తరపున ప్రకటన విడుదల చేశాం. ప్రజాస్వామ్యంలో ఉండి దానికి అనుగుణంగా పనిచేయటమే మాకు తెలుసు. రాజకీయ పార్టీగా వాళ్లు చేసే అరాచకాలను చూస్తూ వదిలివేయలేం. రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ దాడులు చేసి వాహనాలు దగ్ధం చేసి హింసాత్మక ఘటనలకు పాల్పడింది. రాజకీయ ముసుగులో గొడ్డలి పార్టీ నిరంతరం ఇదే తరహా ఘటనలకు పాల్పడుతోంది. అసత్యాలను పదేపదే చెబుతూ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నాడు. కేవలం ప్రెస్మీట్లు పెట్టడానికే గొడ్డలి పార్టీ అధ్యక్షుడు బెంగుళూరు నుంచి అమరావతికి వచ్చి వెళ్లిపోతున్నారు. బెంగుళూరులో కుట్రలు చేయడం... ఏపీకి వచ్చి ఆరోపణలు చేయడం ఇదే గొడ్డలి పార్టీ చేస్తున్న పని. హిట్ అండ్ రన్ తరహాలో బురద చల్లేసి వెళ్లిపోతున్నాడు. వైసీపీకి చెందిన మాజీ డిప్యూటీ స్పీకర్ ప్రశాంతంగా నామినేషన్ల ప్రక్రియ జరిగిందని స్పష్టంగా చెబితే.. ఆ పార్టీ అధ్యక్షుడు మాత్రం అసత్యాలు చెబుతాడు. గత పాలనలో జరిగిన స్థానిక సంస్థల్లో 24 శాతం ఏకగ్రీవాలు చేసుకున్నారు. రాజ్యాంగ పదవిలో పనిచేసిన వ్యక్తి అరాచకాలు సృష్టించి ఏకంగా అప్పటి ఎస్ఈసీనే భయపెట్టారు. ఆయన ప్రాణభయంతో కేంద్రం నుంచి భద్రత తీసుకోవాల్సిన పరిస్థితి. రాజకీయాల్లో ఇలాంటి క్రిమినల్స్ ను నేనెప్పుడూ చూడలేదు. నేరస్థులను రాజకీయాల్లోకి తీసుకువచ్చి నానా యాగీ చేస్తున్నారు. రాజకీయ పార్టీగా వైసీపీ దాడులకు తెగబడింది, హింసకు ప్రేరేపించింది. మా కూటమి ఎప్పుడూ హింసకు పాల్పడదు, ప్రేరేపించదు." అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

**గురివింద జగన్ :**

"స్థానిక సంస్థల ఎన్నికల జరక్కూడదన్నదే వైసీపీ సింగిల్ అజెండా. అందుకే బరితెగించి హింసాత్మక ఘటనలకు తెగబడుతోంది. గతంలోనూ ఇప్పుడూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలే బాధితులు. మా వాళ్లనే కొట్టి ఎదురుదాడికి పాల్పడుతోంది వైసీపీ. ఈ స్థానిక సంస్థల ఎన్నికలు అభివృద్ధికి ఓ అవకాశంగా భావించాం. ఆ పార్టీ ఈ అభివృద్ధిని కూడా అడ్డుకునే ప్రయత్నం చేస్తోంది. నేరమయ రాజకీయాల్ని ఛేదించటం సవాలే కానీ కష్టం ఏమీ కాదు. ఫ్యాక్షనిజం, నక్సలిజం వంటి సమస్యలు చూశాం. కానీ ఏకంగా ఓ రాజకీయ పార్టీ చేస్తున్న నేరమయ రాజకీయాలతో అలాంటి సమస్యలు ఉత్పన్నం కావడం తొలిసారి చూస్తున్నా. వైసీపీ వాళ్ల నామినేషన్లు వేసుకునేందుకు పోలీసులు పూర్తి భద్రత కల్పించారు. ఇంత చేస్తున్నా కోర్టుకు వెళ్లి లేనిపోని పిటిషన్లు, ఫిర్యాదులు చేస్తున్నారు. పోటీ చేయకుండా టీడీపీ వెనక్కు తగ్గిపోవాలా. ప్రజాస్వామ్యంలో ఇదెక్కడి చోద్యం. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు తెచ్చి ప్రజల ఆస్తులపై ఫోటోలు వేసుకున్న వ్యక్తి కూడా ఆస్తుల గురించి మాట్లాడతారా..? గత స్థానిక సంస్థల్లో పులివెందులలో 33 సీట్లూ ఏకగ్రీవ కావటం దౌర్జన్యం కాదా. కడపలో 79 శాతం ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు 76 శాతం ఏకగ్రీవం చేసుకున్నారు. జగన్ గురివింద తరహాలో మాట్లాడుతున్నారు. కుప్పంలో, పిఠాపురంలో, మంగళగిరిలోనూ స్వేచ్ఛగానే నామినేషన్లు వేశారు. శాంతి భద్రతలకు ఎట్టి పరిస్థితుల్లోనూ విఘాతం కలగనివ్వం. హింసకు ప్రతిహింస మా విధానం కాదు. అదే సమయంలో భయపడి వెన్ను చూపేది లేదు. నిన్న మూడు గంటల పాటు గొంతు చించుకున్న వ్యక్తి తమ కార్యకర్తలది తప్పని ఎక్కడా చెప్పలేదు. పులివెందులలో ఎప్పుడూ ప్రజాస్వామ్యం లేదు. నాడు ఎదురు మాట్లాడిన వారి గొంతు నొక్కేశారు. ఇప్పుడు కూటమి పాలనలో ప్రజాస్వామ్య వ్యవస్థను చూశాక వారికి ఫ్రస్టేషన్ పెరిగిపోతోంది. కుట్రలు కుతంత్రాలతో రక్తపాతం సృష్టించాలని ప్రయత్నం చేస్తున్నారు. వారి ఆటలు సాగనివ్వం. రాష్ట్ర ప్రతిష్ఠ దిగజారేందుకు మేం ఏమాత్రం అంగీకరించబోం." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**స్వేచ్ఛగా నామినేషన్లు...**

"స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా స్వేచ్ఛగా నామినేషన్లు దాఖలు అయ్యాయి. 28 జిల్లాల్లో 9829 ఎంపీటీసీలకు గానూ మొత్తం 51,902నామినేషన్లు దాఖలు అయ్యాయి. 659 జెడ్పీటీసీ స్థానాలకు గానూ మొత్తం 5724 నామినేషన్లు వేసుకోగలిగారు. 2021లో జరిగిన స్థానిక ఎన్నికల్లో నాటి ప్రభుత్వం విధ్వంసం సృష్టించింది. నామినేషన్లు వేసుకునే అవకాశం కూడా ఇవ్వలేదు. కానీ ఇప్పుడు స్వేచ్ఛగా ఇంత పెద్ద మొత్తంలో రాష్ట్ర వ్యాప్తంగా నామినేషన్లు పడినా గొడ్డలి పార్టీ గగ్గోలు పెడుతోంది. రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపే మా ప్రయత్నాలకు ఇలాంటి వ్యక్తులు అడ్డుపడితే అది కుంటుపడుతుంది. 2019-24 మధ్య ప్రజలు నిద్రలేని రాత్రులు గడిపారు. కనీసం రోడ్లపైకి కూడా రాలేని పరిస్థితి. 2024లో కూటమి ప్రభుత్వం రికార్డు స్థాయిలో ప్రజల మద్దతు సాధించింది. ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేస్తూ అనునిత్యం కష్టపడుతున్నాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన పై దృష్టి పెట్టి కోల్పోయిన బ్రాండ్ ను పునరుద్ధరించాం. రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులు ఏపీ బ్రాండ్ తోనే సాధించగలిగాం. వేగంగా అనుమతులు ఇస్తే ఎక్కువ పరిశ్రమలు వస్తాయి, ఎక్కువ మందికి ఉద్యోగాల కల్పన జరుగుతుంది. కేవలం ఒప్పందాలే కాదు ఉత్పత్తి దశకు వెళ్లేంత వరకూ ఫాలో అప్ చేస్తున్నాం. ఏపీకి పెట్టుబడులు వస్తున్నాయని పొరుగు రాష్ట్రాలు యావత్ దేశం గుర్తించింది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలంటే పారిశ్రామికవేత్తలు ఆలోచించాల్సిన పరిస్థితి వచ్చింది. పెట్టుబడుల కోసం... పారిశ్రామిక వేత్తల్లో నమ్మకం కల్పించడం కోసం ఎస్క్రో ఖాతాల ద్వారా పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నాం. ప్రజలు ఒక్క నిముషం ఏమరుపాటుగా ఉన్నా వైసీపీకి చెందిన వ్యక్తులు నిలువునా ముంచేస్తారు. గొడ్డలి పార్టీ చేసే చర్యల వల్ల రాష్ట్ర ప్రతిష్ఠ దిగజారుతోంది." అని ముఖ్యమంత్రి అన్నారు.

**బీసీలకు న్యాయం చేస్తున్నా అడ్డుకున్నారు**

"సూపర్ సిక్స్ హామీలను అమలు చేసి చూపించాం. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తే కేసులతో అడ్డుకున్నారు. భోగాపురం విమానాశ్రయంతో ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు, రాయలసీమ రైజింగ్ తో గ్లోబల్ హార్టీ కల్చర్ హబ్ గా మార్చాం. ఎల్ నినో లాంటి తీవ్ర కరువుతో లోటు వర్షపాతం ఉంది. కానీ సమర్థ నీటి నిర్వహణతో ప్రభావాన్ని తగ్గించగలిగాం. గత పాలకులు జల్ జీవన్ మిషన్ సక్రమంగా వినియోగించుకుని ఉంటే ఇవాళ రాష్ట్రానికి ఇబ్బందులు ఉండేవి కావు. 93 కేంద్ర ప్రాయోజిత పథకాలను నిర్వీర్యం చేసి నిధులు మళ్లించేశారు. కేంద్రంతో సంప్రదింపులు జరిపి జల్ జీవన్ మిషన్ లాంటి వాటిని పునరుద్ధరించాం. స్థానిక సంస్థలకు నిర్దేశించిన ఆర్థిక సంఘం నిధుల్ని కూడా సక్రమంగా వాటికే వెళ్లేలా చేస్తున్నాం. ఇప్పుడు ఎన్నికలు నిర్వహించ లేకపోతే స్థానిక సంస్థలకు అభివృద్ధి నిధులు వచ్చే పరిస్థితి ఉండదు. కేంద్రం, రాష్ట్రం, స్థానిక సంస్థల ద్వారా స్వపరిపాలన ఉంటేనే అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి. బీసీలకు న్యాయం చేయాలని 34 శాతం రిజర్వేషన్ చేస్తే వైసీపీ 59 పిటిషన్లతో అడ్డుకుంది. దీని కోసం ఓ డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేసి బీసీలకు పూర్తి స్థాయి న్యాయం జరిగేలా చేశాం. జనాభా దామాషా ప్రకారం సీట్లు ఇవ్వటంతో పాటు పార్టీ పరంగానూ న్యాయం చేయగలిగాం" అని ముఖ్యమంత్రి అన్నారు

**మేనకోడలు వివాహానికీ అడ్డంకులే**

"రాజకీయ పార్టీలకు వ్యక్తిగత విద్వేషాలు ఉండకూడదు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో కలిసి పని చేయాలి. కానీ ఏపీలోని ఓ పార్టీకి అవేమీ పట్టవు. వ్యక్తిగత కక్షలే వారి అజెండా. ఫాక్షన్ మనస్తత్వం కలిగిన వ్యక్తి నుంచి అంతకంటే ఎక్కువ ఊహించలేం. సీబీఐ, ఈడీ లాంటి కేసులు చుట్టూ ఉన్నాయి. అక్రమాస్తుల కేసులు, మద్యం అక్రమాలు ఇలా ఎన్నో కేసులు ఎదుర్కొంటున్నారు. అతని కారణంగా ఎంతో మంది అధికారులు, రాజకీయ పార్టీ నేతలు జైలుకు వెళ్లారు. ఆ పార్టీ అధ్యక్షుడి వ్యవహార శైలి అంతా విధ్వంసం మాత్రమే. బాబాయిని చంపేసి నేరం చెల్లెలిపై నెట్టేశాడు. నిందితుడిని అరెస్టు చేయడానికి సీబీఐ వస్తే అడ్డుకున్న వ్యక్తి విలువల గురించి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది. రాజకీయ విలువలు ఎటూ లేవు. కనీసం నైతిక విలువలు కూడా లేకుండా పోయాయి. కుటుంబ విలువల్ని వదిలేసి ఆస్తుల కోసం సొంత తల్లికి, చెల్లికి కూడా అన్యాయం చేస్తున్నాడు. మేనకోడలు వివాహానికి యలహంక ప్యాలెస్ ఇవ్వనని చెబుతున్నాడు. ఇదేం చోద్యం. ఆస్తిలో చెల్లెలికి కూడా భాగం ఉంది. మేనకోడలి పెళ్లిని అడ్డుకుని కంస మామగా తయారయ్యాడు. అతని మనస్తత్వం రాష్ట్రానికి ఎంత ప్రమాదకరం అన్నది ప్రజలకు కూడా తెలియాలి. రక్త బంధానికి కూడా విలువ ఇవ్వని వ్యక్తి ఇక ప్రజలకు ఏం విలువ ఇస్తారు. ప్రజల సమస్యల గురించి చర్చించడానికి అసెంబ్లీకి రమ్మంటే అక్కడికీ రావటం లేదు. అలాంటి వ్యక్తులను ఎంచుకోవటం వల్ల సమాజానికి భద్రత వస్తుందా అనేది ప్రజలు ఆలోచన చేయాలి. ఎవరికి నేర చరిత్ర ఉందో ప్రజలు అర్థం చేసుకుని వ్యవహరించాలి."అని సీఎం చంద్రబాబు అన్నారు.

# చంద్రబాబు చేతిలో కీలుబొమ్మలా ఎస్ఈసీ

కూటమి ప్రభుత్వ అరాచకాలను, పోలీసుల చర్యలను తీవ్రంగా ఎండగట్టారు. ఎన్నికల ప్రక్రియలో సుప్రీంకోర్టు జోక్యం చేసుకుని, నామినేషన్లు వేసే అభ్యర్థులకు రక్షణ కల్పించాలని స్పష్టం చేసినప్పటికీ, రాష్ట్రంలో ఎక్కడా సక్రమంగా నామినేషన్లు వేయని పరిస్థితి నెలకొందని అంబటి రాంబాబు ఆరోపించారు. రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ చంద్రబాబు చేతిలో కీలుబొమ్మలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. నామినేషన్ కేంద్రాల్లోకి మీడియాను అనుమతించకుండా, పోలీసుల సమక్షంలోనే ప్రతిపక్ష అభ్యర్థుల నామినేషన్ పత్రాలను చించివేస్తూ ఏకపక్షంగా 'ఏకగ్రీవాలు' చేసుకుంటున్నారని మండిపడ్డారు. అక్రమాలకు, దౌర్జన్యాలకు పాల్పడుతున్న ఐపీఎస్ అధికారులతో పాటు సత్తెనపల్లి డీఎస్పీ హనుమంతరావు సహా మొత్తం 54 మంది పోలీసు అధికారులను తాము గుర్తించామని, వీరిపై న్యాయస్థానాలను ఆశ్రయించి న్యాయ పోరాటం చేస్తామని అంబటి రాంబాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న ఈ అరాచకాలను, దౌర్జన్యాలను ప్రజలందరూ గమనిస్తున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు. గుంటూరు మేయర్ పదవికి పోటీ చేస్తున్న శ్రీదేవిని, కార్పొరేటర్ అభ్యర్థులను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**ఆయన ఇంకా ఏమన్నారంటే....**రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను చంద్రబాబు ప్రభుత్వం, పోలీసులు, ఎన్నికల కమిషన్ కుమ్మక్కై పూర్తిగా అపహాస్యం చేశాయి. ప్రతిపక్ష అభ్యర్థులు నామినేషన్లు వేయకుండా అడ్డుకుని, అరాచకాల ద్వారా బలవంతంగా ఏకగ్రీవాలు చేసుకునే దుష్ట సంప్రదాయానికి తెరతీశారు. వైఎస్సార్‌సీపీ నాయకులను ముందస్తుగా ఎటువంటి కారణం లేకుండా గృహనిర్బంధం చేయడం ఈ ప్రభుత్వ అప్రజాస్వామిక విధానానికి నిదర్శనం. మాజీ మంత్రి విడదల రజినిని ఇళ్ల వద్దే అడ్డుకోవడమే కాకుండా,



పోలీసులు నెట్టివేయడంతో ఆమె కిందపడిపోయిన ఘటన అత్యంత దుర్మార్గమైనది. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, బొల్లా బ్రహ్మనాయుడు, నంబూరి శంకరరావు వంటి సీనియర్ నాయకులను బయటికి రానీయకుండా గృహనిర్బంధం చేశారు. అభ్యర్థులకు బీ-ఫారాలు అందించకుండా, నామినేషన్ కేంద్రాల వద్దకు వెళ్లకుండా పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలకు హక్కులు లేకుండా చేసి, పోలీసుల అండతో సాగిస్తున్న ఈ దౌర్జన్యకాండను ప్రజలు గమనిస్తున్నారు.

నామినేషన్లు వేయడానికి వెళ్లిన వైఎస్సార్‌సీపీ అభ్యర్థులతో పాటు జనసేన, బీజేపీ నాయకులపై కూడా టీడీపీ మూకలు దాడులకు తెగబడ్డాయి. జనసేన నాయకుడు బెల్లంకొండ శ్రీనివాస్ కుటుంబంపై, కడపలో బీజేపీ అభ్యర్థి సురేష్‌పై జరిగిన దాడులే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనాలు. నామినేషన్ కేంద్రాల్లోకి మీడియాను అనుమతించకుండా, వాస్తవాలు బయటకు రాకుండా అధికార పార్టీ కుట్రలు పన్నుతోంది. సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో పోలీసుల తీరు మారకపోవడం దారుణమైన పరిస్థితికి అద్దం పడుతోంది. రక్షణ కల్పిస్తామని ఫోన్లలో చెప్పే పోలీసులు, క్షేత్రస్థాయిలో మాత్రం అభ్యర్థులపై దాడులు జరుగుతుంటే చోద్యం చూస్తున్నారు. నామినేషన్ పత్రాలను చించివేయడం, మహిళా అభ్యర్థుల పట్ల అమర్యాదగా ప్రవర్తించడం ఈ ప్రభుత్వ అరాచక పాలనకు పరాకాష్ట. చంద్రబాబు, లోకేష్‌ల రాజకీయ స్వార్థం కోసం పోలీసు వ్యవస్థను పూర్తిగా దుర్వినియోగం చేసి ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నారు. చట్టాన్ని ఉల్లంఘిస్తూ అరాచకాలకు పాల్పడుతున్న ఐపీఎస్ అధికారులతో సహా మొత్తం 54 మంది పోలీసుల వివరాలను మేము సేకరించాం. సత్తెనపల్లి డీఎస్పీ హనుమంతరావు సహా తప్పు చేసిన ప్రతి ఒక్క పోలీసు అధికారిపై న్యాయస్థానాలను ఆశ్రయించి న్యాయపోరాటం చేస్తాం. రాష్ట్ర ఎన్నికల కమిషన్ చంద్రబాబు చేతిలో కీలుబొమ్మలా మారి, నిష్పక్షపాతంగా వ్యవహరించడంలో పూర్తిగా విఫలమైంది. న్యాయ వ్యవస్థే ఈ రాష్ట్రాన్ని కాపాడాలని, సుప్రీంకోర్టు మరియు హైకోర్టుల ద్వారా ఈ అక్రమాలకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తాం. ఇలాంటి దౌర్జన్యాలు, అక్రమ అరెస్టులతో సాధించే గెలుపును ప్రజలు ఎప్పటికీ అంగీకరించబోరని అధికార పార్టీ గుర్తుంచుకోవాలి. ఈ రాక్షస పాలనకు, పోలీసుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా గుంటూరు మేయర్ స్థానంతో పాటు అన్ని చోట్లా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలి. ప్రజల ఓటు హక్కు ద్వారానే ఈ అధికార దుర్వినియోగానికి, అరాచక పద్ధతులకు సరైన గుణపాఠం చెప్పాలని అంబటి రాంబాబు ప్రజలకు పిలుపునిచ్చారు.

# మచిలీపట్నంలో జయహో కూటమి..

వచ్చింది. కూటమి శ్రేణులతోపాటు వేలాది మంది ప్రజలు అబీదాకు మద్దతుగా రోడ్ షోలో పాల్గొన్నారు. విజయీభవ అంటూ అబీదాతోపాటు కూటమి అభ్యర్థులను ఆశీర్వదించారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా కలిసి ఓట్లు అభ్యర్థించిన అబీదాకు గెలుపు కూటమిదేనంటూ భరోసా కల్పించారు. ప్రజల నుండి వస్తున్న ప్రజాదరణను చూసి రెట్టించిన ఉత్సాహంతో ముందుకు సాగారు.

**మచిలీపట్నంను మహా నగరంగా తీర్చిదిద్దుతాం : అబ్దుల్ అబీదా**

దేశంలోనే మూడవ మున్సిపాల్టీగా ఆవిర్భవించిన మచిలీపట్నం గత పాలకుల నిర్లక్ష్యానికి గురైందని అబ్దుల్ అబీదా విమర్శించారు. ఎన్నో సమస్యలతో నగర ప్రజలు కునారిల్లారన్నారు. డ్రైనేజీల్లో మురుగు పారక.. కుళాయిల్లో చుక్క నీరు రాని పరిస్థితులను ప్రజలు గతంలో చూశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి సమస్యను పరిష్కరిస్తూ నేడు సమస్యలు లేని మహా నగరంగా తీర్చిదిద్దామన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ బాలశౌరి కృషి ఫలితంగా నగరంలో అనేక రోడ్ల నిర్మాణాలు, డ్రైన్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. చిన్నపాటి వర్షానికే ముంపుకు గురయ్యే పరిస్థితుల నుండి బయటకు తీసుకురాగలిగామన్నారు. ముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి త్వరలోనే మురుగు నీటి శుద్ధి కర్మాగారాల పనులు ప్రారంభించబోతున్నామన్నారు. పోర్టు పనులు కూడా త్వరలో పూర్తి కాబోతున్న నేపథ్యంలో మచిలీపట్నంలో గోవా షిప్ యార్డ్ ఏర్పాటు కాబోతుందన్నారు. 8వేల కోట్ల పెట్టుబడితో ఏర్పడే గోవా షిప్ యార్డ్ ద్వారా 10వేల మందికి ఉపాధి అవకాశాలు రాబోతున్నాయన్నారు. మచిలీపట్నంలో జరుగుతున్న అభివృద్ధి మరింత ఊతమందించేందుకు ముందుకు వచ్చిన తమను కార్పొరేషన్ ఎన్నికల్లో గెలిపించాలని 60 డివిజన్ల కూటమి కార్పొరేటర్ అభ్యర్థులతో కలిసి అబీదా కోరారు.



# ఉపరాష్ట్రపతి పర్యటనకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలి

## అధికారులకు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశం







గన్నవరం, ప్రజా భూమి ప్రతినిధి
ఈ నెల 26న భారత ఉపరాష్ట్రపతి విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయానికి రానున్న నేపథ్యంలో భద్రత, ప్రోటోకాల్ ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.శనివారం విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఐఎస్‌డబ్ల్యూ, హెచ్ఎఫ్ఏసీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కే. ఆరిఫ్ హఫీజ్, జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు, ఉపరాష్ట్రపతి భద్రతా అధికారులు, వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఉపరాష్ట్రపతి విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గంలో ఎన్టీఆర్ జిల్లాలో జరిగే కార్యక్రమానికి హాజరై తిరిగి విమానాశ్రయానికి చేరుకోనున్న నేపథ్యంలో భద్రత, కాన్వాయ్ రాకపోకలు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రోటోకాల్ ఏర్పాట్లపై సమీక్షించారు.విమానాశ్రయంలో కంట్రోల్ రూమ్, గ్రీన్ రూమ్, వీఐపీ రిసెప్షన్, పార్కింగ్ తదితర ప్రాంతాల్లో అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఉపరాష్ట్రపతి ప్రయాణించే కాన్వాయ్ మార్గాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, కీలక ప్రాంతాల్లో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టడంతో పాటు బాంబ్ డిస్పోజల్, వీడియో బృందాలతో తనిఖీలు నిర్వహించి భద్రతాపరమైన లోపాలు లేకుండా చూడాలన్నారు.అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు వైద్య బృందాలు, అంబులెన్సులు, అవసరమైన వైద్య పరికరాలను సిద్ధంగా ఉంచాలని, అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఫైర్ టెండర్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. ఉపరాష్ట్రపతికి అందించే ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. విమానాశ్రయ పరిసర ప్రాంతాలు, కాన్వాయ్ మార్గంలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, నిరంతర విద్యుత్ సరఫరాతోపాటు ప్రత్యామ్నాయ విద్యుత్ సదుపాయాలను సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.పర్యటనకు సంబంధించి అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎస్పీజీ సూచించిన భద్రతా ప్రోటోకాల్‌ను కచ్చితంగా పాటిస్తూ, తమకు కేటాయించిన బాధ్యతలను అప్రమత్తతతో నిర్వహించాలని సూచించారు. ముందస్తు ప్రణాళిక ప్రకారం అన్ని ఏర్పాట్లను నిర్దేశిత సమయంలో పూర్తి చేసి ఉపరాష్ట్రపతి పర్యటన సజావుగా జరిగేలా చూడాలన్నారు.ఈ సమావేశంలో ఉపరాష్ట్రపతి సెక్యూరిటీ అండర్ సెక్రటరీ చందన్ డి, డీసీపీ బి. సత్యనారాయణ, ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ లక్ష్మీకాంతరెడ్డి, గుడివాడ ఆర్డీఓ జి. బాలసుబ్రమణ్యం, స్పెషల్ బ్రాంచ్ సీఐ వై. సత్యకిషోర్‌తోపాటు పోలీసు, వైద్య, అగ్నిమాపక, విమానాశ్రయ అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నామినేషన్ల పరిశీలన పూర్తి

**-చెల్లుబాటు అయ్యే అభ్యర్థుల జాబితా ప్రకటన**
**ఫారం-బి సమర్పణ, నామినేషన్ల ఉపసంహరణకు 27.10.2026 మధ్యాహ్నం 3.00 గంటల వరకు గడువు....**
**జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.లక్ష్మీశ**



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
ఎన్.టి.ఆర్. జిల్లా పరిధిలో నిర్వహించనున్న రెండవ సాధారణ ఎంపిటీసీ / జెడ్పీటీసీ ఎన్నికలు –2026కు సంబంధించి నామినేషన్ల పరిశీలన ప్రక్రియను సంబంధిత రిటర్నింగ్ అధికారులు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. నామినేషన్ల పరిశీలన అనంతరం నిబంధనల ప్రకారం చెల్లుబాటు అయ్యే అభ్యర్థుల జాబితాను ప్రకటించి, సంబంధిత రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల నోటీసు బోర్డులపై ప్రదర్శించినట్లు వెల్లడించారు. జిల్లాలోని జెడ్పీటీసీ స్థానాలకు సంబంధించి మొత్తం 110 మంది అభ్యర్థుల నుంచి 135 నామినేషన్ పత్రాలు అందినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. రిటర్నింగ్ అధికారులు ఈ రోజు నిర్వహించిన నామినేషన్ల పరిశీలనలో 109 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు కాగా, ఒక అభ్యర్థి నామినేషన్ తిరస్కరణకు గురైనట్లు పేర్కొన్నారు. అభ్యర్థుల నామినేషన్ పత్రాలను ఎన్నికల నిబంధనల ప్రకారం పరిశీలించి, అర్హత కలిగిన అభ్యర్థుల జాబితాను ప్రకటించినట్లు తెలిపారు.

రాజకీయ పార్టీల తరపున పోటీ చేయదలచిన చెల్లుబాటు అయ్యే అభ్యర్థులు తమ పార్టీ అధికారిక అభ్యర్థిత్వాన్ని ధ్రువీకరించే ఫారం–బి ను అక్టోబర్ 27 మంగళవారం మధ్యాహ్నం 3.00 గంటలలోపు సంబంధిత రిటర్నింగ్ అధికారికి సమర్పించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థులు తమ పార్టీ గుర్తింపు, అధికారిక అభ్యర్థిత్వానికి సంబంధించిన పత్రాలను సక్రమంగా సమర్పించేలా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నిర్ణీత గడువులోపు అవసరమైన పత్రాలను సమర్పించడం ద్వారా ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని సూచించారు. ఎన్నికల బరిలో నుంచి వైదొలగదలచిన అభ్యర్థులు తమ నామినేషన్ల ఉపసంహరణ పత్రాలను అక్టోబర్ 27 మంగళవారం మధ్యాహ్నం 3.00 గంటలలోపు సంబంధిత రిటర్నింగ్ అధికారికి సమర్పించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. నిర్ణీత గడువు ముగిసిన తర్వాత సమర్పించే ఉపసంహరణ పత్రాలను స్వీకరించడం సాధ్యం కాదని తెలిపారు. అభ్యర్థులు చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా, అవసరమైన పత్రాలతో గడువులోపే సంబంధిత రిటర్నింగ్ అధికారులను సంప్రదించి తమ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ పూర్తయిన అనంతరం 27.10.2026న మధ్యాహ్నం 3.00 గంటల తర్వాత తుది పోటీలో నిలిచే అభ్యర్థుల జాబితాను ప్రకటించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. తుది జాబితా ప్రకటించిన తర్వాత ఎన్నికల తదుపరి ప్రక్రియకు సంబంధించి అవసరమైన వివరాలను సంబంధిత ఎన్నికల అధికారులు వెల్లడిస్తారని పేర్కొన్నారు. ఎంపీటీసీ / జెడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులందరూ ఎన్నికల నిబంధనలను, రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి. లక్ష్మీశ సూచించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, క్రమబద్ధత పాటించేలా అభ్యర్థులు ఎన్నికల అధికారులకు సహకరించాలని కోరారు. నామినేషన్ల పరిశీలన, ఫారం–బి సమర్పణ, నామినేషన్ల ఉపసంహరణ తదితర అంశాలకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత రిటర్నింగ్ అధికారులను సంప్రదించి స్పష్టత పొందాలని కలెక్టర్ సూచించారు.

# ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం

**కృష్ణా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి**



ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:
2026 నవంబర్ 1న జరగనున్న పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల విధుల్లో పాల్గొనే అర్హులైన ప్రభుత్వ ఉద్యోగులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలు మరియు సూచ నల ప్రకారం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయవ చ్చని కృష్ణా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధి కా రి తెలియజేశారు. ఎన్నికల విధుల కార ణం గా తమ సాధారణ పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేయ లేని ఉద్యోగులు, నిర్ణీత దరఖాస్తును సం బంధిత రిటర్నింగ్ అధికారి లేదా ఎన్నికల అధి కారికి సమర్పించాలి. దరఖాస్తుదారులు తమ పేరు, ఓటర్ల జాబితా వివరాలు, చిరునామా మరి యు ఎన్నికల విధుల వివరాలను తప్పనిసరిగా అందించాలన్నారు.దరఖాస్తు నమూనాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:1. నగరపాలక సం స్థలు (మున్సిపల్ కార్పొరేషన్లు): ఫారం 222. మున్సిపాలిటీలు మరియు నగర పంచాయతీలు: ఫారం 10 ఎ.ఫెసిలిటేషన్ సెంటర్లు (సహాయక కేంద్రాలు): ఎన్నికల విధుల్లో పాల్గొనే అర్హులైన ఉద్యోగుల సౌకర్యార్థం సంబంధిత రిటర్నింగ్ అధికారుల ఆధ్వర్యంలో ఈ క్రింది ప్రదేశాలలో ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేయబడినవి: మచిలీపట్నం నగరపాలక సంస్థ: శ్రీ పాండు రంగ మున్సిపల్ హైస్కూల్, కలెక్టర్ బంగ్లా సమీపంలో, చిలకలపూడి, పోలింగ్ స్టేషన్ నంబ ర్ 7/1, 7/2.పెడన నగర పంచాయతీ: పెడన కౌన్సిల్ హాల్.ఉయ్యూరు మున్సిపాలిటీ: గ్రౌండ్ ఫ్లోర్, పిజిఆర్ఎస్ రూమ్, ఉయ్యూరు మున్సి పాలిటీ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల పొడిగింపు కారణంగా, ఈ ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయడానికి సవరించిన తేదీ 27 అక్టోబర్ 2026. అర్హులైన ఉద్యోగులు ఆ రోజున తమ దరఖాస్తును తగిన ఆధారాలతో (ప్రూఫ్స్) పాటు నేరుగా ఫెసిలి టేషన్ సెంటర్‌కు తీసుకురావచ్చు. దరఖాస్తును పరిశీలించిన వెంటనే అక్కడికక్కడే పోస్టల్ బ్యాలెట్ జారీ చేయబడుతుంది మరియు వారు వెంటనే ఆ ఫెసిలిటేషన్ సెంటర్‌లోనే తమ ఓటు హక్కును వినియోగిం చుకోవచ్చ న్నారు. అర్హత, దరఖాస్తులు మరియు పోస్టల్ బ్యాలెట్ విధానా నికి సంబంధించిన సమాచారం మరియు సహా యం కోసం హెల్ప్‌లైన్ అందుబాటులో ఉంది. ( ఆర్. శ్యామ్ సుందర్ రావు, Asst.AMO-9515311229)ఈ సౌకర్యంపై విస్తృత ప్రచారం కల్పించి, అర్హులైన ఉద్యోగులు సజావుగా ఓటు వేసేలా సహాయపడాలని మున్సిపల్ కమిషనర్లు, రిటర్నింగ్ అధికారులు మరియు ఎన్నికల అధికా రులను ఆదేశించడం జరిగింది. ఎన్నికల విధుల్లో ఉన్న అర్హులైన ప్రభుత్వ ఉద్యోగులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# స్థానిక ఉత్పత్తులకు అంతర్జాతీయ గుర్తింపు..

**- మహిళలకు ఎగుమతి మార్కెటింగ్‌పై ప్రత్యేక శిక్షణ**
**- జాతీయ సరస్ మేళా వేదికగా సాధికారతకు సరికొత్త ముందడుగు**




ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:
కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని 'దీన్‌దయాల్ అంత్యోదయ యోజన - జాతీయ గ్రామీణ జీవనోపాధుల మిషన్ కింద విజయవాడలో నిర్వహిస్తున్న జాతీయ సరస్ మేళాలో స్వయం సహాయక సంఘాల హిళల కోసం ఎగుమతి మార్కెటింగ్‌పై శనివారం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీ రాజ్ (ఎన్ఐఆర్‌డీపీఆర్) ఢిల్లీ శాఖకు చెందిన మార్కెటింగ్ సెంటర్ ఆధ్వర్యంలో ఎస్‌హెచ్‌జీ ఉత్పత్తుల ఎగుమతి మార్కెటింగ్: సవాళ్లు - అవకాశాలు అనే అంశంపై ఈ శిక్షణ జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 90 మంది ఎస్.హెచ్.జీ దీదీలు, 35 మంది రాష్ట్ర నోడల్ అధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎగుమతి మార్కెటింగ్ నిపుణులు చింతలపూడి మల్లేశ్వర రావు రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించి శిక్షణనిచ్చారు. అలాగే ఎన్ఐఆర్‌డీపీఆర్ అసిస్టెంట్ డైరెక్టర్ చిరంజీ లాల్ కటారియా, రీసెర్చ్ ఆఫీసర్ సుధీర్ కుమార్ సింగ్, ఎన్ఆర్ఎల్ఎమ్ నేషనల్ మిషన్ మేనేజర్ రాజీవ్ సింఘాల్, ఏపీ సెర్ప్ డైరెక్టర్ డాక్టర్ శివశంకర్ ప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన చర్చల్లో ఎస్.హెచ్.జీ మహిళలు తాము ఎదుర్కొంటున్న మార్కెటింగ్ సవాళ్లను పంచుకోవడంతో పాటు, అంతర్జాతీయ కొనుగోలుదారులను గుర్తించడం, దళారుల ప్రమేయాన్ని తగ్గించడం, నాణ్యతను కాపాడుకోవడం వంటి అంశాలపై చర్చించారు. ప్రత్యేకించి ప్యాకేజింగ్, బ్రాండింగ్, అవసరమైన రిజిస్ట్రేషన్లు, ధృవీకరణ పత్రాలు, ఎగుమతి డాక్యుమెంటేషన్, లాజిస్టిక్స్ వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. సేంద్రియ ఉత్పత్తులు, చిరుధాన్యాల ఆహారాలు, సుగంధ ద్రవ్యాలు, చేనేత వస్త్రాలు, హస్తకళల ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లో ఉన్న అపారమైన అవకాశాలను ఈ శిక్షణ నొక్కి చెప్పింది. సోషల్ మీడియా, ఈ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లు, ట్రేడ్ ఫేర్లు, ఎస్.హెచ్.జీ ఫెడరేషన్ల ద్వారా సామూహిక మార్కెటింగ్ వంటి విభిన్న మార్గాల ద్వారా కొనుగోలుదారులను ఎలా చేరుకోవాలో వివరించారు. సామర్థ్య పెంపు, డిజిటల్ మార్కెటింగ్, స్థిరమైన మార్కెట్ అనుసంధానం ద్వారా మహిళలు ఆర్థికంగా ఉన్నత స్థాయికి ఎదుగుతారని ఈ కార్యక్రమం నిరూపించింది. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు తదితరులు పాల్గొన్నారు.



**❖ జెడ్పీటీసీ అభ్యర్థులకు బీ-ఫారాలు అందజేసిన జిల్లా అధ్యక్షుడు అందే శ్రీరామమూర్తి**

# కృష్ణా జిల్లాలో కాంగ్రెస్ పార్టీ 12 జెడ్పీటీసీ నామినేషన్లకు ఆమోదం

మచిలీపట్నం,ప్రజాభూమి ప్రతినిధి
కృష్ణా జిల్లా పరిషత్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ తరపున దాఖలు చేసిన 12 జెడ్పీటీసీ నామినేషన్లకు పరిశీలనలో ఆమోదం లభించినట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా మచిలీపట్నంలోని పట్టాభి భవన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇన్‌చార్జి పి. హరికుమార్ రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అందే శ్రీరామమూర్తి చేతుల మీదుగా పోటీలో పాల్గొంటున్న 12 మంది జెడ్పీటీసీ అభ్యర్థులకు బీ-ఫారాలు అందజేశారు.పార్టీ తరపున పామర్రు నియోజకవర్గంలో రెండు, అవనిగడ్డలో మూడు, పెడనలో మూడు, పెనమలూరులో ఒకటి, గుడివాడలో రెండు, మచిలీపట్నంలో ఒక జెడ్పీటీసీ స్థానానికి అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. మొత్తం 12 నామినేషన్లకు ఆమోదం లభించింది.ఈ సందర్భంగా పి. హరికుమార్ రాజు అభ్యర్థులకు ఎన్నికల నిర్వహణకు సంబంధించి పలు సూచనలు, సలహాలు అందించారు. ఎన్నికల నియమ నిబంధనలను పాటిస్తూ ప్రచారం, ఎన్నికల ప్రక్రియలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. జిల్లా అధ్యక్షుడు అందే శ్రీరామమూర్తి అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పార్టీ కార్యాలయంలో మిఠాయిలు పంపిణీ చేశారు.ఓబీసీ చైర్మన్ సొంటి నాగరాజు అభ్యర్థులను పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో కంట్రోల్ రూమ్ ఇన్‌చార్జి లింగాల సుధాకర్ రావు, పామర్రు నియోజకవర్గ కోఆర్డినేటర్ కొడమంచిలి చంద్రశేఖర్, గుడివాడ కోఆర్డినేటర్ రాజశేఖర్, పెనమలూరు కోఆర్డినేటర్ సుబ్రహ్మణ్యం, టౌన్ అధ్యక్షుడు అబ్దుల్ మతిన్, పీసీసీ సభ్యులు నలబోలు కుమారి, ఫన్నీ, దాదా, సామ్యూల్, కార్పొరేటర్ అభ్యర్థులు మీ అమ్మాజీ, చిల్లికోటి ప్రసాద్, వసంత నందిని తదితరులు పాల్గొన్నారు.

# పురిటిపాటి విజయలక్ష్మికి ఎంపీ బాలశౌరి ఘన నివాళి



మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి
కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు మండలం డోకిపర్రులో ప్రముఖ పారిశ్రామికవేత్త, మెగా ఇంజినీరింగ్ సంస్థల అధినేత కృష్ణారెడ్డి మాతృమూర్తి పురిటిపాటి విజయలక్ష్మి ప్రథమ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి హాజరై, విజయలక్ష్మి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.

# నామినేషన్ల పరిశీలన పారదర్శకంగా నిర్వహించాలి

**క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు**

ప్రజాభూమి,మచిలీపట్నం ప్రతినిధిః
కృష్ణా జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల పరిశీలన ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం నిష్పక్షపాతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడుతో కలిసి గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు మండల పరిషత్ కార్యాలయాల్లో జరుగుతున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్ల పరిశీలన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో నామినేషన్ల పరిశీలన జరుగుతున్న తీరును, ఎన్నికల నిబంధనల అమలును సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు జిల్లాలోని అన్ని నామినేషన్ కేంద్రాల్లో పరిశీలన ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనలపై రిటర్నింగ్ అధికారులకు ముందస్తుగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, వారి సందేహాలను నివృత్తి చేసేందుకు ప్రత్యేకంగా డౌట్ క్లియరెన్స్ కార్యక్రమాలు కూడా చేపట్టినట్లు పేర్కొన్నారు.

నామినేషన్ల పరిశీలనలో ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిశీలన ప్రక్రియను స్వయంగా తనిఖీ చేసేందుకు జిల్లా ఎస్పీతో కలిసి పర్యటించినట్లు వెల్లడించారు. ఇప్పటివరకు తమ దృష్టికి ఎలాంటి ఫిర్యాదులు రాలేదని పేర్కొన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ.. కృష్ణా జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ శుక్రవారం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిసిందని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న నామినేషన్ల పరిశీలన ప్రక్రియ కూడా వేగంగా, సజావుగా సాగుతోందని పేర్కొన్నారు. ఇప్పటికే జెడ్పీటీసీ నామినేషన్ల పరిశీలన ప్రక్రియ చాలావరకు పూర్తయిందని, మిగిలిన ప్రక్రియ కూడా నిర్ణీత సమయంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఎన్నికల ప్రక్రియలో ప్రతి దశలోనూ నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో చేపట్టిన ముందస్తు ఏర్పాట్లతో నామినేషన్ల పరిశీలన వేగంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. రానున్న ప్రచార కార్యక్రమాలు, పోలింగ్, ఓట్ల లెక్కింపు సమయంలోనూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ అంతటా శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైన పోలీసు బలగాలను సిద్ధంగా ఉంచుతామని స్పష్టం చేశారు.ఈ పరిశీలనలో గుడివాడ ఆర్డిఓ జి బాలసుబ్రమణ్యం, ఎన్నికల ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 24 - ప్రపంచ పోలియో దినోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు

పాలకొల్లు పట్టణ పరిధిలో గల జి వి ఎస్ వి ఆర్ ఎం మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్ నందు ప్రపంచ పోలియో దినోత్సవ కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవానీ ప్రసాద్ విద్యార్థిను ఉద్దేశించి మాట్లాడుతూ పోలియో వ్యాధికి మొట్టమొదటి విజయవంతమైన వ్యాక్సిన్‌ను కనుగొన్న అమెరికన్ వైరాలజిస్ట్ డాక్టర్ జోనాస్ సాల్క్‌లి జన్మదినాన్ని 1914 అక్టోబర్ 24 పురస్కరించుకుని రోటరీ ఇంటర్నేషనల్ 1988 లో ఈ దినోత్సవాన్ని ఏర్పాటు చేసింది అని పోలియో మహమ్మారిని భూమిపై నుండి పూర్తిగా తుడిచిపెట్టడానికి,




టీకాల ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ఈ రోజును నిర్వహిస్తారు. 1988లో డబ్ల్యూహెచ్ఓ (రోటరీ ఇంటర్నేషనల్, యూనిసెఫ్) వంటి సంస్థలు కలిసి ప్రపంచవ్యాప్తంగా పోలియోను నిర్మూలించ డానికి ను ప్రారంభించాయి. ఈ కార్యక్రమాల వల్ల ప్రపంచంలో పోలియో కేసులు 99% పైగా తగ్గాయి. అయినప్పటికీ ప్రస్తుతం ఆఫ్ఘనిస్తాన్ మరియు పాకిస్తాన్ దేశాలలో ఇంకా వైల్డ్ పోలియో వైరస్ ఉనికిలో ఉంది.

**భారతదేశంలో పోలియో**

భారతదేశం నిరంతర పల్స్ పోలియో కార్యక్రమాల ద్వారా 2014 మార్చిలో అధికారికంగా పోలియో రహిత దేశంగా గుర్తింపు పొందింది. మనదేశంలో చివరి కేసు 2011 జనవరిలో నమోదైంది. "కలిసికట్టుగా, మనం పోలియోను అంతం చేద్దాం" అనే నినాదంతో ముందుకు సాగుతోంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.వెంకటేశ్వర్లు మధుసూదన్ రెడ్డి నందిని తదితరులు పాల్గొన్నారు




## బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన రౌడీ షీటర్ జైలుకు తరలింపు

ప్రజాభూమి ఏలూరు

బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించి మరో కేసులో నిందితుడిగా ఉన్న ఏలూరులోని చెంచుల కాలనీకి చెందిన చలమల ప్రభు (25) ను ఏలూరు రూరల్ పోలీసులు జైలుకు తరలించారు. గతంలో పలు నేరాల్లో పాల్గొన్న నేపథ్యంలో ప్రభును బి ఎన్ ఎస్ సెక్షన్ 129(వ) ప్రకారం ఆరు నెలల పాటు రూ. 10 లక్షల స్వీయ భద్రతా బాండ్‌తో బైండోవర్ చేశారు. అయితే, ఆగస్టు 27,2026న ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నంబర్ 183/2026 కేసులో (బి ఎస్ఎన్) సెక్షన్లు126(2), 351(2)) ఆయన నిందితుడిగా ఉన్నారు. బైండోవర్ నిబంధనల ఉల్లంఘనపై అధికారులు నోటీసులు జారీ చేసి వివరణ కోరగా, సంతృప్తికరమైన సమాధానం రాకపోవడంతో మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్, తహసీల్దార్ ఎస్.వి. రవీంద్రనాథ్ డిటెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ ఉత్తర్వుల మేరకు ఏలూరు రూరల్ ఎస్ఐ వి.వెంకటేశ్వరరావు ఆయనను అదుపులోకి తీసుకుని జైలుకు తరలించారు. బైండోవర్‌లో ఉన్నవారు మళ్లీ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏలూరు డీఎస్పీ డి. శ్రావణ్ కుమార్ హెచ్చరించారు. ఈ చర్యలు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## ఫోటో ఓటర్ల జాబితా అభ్యంతరాలు తెలపాలి

- మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు

ఫోటో ఓటర్లు జాబితా పై అభ్యంతరాలు, మార్పులు,చేర్పులు తెలియజేయాలని పాలకొల్లు మున్సిపల్ కమిషనర్ డి కిరణ్ కుమార్ ఒక ప్రకటన లో కోరారు. విలీన గ్రామాలైన పాలకొల్లు రూరల్, ఉలంపర్రు, భగ్యేశ్వరం, కొంతేరు, అడవిపాలెం, పూలపల్లి, వరిదనం గ్రామాలతో సహా మొత్తం పట్టణానికి సంబంధించి 44 వార్డుల్లోనూ ఫోటో ఓటర్ల జాబితా ఫారం వన్ ద్వారా పబ్లికేషన్ చేయడం జరుగుతోందని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఫోటో ఓటర్ల జాబితా ప్రతిలను మున్సిపల్ కార్యాలయం, ఆర్డిఓ కార్యాలయం, తాసిల్దార్ కార్యాలయం, వార్డు సచివాలయం కార్యాలయాలు, జాతీయ, ప్రాంతీయ రాజకీయ పార్టీల అధ్యక్షులు కార్యాలయం వద్ద అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఫోటో ఓటర్లు జాబితా ఫారం 1ను ప్రతిలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన కలెక్టర్



ప్రజాభూమి ప్రతినిధి,కాకినాడ

అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరిం చుకొని నిర్వహించిన లఘు చిత్రాల పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన తుని డిగ్రీ కళాశాల, స్థానిక పి.ఆర్. కళాశాల విద్యార్థులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అభినందించారు. ఈ నెల 11వ తేదీన అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన లఘు చిత్రాల పోటీల్లో విజయం సాధించిన కళాశాల విద్యార్థులకు శనివారం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా నగదు బహుమతులు, మెమెంటోలు,ప్రశంసా పత్రాలను అందజేశారు. బాలికల హక్కులు,సమాన త్వం,సాధికారత వంటి అంశాలపై అవగాహన కల్పించడంలో లఘు చిత్రాలు కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల్లో విద్యార్థులు చురుగ్గా పాల్గొంటూ తమ సృజనాత్మకతను, సామాజిక బాధ్యతను చాటుకోవాలని సూచించారు.. తుని డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన ." నాన్న నాకు ఒక అవకాశం ఇవ్వు నాన్న" అనే లఘు చిత్రాన్ని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వీక్షించారు. ఈ కార్యక్రమంలో డి.ఎం. హెచ్.ఓ డాక్టర్ కె. అనిత, డి.ఐ.ఓ డాక్టర్ కె.వి. సుబ్బ రాజు, డి.సి.హెచ్.ఎస్ డాక్టర్ కె. మహేశ్వరరావు, జి.జి.హెచ్ సూపరింటెం డెంట్ డాక్టర్ మెహర్, డి.ఎల్.ఏ.టి.ఓ డాక్టర్ ఎస్. చలమయ్య, డాక్టర్ ఐ. ప్రభాకర్, డాక్టర్ వి. అరుణ, డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ ప్రత్యూ ష, మహిళా ఎస్.ఐ బి. అనూష, జి.జి.హెచ్‌కు చెందిన వివిధ విభాగాల హెచ్.ఓ.డీలు, రేడియా లజీ, పీడియాట్రిక్, గైనకాలజీ, పాథాలజీ విభాగాల ప్రతినిధులు, హెచ్.ఈ.ఈ.ఓ కె. సూర్యచంద్రరావు, డిప్యూటీ డెమో కె. కృష్ణప్రసాద్, స్వచ్ఛంద సంస్థ తరపున కె. వెంకటేశ్వ రరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పోలియో నిర్మూలన దినోత్సవం అవగాహన, ర్యాలీ




ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు

పాలకొల్లు ఉల్లంపర్రు మాంటిస్సోరీ స్కూల్ వద్ద రోటరీ క్లబ్ అఫ్ పాలకొల్లు అధ్యక్షుడు గుడాల హరిబాబు ఆధ్వర్యంలో ప్రపంచ పోలియో నిర్మూలన దినోత్సవ అవగాహన మరియు ర్యాలీశనివారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు గుడాల హరిబాబు మాట్లాడుతూ పోలియో వ్యాధిని నిర్మూలించుటలో రోటరీ క్లబ్ 40 సంవత్సరాలుగా ఎన లేని కృషి చేసిందని దీని ఫలితంగా చిన్నపిల్లల్లో అంగవైకల్యాన్ని నిర్మూలించి పోలియో రహిత దేశాలుగా నిలబడ్డాయని తెలిపారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇన్ కమింగ్ గవర్నర్ డాక్టర్ ముచ్చర్ల సంజయ్ మాట్లాడుతూ పోలియో రహిత సమాజంగా మారడానికి రోటరీ క్లబ్ చేసిన కృషిని వివరించారు. జిల్లా యూత్ రోటరీ అవార్డు షిప్ చైర్ మద్దాల వాసు మాట్లాడుతూ పోలియో వ్యాధి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని దీనికి విద్యార్థి దశ నుండి ఉన్నత స్థాయి వరకు ప్రతి ఒక్కరూ పోలియో ఫండ్ ఇంటర్నేషనల్ రోటరీ క్లబ్ కు అందజేయాలని తెలిపారు. అవగాహన కార్యక్రమం అనంతరం ర్యాలీ నిర్వహించి చిన్నపిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ మైగాపుల రాంబాబు. కోశాధికారి ఆరుమిల్లి సురేష్. ఫాస్ట్ ప్రెసిడెంట్ లు ఇమ్మిడి రాజేష్.రావాడ సతీష్. ముత్యాల శ్రీవత్సవప్రదీప్. కానూరి ప్రభాకర్ రావు. చిలుకూరి భిమన్న. వైస్ ప్రిన్సిపాల్ వసంతలక్ష్మి. ఏ ఎన్ ఎం భాగ్యలక్ష్మి. హెల్త్ అసిస్టెంట్ బి రామకృష్ణ. ఉపాధ్యాయులు. ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఫిరంగుల దిబ్బలో 31వ డివిజన్ కూటమి అభ్యర్థి సాంబశివరావుకు మద్దతుగా ఎన్నికల ప్రచారం

ప్రజాభూమి ఏలూరు

మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక పిరంగుల దిబ్బలో 31వ డివిజన్ కూటమి కార్పొరేటర్ అభ్యర్థి కలవకొల్లు సాంబశివరావు నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఏలూరు పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ చల్ల వెంకట సత్య వరప్రసాదరావు (కంప్యూటర్ ప్రసాద్) పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ టీడీపీ ఇన్‌చార్జ్ రెడ్డి రామకృష్ణ,డివిజన్ టీడీపీ అధ్యక్షుడు గండికోట శ్రీనుబాబు,స్థానిక నాయకులు గండికోట రాము,జలసూత్రం నాగభూషణం, గండికోట దుర్గారావు,రెడ్డి రామకోటి, జుట్రు వీరయ్య,గండికోట నాగేశ్వరరావు, గండికోట చిరంజీవి,కతారి చిరంజీవి, తల్లిబోయిన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో న్యాయ అవగాహన సదస్సు

ప్రజాభూమి ప్రతినిధి,రామచంద్రపురం

రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు న్యాయ అవగాహన సదస్సు ప్రిన్సిపాల్ డాక్టర్ కే.చిట్టి బాబు ఆధ్వర్యంలో జరిగింది. ఈసందర్భంగా విద్యార్థుల కు రోడ్డు ప్రమాదాలు, బాల్య వివాహాలు, డ్రగ్స్ గురించిన అవగాహన సీనియర్ సివిల్ జడ్జ్ ఎం. వెంకటేశ్వరరావు తెలియజేశారు. విద్యార్థిలకు రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన చట్టాలు వాటి పరిధిని తెలుసుకోవాల్సిన బాధ్యత, ఈ విషయాలు తమ కుటుంబ సభ్యులకు కూడా తెలియజేయాలని రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించుకోవడం మన అందరి బాధ్యత అని తెలియజేశారు. అంతేకాకుండా ప్రతి విద్యార్థి వ్యక్తిగత శారీరక వ్యాయామం, మానసిక ఆరోగ్యం, సమాజం పట్ల బాధ్యతాయుతంగా మెలగాలని ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని




తెలియజేశారు. ఈ కార్యక్రమం పొలిటికల్ సైన్స్ విభాగం కె రవి బాబు ఆధ్వర్యంలో ఈగల్ క్లబ్ వారి చే నిర్వహించారు. ఎన్ కళ్యాణి , డి. సత్యనారాయణ పలువురు న్యాయవాదులు, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ వారు, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. శ్రీనివాస్, డాక్టర్ ఎన్వి రమణ, షహజాదీ బేగం, ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రంగ రాజు మృతి తీరని లోటు

- రంగరాజు సేవలు చిరస్మరనీయం
- చాంబర్స్ కళాశాల చైర్మన్ కెవిఆర్ నరసింహారావు



ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు

వేగేశ్న రంగరాజు, కమల పీజీ కళాశాల ముఖ్య ప్రదాత వేగేశ్న రంగరాజు సంస్మరణ సభ శనివారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించబడినది. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ కెవిఆర్ నరసింహారావు మరియు సెక్రటరీ కేవీసీతారామరాజు మరియు యాజమాన్యం చేతులమీదుగా వేగేశ్న రంగరాజు చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేవీఆర్ నరసింహారావు సభను ఉద్దేశించి మాట్లాడుతూ ఒక మంచి మిత్రుడు, వ్యాపారదక్షతతో అంచలంచెలుగా ఎదుగుతూ రైస్ మిల్స్ నిర్వహణలో దిట్ట, ఛాంబర్స్ కళాశాలకు భూరి విరాళం ఇచ్చి విద్యపై ఆయనకున్న దాతృత్వాన్ని చూపిన ఒక దార్శినికుడు వేగేశ్న రంగరాజు పరమవపదించుట తీరని లోటు అని ఆయన సేవలను కొనియాడారు.

కేవీ సీతారామరాజు మాట్లాడుతూ విద్యా దానాలు ఆధ్యాత్మికతతో ఒక మంచి ఎంటర్ప్రెన్యూర్ గా సమాజానికి సేవలందించిన రంగరాజు గారు చిరస్మరణీయుడు అని అన్నారు.

తదుపరి కళాశాల యాజమాన్య సభ్యులు మరియు అధ్యాపకులు రంగరాజు గారి సింపుల్ సిటీ వ్యాపారదక్షతను, ఆధ్యాత్మిక అంశాలను, ఆయనతో ప్రత్యక్ష, పరోక్ష పరిచయం ఉన్న వారంతా స్మరించుకుంటూ తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి వెంకటేశ్వరరావు , ఛాంబర్స్ సెక్రటరీ కటారి నాగేంద్ర కుమార్ , విశ్వనాథ రాజు , డాక్టర్ కె ఎస్ పి ఎన్ వర్మ ,నెలకుర్తి సత్యనారాయణ , దేవరపు లక్ష్మీనారాయణ, కోటా శేషు బాబు, అధ్యాపకులు ఎన్ రవికుమార్, రాంబాబు, రాము, బి విజయలక్ష్మి, ప్రసన్న నాగదేవి ఏవో రామలింగారెడ్డి తదితరులు ఆయనకునివాళులర్పించినారు.

## జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రామచంద్రపురంలో 5 కె పరుగు పందెం

- విజేతలకు లక్షా 32 వేలు క్యాష్ ప్రైజ్ మనీ



ప్రజాభూమి ప్రతినిధి,రామచంద్రపురం

జన విజ్ఞానవేదిక కాకినాడ శాఖ ఆధ్వర్యంలో నవంబర్ 14 వ తేదీ శుక్రవారం 5 కె పరుగు పందెం నిర్వహిస్తున్న ట్లుగా జన విజ్ఞాన వేదిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కార్యదర్శి పెదపాటి నరసింహారావు తెలిపారు. ఈమేరకు ఆయన శనివారం ఈ విషయం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మొత్తం లక్షా 32 వేల రూపాయలు ఈ పరుగు పందెంలో విజేతలకు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. వచ్చే నెల నవంబర్ 14న రామచంద్రపురంలో గల శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జాతీయ ఉన్నత పాఠశాలలో ప్రముఖ వ్యాయామ ఉపాధ్యాయునిగా పనిచేసిన దివంగత చల్లా పాండురంగారావు మేనల్లుడు సమకూర్చిన క్యాష్ ప్రైజ్ మనీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పోటీల్లో పాల్గొని విజేతలకు మొదటి బహుమతి 10 వేల రూపాయలు , రెండవ బహుమతి 8 వేల రూపాయలు, మూడవ బహుమతి 6 వేలు, రూపాయలు ,నాల్గవ బహుమతి 4 వేలు,ఇదవ బహుమతి 3 వేలు,ఆరవ బహుమతి 2 వేలు రూపాయలు చొప్పున నాలుగు విభాగాల్లో జరిగిన విజేతలకు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ పరుగు పందాల్లో పూర్వపు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా లో ఉన్న క్రీడాకారులు ఎవరైననూ పాల్గొనవచ్చు అని తెలిపారు. పూర్తి వివరాలకు 9182133985 లేదా 9849324264 ఫోన్ నెంబర్లుకు సంప్రదించాలని కోరారు.

## ఏలూరు జిల్లాలో నవగర్జన పార్టీ జెడ్పీటీసీ అభ్యర్థులుగా గూట్ల ఈశ్వర్, పుట్టా కుమార్

- ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యమంటున్న పార్టీ నేతలు

ప్రజాభూమి ఏలూరు

జిల్లాలో తెలుగు నవగర్జన పార్టీ తరఫున కైకలూరు, ఉంగుటూరు మండలాల్లో జెడ్పీటీసీ స్థానాలకు గూట్ల ఈశ్వర్,పుట్టా కుమార్ అభ్యర్థులుగా పోటీ చేసేందుకు అవకాశం లభించింది. శనివారం నిర్వహించిన స్క్రూట్నీ ప్రక్రియలో వీరి అభ్యర్థిత్వాలకు సంబంధించి పోటీలో కొనసాగేందుకు అవకాశం లభించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా నవగర్జన పార్టీ రాష్ట్ర సెక్రటరీ పుట్టా కుమార్ మాట్లాడుతూ, తెలుగు నవగర్జన పార్టీ తరఫున కైకలూరు మండలంలో గూట్ల ఈశ్వర్, ఉంగుటూరు మండలంలో తాను జెడ్పీటీసీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నట్లు



తెలిపారు. ప్రజాస్వామ్యంలో చిన్న పార్టీలకు కూడా ప్రజలు ఆదరణ కల్పించాలని, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తమకు అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ప్రజల మద్దతుతో తాము ఎన్నికల్లో విజయం సాధిస్తే, ఆయా మండలాల్లో నెలకొన్న ప్రజా సమస్యలపై స్పందించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని పుట్టా కుమార్ తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి అవసరాలు, సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. మండలాల సమగ్ర అభివృద్ధి,ప్రజా సంక్షేమం తమ ప్రధాన లక్ష్యాలని వివరించారు. చిన్న పార్టీలకు ప్రజలు అవకాశం కల్పించడం ద్వారా ప్రజా సేవ చేసేందుకు కొత్త నాయకత్వానికి మార్గం సుగమం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. కైకలూరు,ఉంగుటూరు మండలాల ప్రజలు తమ అభ్యర్థులకు మద్దతు తెలిపి ప్రజా సేవకు అవకాశం కల్పించాలని పుట్టా కుమార్ విజ్ఞప్తి చేశారు.

# పోలింగ్ ప్రక్రియలో పీవో, ఏపీవో, ఇతర పోలింగ్ సిబ్బంది పాత్ర కీలకం

- జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను నిబద్ధతతో, పారదర్శకంగా నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



**ప్రజాభూమి ప్రతినిధి,కాకినాడ**

జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత నిబద్ధతతో, పారదర్శకంగా నిర్వహించడంలో పీవో, ఏపీవో ఇతర పోలింగ్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమైనదని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. జిల్లా ప్రజా పరిషత్తు ప్రాదేశిక నియోజకవర్గం (జెడ్పీటీసీ), మండల ప్రజా పరిషత్తు ప్రాదేశిక నియోజకవర్గం (ఎంపీటీసీ) ఎన్నికల నిర్వహణలో భాగంగా శనివారం కాకినాడ కలెక్టరేట్‌లోని విధానగౌతమి సమావేశ మందిరంలో ప్రిసైడింగ్ అధికారులు.(పీవో), అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల(ఏపీవో) శిక్షణ కోసం ఏర్పాటు చేసిన మాస్టర్ ట్రైనర్ల అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ హాజరై, పోలింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ.. పోలింగ్ సిబ్బంది ఎన్నికల శిక్షణను కేవలం ఒక ప్రక్రియగా తీసుకోకుండా ప్రతి అంశంపై పూర్తి స్థాయి అవగాహన పెంచుకోవాలని స్పష్టం చేశారు. ఉన్నతాధికారుల నుంచి వచ్చే మార్గదర్శకాలు, నిబంధనలు క్షేత్రస్థాయి సిబ్బందికి ఎటువంటి వ్యత్యాసం లేకుండా, స్పష్టంగా చేరవేసే బాధ్యత మాస్టర్ ట్రైనర్లపైనే ఉందన్నారు. జిల్లాలోని 20 మండలాల్లో ఏకకాలంలో జెడ్పిటీసీ,ఎంపీటీసీ ఎన్నిక జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత నిబద్ధతతో, పారదర్శకం గా నిర్వహించడంలో పీవో, ఏపీవో ఇతర పోలింగ్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమైనదన్నారు. పోలింగ్ సామాగ్రి స్వీకరించిన దగ్గర నుంచి పోలింగ్ ప్రక్రియ ముగించు కుని బ్యాలెట్ బాక్స్‌లు, పోలింగ్ సామాగ్రిని రిసెప్షన్ కౌంటర్ వద్ద అందజేసే వరకు ప్రతి దశలోను పోలింగ్ సిబ్బంది అప్రమత్తత తో వ్యవహరించాలన్నారు. జిల్లాలో ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఒక ప్రిసైడింగ్ అధికారి, ఐదుగురు పోలింగ్ అధికారులను నియమించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో పీవో, ఏపీవో ఇతర అధికారుల బాధ్యతలు, బ్యాలెట్ పేపర్ల నిర్వహణ,ఓటర్ల జాబితా తనిఖీ వంటి అంశాలపై ప్రతి దశలోని స్పష్టమైన నిబంధనలు పాటించాలని సూచించారు. ఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బందికి ముందుగానే పుస్తకాలు అందజేసి, పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్‌కు మునుపటి రోజే సిబ్బంది కేంద్రాలకు చేరుకుని, అక్కడ భద్రత, బ్యాలెట్ పెట్టెలు, ఇతర పోలింగ్ సామాగ్రి సరిగ్గా ఉన్నాయో లేదో తనిఖీ చేసుకోవాలని ఆదేశించారు. రహస్య ఓటింగ్ విధానానికి భంగం కలగకుండా కంపార్ట్ మెంట్ల అమరిక ఉండాలని, ఏజెంట్ల సమక్షంలో తగిన నియమాలు పాటించాలని తెలిపారు. ఓటింగ్ రోజున ఉదయం 07 గంటలకు కచ్చితంగా ఓటింగ్ ప్రారంభించాలని, ప్రత్యేక ఓటర్ల విషయంలో నిబంధనలు పాటించాలన్నారు. పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ పెట్టెలు, ఇతర ముఖ్య పత్రాలను భద్రంగా రిసెప్షన్ కేంద్రాలకు చేర్చాలని, స్క్రూటినీ, కౌంటింగ్ అవసరాలకు సరిపడా కాపీలను సిద్ధం చేసుకోవాలని స్పష్టం చేశారు. రిసెప్షన్ కేంద్రాల వద్ద ఎలాంటి గందరగోళం లేకుండా సజావుగా మెటీరియల్స్ స్వీకరించేలా సంబంధిత సిబ్బందికి కూడా ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ శిక్షణ కార్యక్రమంలోనే పోలింగ్ ప్రక్రియపై పూర్తి స్థాయిలో అవగాహన పెంపొందించుకుని సందేహాలు ఉంటే ఇక్కడే నివృత్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై కాకినాడ ఆర్డీవో ఎస్.మల్లిబాబు మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ ఇచ్చారు. పోలింగ్ ప్రక్రియలో పీవో, ఏపీవో విధులు బాధ్యతలు, బ్యాలెట్ బాక్స్, బ్యాలెట్ పత్రం, పీవో డైరీ నిర్వహణ, టెండర్, చాలెంజ్ ఓటు ఇతర సందర్భాల్లో అనుసరించాల్సిన విధానాలపై మాస్టర్ ట్రైనర్లకు అవగాహన కల్పించారు. వారు లేవనెత్తిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ శిక్షణ కార్యక్రమం లో జెడ్పీ సీఈవో లక్ష్మణరావు ఇతర సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీటీసీ నామినేషన్ల తిరస్కరణపై అప్పీళ్ల స్వీకరణ

**ప్రజా భూమి ప్రతినిధి, ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుల (ఎంపీటీసీ) పదవులకు దాఖలైన నామినేషన్లలో తిరస్కరణకు గురైన వాటిపై ఆదివారం అప్పీలు స్వీకరించనున్నట్లు నూజివీడు ఉప జిల్లా ఎన్నికల అధికారి, సబ్ కలెక్టర్ బి. వినూత్న ఒక ప్రకటనలో తెలిపారు. నామినేషన్ల తిరస్కరణపై అప్పీలు చేయదలచిన అభ్యర్థులు ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో అప్పీలేట్ అథారిటీకి అప్పీలు దాఖలు చేయాలని సూచించారు. అప్పీలు దాఖలు చేసిన అభ్యర్థులు విచారణకు కూడా హాజరు కావాలని సబ్ కలెక్టర్ వినూత్న స్పష్టం చేశారు.

## ఏలేశ్వరం శ్రీ వెంకట సూర్య థియేటర్‌లో సదుపాయాల కొరత!

- అధిక ధరలకు తినుబండారాల విక్రయం.. అపరిశుభ్రంగా టాయిలెట్లు
- ప్రేక్షకుల అసంతృప్తి.. అధికారులు స్పందించాలని వినతి

**ప్రజా భూమి,ఏలేశ్వరం, కాకినాడ జిల్లా**

ఏలేశ్వరంలోని శ్రీ వెంకట సూర్య థియేటర్‌లో ప్రేక్షకులకు కనీస సదుపాయాలు సరిగా అందడం లేదని పలువురు సినిమా ప్రేక్షకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సినిమా చూసేందుకు థియేటర్‌కు వస్తున్న ప్రేక్షకులు అపరిశుభ్రమైన టాయిలెట్లు, అధిక ధరలకు విక్రయిస్తున్న తినుబండారాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోతున్నారు. థియేటర్‌లోని బాత్రూంలు, టాయిలెట్లు పరిశుభ్రంగా లేకపోవడంతో ప్రేక్షకులు అసౌకర్యానికి గురవుతున్నారని ఆరోపిస్తున్నారు. సినిమా ప్రదర్శనల సమయంలో పెద్ద సంఖ్యలో ప్రేక్షకులు థియేటర్‌కు వస్తుంటారని, అలాంటి చోట పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు. అదేవిధంగా థియేటర్‌లో విక్రయించే తినుబండారాల ధరలు అధికంగా ఉంటున్నాయని పలువురు ప్రేక్షకులు పేర్కొంటున్నారు. సినిమా టికెట్‌తో పాటు తినుబండారాల కోసం అదనపు ఖర్చు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తినుబండారాల విక్రయాల్లో సంబంధిత నిబంధనలు పాటించేలా అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని కోరుతున్నారు. సినిమా థియేటర్‌కు వచ్చే ప్రేక్షకులకు పరిశుభ్రమైన పరిసరాలు, వినియోగానికి అనువైన టాయిలెట్లు, ఇతర కనీస సదుపాయాలు కల్పించడం యాజమాన్యం బాధ్యత అని ప్రేక్షకులు గుర్తుచేస్తున్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు శ్రీ వెంకట సూర్య థియేటర్‌ను తనిఖీ చేసి, పారిశుధ్య పరిస్థితులను పరిశీలించాలని కోరుతున్నారు. తినుబండారాల ధరలు, విక్రయ విధానాలపై కూడా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**అధికారులు స్పందించేనా?**

ప్రేక్షకులు ఎదుర్కొంటున్న సమస్యలపై సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. థియేటర్ యాజమాన్యం కూడా ప్రేక్షకుల అసౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచడంతో పాటు, నిబంధనలకు అనుగుణంగా తినుబండారాలను విక్రయించేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## నామినేషన్ల పరిశీలన కార్యక్రమం పూర్తి : ఏ ఆర్ ఓ మహేంద్ర నాథ్



**ప్రజా భూమి ప్రతినిధి,కామవరపుకోట**

కామవరపుకోట మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీటీసీల ఎన్నికల నిమిత్తం నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థుల పరిశీలన (స్క్రూట్నీ) కార్యక్రమం పూర్తయినట్లు అసిస్టెంట్ ఎన్నికల అధికారి వి మహేంద్రనాథ్ తెలిపారు. శనివారం ఉదయం 8 గంటల నుండి అభ్యర్థుల నామినేషన్లను ఇరు పార్టీల అభ్యర్థుల సమక్షంలో పరిశీలన చేసినట్లు మహేందర్నాథ్ తెలిపారు. ఇందులో భాగంగా నామినేషన్ల సెట్ల పరిశీలన కోసం వచ్చే అభ్యర్థులను తడికలపూడి ఎస్సై వల్లి పద్మ ఆధ్వర్యంలో పరిశీలన చేసి కార్యాలయంలోకి పంపారు. ఇరు పార్టీల అభ్యర్థుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. నామినేషన్లు వేసిన అభ్యర్థులు, ఆమోదించిన వారు కార్యాల యానికి చేరుకున్నారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ హాళ్లలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలి



- ఏర్పాట్లలో ఎటువంటి లోపాలు తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకోవాలి
- స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ హాళ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ప్రజాభూమి ప్రతినిధి,రామచంద్రపురం**

స్థానిక సంస్థల రెండవ సాధారణ ఎన్నికలు-2026 నిర్వహణలో భాగంగా స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ హాళ్ల ఏర్పాట్లలో ఎటువంటి లోపాలు తలెత్తకుండా అధికారులు తక్షణమే పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్ ఆర్. మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం రామచంద్రపురం మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ హాళ్లను జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ముమ్మిడివరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రామచంద్రపురంలోని ఇందిరాగాంధీ బాలికల ఉన్నత పాఠశాల, డిగ్రీ కళాశాలల్లో ఏర్పాటు చేస్తున్న స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ హాళ్లలో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, భద్రతా ఏర్పాట్లను పటిష్టంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.

**స్ట్రాంగ్ రూమ్‌ల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి**

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద నిరంతర భద్రతను పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా ఉండేలా చూడాలని, భద్రతా ఏర్పాట్లను అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, అప్పగించిన బాధ్యతలను



సమర్థవంతంగా నిర్వహించాలన్నారు.

**కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి**

కౌంటింగ్ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేలా అధికారులు సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో రామచంద్రపురం మున్సిపల్ కమిషనర్ ఆర్.ఆర్. రాజు, రోడ్లు మరియు భవనాల శాఖ అధికారి బి. రాము, ఎన్నికల విభాగం సిబ్బంది, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఏలేశ్వరంలో వైఎస్సార్‌సీపీ నుంచి టీడీపీలోకి 50 కుటుంబాలు

- 13వ వార్డులో పార్టీలో చేరికలు.. కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ
- అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే ఆకర్షణ: ఎమ్మెల్యే సత్యప్రభ
- స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యం: బోదిరెడ్డి గోపాలకృష్ణ

**ప్రజా భూమి,ఏలేశ్వరం, కాకినాడ జిల్లా**

ఏలేశ్వరం మున్సిపాలిటీలో రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. ప్రత్తిపాడు నియోజకవర్గం పరిధిలోని ఏలేశ్వరం మున్సిపాలిటీ 13వ వార్డు బుడం జంగాల పేటకు చెందిన 50 కుటుంబాలు వైఎస్సార్‌సీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ వారికి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ చేరికలతో స్థానికంగా టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.

**అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే ఆకర్షణ**

తెలుగుదేశం ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన వారు టీడీపీలో చేరుతున్నారని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. పార్టీలో చేరిన కుటుంబాలకు స్వాగతం పలుకుతూ, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె సూచించారు.

**స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యం**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా ముందుకు సాగుతున్నారని ఏలేశ్వరం టీడీపీ నాయకుడు బోదిరెడ్డి గోపాలకృష్ణ అన్నారు. ప్రజలతో నిరంతరం మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకుంటున్నామని, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ, రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ప్రజల మద్దతుతో స్థానిక సంస్థల ఎన్నికల్లో లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు.

**పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం**

బుడం జంగాల పేటకు చెందిన 50 కుటుంబాలు టీడీపీలో చేరిన సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కొత్తగా పార్టీలో చేరిన కుటుంబాలకు నాయకులు స్వాగతం పలికారు. స్థానికంగా పార్టీ కార్యక్రమాలను విస్తృతం చేయడం, ప్రజలతో సంబంధాలను మరింత బలోపేతం చేయడంపై నాయకులు దృష్టి సారించారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరంలో చోటుచేసుకున్న ఈ చేరికలు స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.

## విద్యార్థినీ విద్యార్థులకు ప్రేరణ



**ప్రజాభూమి ప్రతినిధి నూజివీడు**

జిల్లాపరిషత్ఉన్నతపాఠశాల అన్నవరంలో విద్యార్థినీ విద్యార్థులకు బంగారుతల్లి ప్రేరణ ప్రోగ్రాం నిర్వహించడమైనదని పాఠశాలప్రధానోఫాధ్యాయుని విజయకుమారి తెలిపారు.లైఫ్ స్కిల్స్, పాజిటివ్ ప్రవర్తన, వైఖరి, గురువులను, తల్లి తండ్రులను, పెద్దలను, అధికారులను ఎలా గౌరవించాలి అని విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. బంగారు తల్లి ఫౌండేషన్ అంబాసిటర్ ముల్లంగి. అమృతరావు వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది.విద్యార్థిని విద్యార్థులకు టైమ్ మేనేజ్ మెంట్, అపరిచితులు గూర్చి ఆడపిల్లలు ఎలాదూరంగా ఉండాలి, మంచి ఆహారము, రోడ్ ప్రమాదాల భద్రత, చేతిరాత నైపుణ్యము, సోమరితనము గూర్చి అనేక అంశాల మీద వివరించారు. విద్యార్థిని విద్యార్థుల ఫీడ్ బ్యాక్ తీసుకొని మెమెంటో, సర్టిఫికిట్స్ అందించడం జరిగినది. సీనియర్ సోషల్‌టీచర్ జయకుమారి ని బంగారుతల్లి ఫౌండేషన్ వారు ఘణంగా సన్మానించారు. స్కూల్ స్టాఫ్ సెక్రటరీ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థి నీ విద్యార్థులకు చాలా మంచి కార్యక్రమము అని తెలియచేశారు. ఈకార్యక్రమం ద్వారా విద్యార్థి నీ విద్యార్థులుకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ నామినేషన్ల పరిశీలన పూర్తి

- 91 నామినేషన్లలో ఆరు ద్వంద్వ నమోదులు.. 85 సక్రమం



**ప్రజా భూమి ప్రతినిధి, ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి మండలంలోని 18 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి దాఖలైన నామినేషన్ల పరిశీలన ప్రక్రియను ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఈ.బి. విలియమ్స్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విలియమ్స్ మాట్లాడుతూ మండలంలోని 18 ఎంపీటీసీ స్థానాలకు మొత్తం 91 నామినేషన్లు దాఖలయ్యాయని తెలిపారు. వీటిలో ఆరు నామినేషన్లలో ద్వంద్వ నమోదు ఉన్నట్లు గుర్తించి వాటిని తొలగించినట్లు వెల్లడించారు. మిగిలిన 85 నామినేషన్లు సక్రమంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నామినేషన్ల పరిశీలన చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అబ్దుల్ సలాం, తహసీల్దార్ పి.ఎన్.వి. ప్రసాద్, యూనస్ తదితరులు పాల్గొన్నారు.

# నోడల్ అధికారులు బాధ్యతగా ఎన్నికల విధులను నిర్వర్తించాలి

**కలెక్టరేట్ లో నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించిన అనంతపురం జిల్లా స్థానిక సంస్థల జనరల్ అబ్జర్వర్ బి.స్మరణ్ రాజ్, జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్, జిల్లా ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ సుబ్బరాజు ఐఎఫ్ఎస్, జిల్లా ఎస్పీ పి.జగదీష్..**



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాంగ్రెస్ హాల్లో శనివారం స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించగా, ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్, అనంతపురం జిల్లా స్థానిక సంస్థల జనరల్ అబ్జర్వర్ బి.స్మరణ్ రాజ్, ఐ.ఏ.ఎస్, జిల్లా ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ సుబ్బరాజు ఐఎఫ్ఎస్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, అసిస్టెంట్ కలెక్టర్ సుయాష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా స్థానిక సంస్థల జనరల్ అబ్జర్వర్ బి.స్మరణ్ రాజ్, మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నోడల్ అధికారులు బాధ్యతగా ఎన్నికల విధులను నిర్వర్తించాలన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల మెటీరియల్ పంపిణీ, రిసెప్షన్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటుకు సంబంధించిన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించి క్షేత్రస్థాయిలో జరిగిన సమస్యలను ఎప్పటికప్పుడు ఫాలోఅప్ చేసుకుని నివేదికలను అందించాలని, నివేదికలను సరైన సమయంలో అందజేయాలని, ఇందుకోసం క్షేత్రస్థాయిలో సిబ్బందిని నోడల్ అధికారులు ఉపయోగించుకోవాలన్నారు. మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ కు సంబంధించి ఒకటవ, రెండవ ర్యాండమైజేషన్ పూర్తికాగా, 30వ తేదీన మూడవ ర్యాండమైజేషన్ నిర్వహించాలన్నారు. జడ్పిటిసి / ఎంపిటిసి ఎన్నికల కోసం ఈరోజు వెంటనే ఒకటవ ర్యాండమైజేషన్ పూర్తిచేసి మండల స్థాయిలో సిబ్బంది ఎన్నికల సిబ్బందికి శిక్షణ నిర్వహించాలని ఆదేశించారు. మున్సిపాలిటీకి సంబంధించి రేపటికి ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితా ఫైనల్ చేయాలని, అనంతరం బ్యాలెట్ పేపర్ తయారు చేసేందుకు చర్యలు తీసుకోవాలని, పోస్టల్ బ్యాలెట్ ప్రింటింగ్ కోసం ప్రింటింగ్ ప్రెస్ లను రెండు, మూడు గుర్తించి ఇబ్బంది లేకుండా ప్రింటింగ్ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ కి సంబంధించి ఏ ఉద్యోగికి ఏ మున్సిపాలిటీలో ఓటు ఉందో ఆ మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ పోలింగ్ బూత్ లో ఓటు వేసేలా చూడాలన్నారు. అవసరమైన బ్యాలెట్ బాక్స్ లను ఎలాంటి పొరపాట్లు జరగకుండా మున్సిపాలిటీ మరియు జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల పోలింగ్ కోసం సిద్ధం చేసుకోవాలన్నారు. పోలింగ్ అధికారులకు సమన్వయం చేసుకొని ట్రైనింగ్ నిర్వహించాలన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కు సంబంధించి ఎఫ్ఎస్టి, విఎస్టి, ఎఫ్ఎస్టి రిపోర్టులను ప్రతిరోజు పంపించాలన్నారు. ఎన్నికల కమిషన్ (ఎస్ఈసి) నుంచి వచ్చిన కేసుల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎన్నికలలో రోజువారి యాక్టివిటీలను పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. వెబ్ క్యాస్టింగ్ కు సంబంధించి క్రిటికల్ పోలీస్ స్టేషన్లలో వెబ్ క్యాస్టింగ్ నిర్వహించాలని, హైపర్ సెన్సిటివ్, సెన్సిటివ్ పోలింగ్ స్టేషన్లకు సంబంధించి ఏఎస్పితో సమన్వయం చేసుకుని వెబ్ క్యాస్టింగ్ చేసేలా దృష్టి పెట్టాలన్నారు. మీడియా ధృవీకరణ మరియు పర్యవేక్షణ కమిటీ (ఎంసిఎంసి)లో ఈసీఐ నిబంధనల ప్రకారం రిజిస్టర్ మైంటైన్ చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఫ్యాన్, లైట్, ఎలక్ట్రిసిటీ సరఫరా తదితర మరమ్మత్తులను వెంటనే పూర్తి చేయాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన వీల్ చైర్స్ అందుబాటులో ఉంచాలన్నారు. నోడల్ అధికారులు జాగ్రత్తగా పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ లా అండ్ ఆర్డర్ కు సంబంధించి కొన్ని చెదురు మదురు ఘటనలు మినహా అన్ని చోట్ల ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరుగుతున్నాయన్నారు. పోలీస్ శాఖకు సహకారం అందించేందుకు ఇతర శాఖల నుంచి అవసరమైన సిబ్బందిని నియమించేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ సుబ్బరాజు మాట్లాడుతూ ఎక్స్పెండిచర్ కు సంబంధించి ఎప్పటికప్పుడు నివేదికలను అందించాలన్నారు. ఎక్స్పెండిచర్ రిజిస్టర్లను మైంటైన్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్, రామ్మోహన్, పద్మావతి, మల్లికార్జునరెడ్డి, రమేష్ రెడ్డి, వెంకట నారాయణ, నోడల్ అధికారులు నాగరాజు నాయుడు, శైలజ, సుబ్బరాయుడు, రామసుబ్బారెడ్డి, డా.వెంకటేశ్వర్లు, ఓబులమ్మ, ఎన్ఐసి డిఐఓ భారతి, తదితరులు పాల్గొన్నారు.

## మాదిరెడ్డిపల్లి చెరువుకు కృష్ణ జలాలు - మరికాసేపట్లో నీటి విడుదల!

### కళ్యాణదుర్గం నియోజకవర్గంలో రైతులకు శుభవార్త!



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని చాపిరి చెరువుకు శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో నీటిని విడుదల చేయగా, ఇప్పుడు పక్కనే ఉన్న మాదిరెడ్డిపల్లి చెరువుకు కూడా మరికాసేపట్లో నీరు విడుదల చేయనున్నారు. మాదిరెడ్డిపల్లి గ్రామస్తులు తమ చెరువుకు కూడా నీరు విడుదల చేయాలని విజ్ఞప్తి చేయగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఎస్ ఆర్ సి సిబ్బంది మాదిరెడ్డిపల్లి చెరువుకు కృష్ణా జలాలను తరలించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. మరికాసేపట్లో లాంఛనంగా నీటి విడుదల కార్యక్రమం జరగనుంది. చాపిరి చెరువుతో పాటు మాదిరెడ్డిపల్లి చెరువుకు కూడా నీరు రావడంతో ఆ ప్రాంత రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు కి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## మున్సిపాలిటీ ఎన్నికల కౌంటింగ్ కేంద్రంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలి

**- : అనంతపురం ఎస్.ఎస్.బి.ఎన్ డిగ్రీ కళాశాలలో మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని, స్ట్రాంగ్ రూమ్ ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, అసిస్టెంట్ కలెక్టర్ సుయాష్ కుమార్..**



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

మున్సిపాలిటీ ఎన్నికల కౌంటింగ్ కేంద్రంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ ఆదేశించారు. శనివారం అనంతపురం నగరంలోని ఎస్.ఎస్.బి.ఎన్ డిగ్రీ కళాశాలలో మున్సిపల్ ఎన్నికల మెటీరియల్ పంపిణీ, కౌంటింగ్ కేంద్రాన్ని, స్ట్రాంగ్ రూమ్ ని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, అసిస్టెంట్ కలెక్టర్ సుయాష్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ కౌంటింగ్ కేంద్రంలో టేబుల్స్ ఏర్పాటు, బ్యారికేడింగ్ ఏర్పాటు లాంటి అన్ని రకాల చర్యలను చేపట్టాలన్నారు. నిబంధనల ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. మెటీరియల్ పంపిణీ సమయంలో వర్షాలు పడితే ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేపట్టాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ఎన్ని టేబుల్స్ ఏర్పాటు చేస్తారు, ఎన్ని రౌండ్ల కౌంటింగ్ చేపడుతారు, రిసెప్షన్ ఏర్పాటు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ పలు సూచనలను జారీ చేశారు. లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి కరుణాకర్ రావు, నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంత్ రావు, రిటైర్డ్ ఎస్డీసి గోవిందరాజులు, ట్రాఫిక్ సిఐ వెంకటేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## 27న పోస్టల్ బ్యాలెట్ సదుపాయం

### -మున్సిపల్ ఎన్నికల అధికారి, కమిషనర్ మల్లికార్జున



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు మున్సిపల్ ఎన్నికల అధికారి, కమిషనర్ వి.మల్లికార్జున తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 27న హిందూపురం మున్సిపల్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించనున్నట్లు వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికల విధులకు నియమితులైన ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఈ ప్రత్యేక అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉన్నప్పటికీ ఓటు హక్కును కోల్పోకుండా ఉండేందుకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే సదుపాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించి ఎన్నికల సంఘం నిర్దేశించిన విధివిధానాలను అనుసరించి ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు.

## పుట్లూరులో పాత్రికేయులపై ఆంక్షలు ఎవరి ఆదేశాలతో? ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత లేదా?

ప్రజాభూమి,పుట్లూరు.

పుట్లూరు మండలంలో ఎంపీటీసీ నామినేషన్ల స్క్రూటినీ సందర్భంగా పాత్రికేయులను ఎంపీడీవో కార్యాలయ కాంపౌండ్‌లోకి అనుమతించకపోవడం, కనీసం హెల్ప్‌డెస్క్ ఉన్న కార్యాలయ పరిసరాల్లో కూడా ఉండకూడదంటూ ఆంక్షలు విధించడంపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. జిల్లాలో మరెక్కడా లేని నిబంధనలు పుట్లూరులోనే ఎందుకు? పాత్రికేయులు తమ విధులు నిర్వహించకుండా అడ్డుకోవడానికి కారణమేంటి? ఈ ఆంక్షలు ఆర్వో గారి ఆదేశాల మేరకే విధించారా? లేక పోలీసులే స్వయంగా నిర్ణయం తీసుకున్నారా. వివరణ కోరేందుకు ఫోన్ చేసినా సంబంధిత అధికారులు స్పందించకపోవడానికి కారణమేంటి? వర్షంలో నిలబడి ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన సమాచారం సేకరించాల్సిన పరిస్థితి కల్పించడం ప్రజాస్వామ్య వ్యవస్థలో సమర్థనీయమేనా? ఎన్నికల నిర్వహణలో భద్రతా నిబంధనలు అవసరమే. కానీ ఆ నిబంధనల పేరుతో పాత్రికేయుల విధులకుఆటంకం కలిగిస్తే, దానికి స్పష్టమైన కారణం ఉండాలి. నిబంధనలు ఉంటేఅవి ఎవరు జారీ చేశారు? వాటి వెనుక ఉన్న అధికారిక ఉత్తర్వులు ఏమిటి? ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత అధికారులపై లేదా? పాత్రికేయులను ఎందుకు దూరం పెడుతున్నారు? ఏ సమాచారాన్ని సేకరించకుండా అడ్డుకుంటున్నారు? అధికారుల మౌనం అనుమానాలకు తావిస్తోంది. ఆంక్షలపై సంబంధిత అధికారులు వెంటనే స్పష్టత ఇవ్వాలి. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం పాత్రికేయుల బాధ్యత... సమాధానం చెప్పడం అధికారుల బాధ్యత.

## వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపనకు విస్తృత ఏర్పాట్లు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని టీవీఎస్ షోరూం సర్కిల్‌లో మహర్షి వాల్మీకి కాంస్య విగ్రహ ప్రతిష్టాపనకు సంబంధించి శనివారం ఏర్పాట్లు చేపట్టారు. ఈ ఏర్పాట్లలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు శ్రీనివాసరావు, బాలాజీ, న్యాయవాది శివశంకర్, వాల్మీకి సంఘం అధ్యక్షులు వెంకటరమణతో పాటు పలువురు సంఘం నాయకులు పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను పరిశీలించారు. మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపనకు సంఘం నాయకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.

# ఆశీర్వదించండి.. అందరికీ అండగా ఉంటా..

### -వైఎస్సార్‌సీపీ చైర్‌పర్సన్ అభ్యర్థి షాజియా



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణ ప్రజలందరూ తనను తమ ఇంటి ఆడబిడ్డగా ఆదరించి, ఆశీర్వదించాలని, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో చైర్‌పర్సన్ అభ్యర్థిగా తనకు మద్దతు తెలిపితే కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తానని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చైర్‌పర్సన్ అభ్యర్థి షాజియా కోరారు. పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం పట్టణంలోని పలు వార్డుల్లో పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులతో కలిసి ఆమె విస్తృతంగా పర్యటించారు. గడపగడపకు వెళ్లి ప్రజలను పలకరిస్తూ, వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా షాజియా మాట్లాడుతూ, తాను అధికారం కోసం రాజకీయాల్లోకి రాలేదని, ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నానని తెలిపారు. హిందూపురం పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారు ప్రజలకు జవాబుదారీగా ఉండాలని, ప్రజల అవసరాలకు అనుగుణంగా పాలన సాగించాల్సిన బాధ్యత ఉంటుందని పేర్కొన్నారు. పట్టణంలో మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రాధాన్యత ఇస్తానని షాజియా వివరించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ, రహదారులు, వీధి దీపాలు వంటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వార్డుల్లో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరచడం, మురుగునీటి సమస్యలను పరిష్కరించడం, అవసరమైన ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టేలా కృషి చేయడం తన ప్రాధాన్యతల్లో ఉంటాయని తెలిపారు. పట్టణంలోని ప్రతి వార్డును సమానంగా అభివృద్ధి చేయాలన్నదే తన అభిమతమని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తానని, పేద, మధ్యతరగతి కుటుంబాల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి ప్రయత్నిస్తానని చెప్పారు. మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేదల సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. యువతకు ఉపాధి అవకాశాలు పెరగడానికి అవసరమైన చర్యలపై దృష్టి సారిస్తానని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా తన దృష్టికి తీసుకురావచ్చని, అందరికీ అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా పనిచేయాలన్నదే తన ఆశయమని అన్నారు. కులమతాలు, పార్టీలకు అతీతంగా పట్టణ ప్రజలందరినీ సమానంగా చూస్తానని షాజియా స్పష్టం చేశారు. ప్రజలు తనను తమ ఇంటి ఆడబిడ్డగా భావించి ఆశీర్వదించాలని కోరారు. ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపి గెలిపిస్తే ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఆయా వార్డుల వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నామినేషన్లు ఆమోదించి.. ఆ తర్వాత తిరస్కరించారు...

### -స్వతంత్ర అభ్యర్థి ఆవేదన -న్యాయం చేయాలని ఆర్డీఓకు వినతి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మున్సిపల్ ఎన్నికల్లో తన నామినేషన్లు ఆమోదించిన అనంతరం ఎలాంటి అధికారిక నోటీసులు ఇవ్వకుండా తిరస్కరించారని 24వ వార్డు పాండురంగనగర్ స్వతంత్ర అభ్యర్థి పి.కార్తీక్ ఆవేదన వ్యక్తం చేశారు. తనకు న్యాయం చేయడంతో పాటు ఎన్నికల గుర్తును కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం పెనుకొండ ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్తీక్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 18వ తేదీన హిందూపురం మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 12 గంటలకు ఒక నామినేషన్, మధ్యాహ్నం ఒంటి గంటకు మరో నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. 19వ తేదీన నామినేషన్ల పరిశీలనకు హాజరుకాగా, తన రెండు నామినేషన్లు విజయవంతంగా ఆమోదం పొందినట్లు పేర్కొన్నారు. అనంతరం ఈ నెల 21వ తేదీన తనకు ఏ ఎన్నికల గుర్తు కేటాయించారో తెలుసుకునేందుకు మున్సిపల్ కార్యాలయానికి వెళ్లినట్లు చెప్పారు. అక్కడ ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారి బి.ఎం. సౌజాను సంప్రదించగా, తన నామినేషన్ తిరస్కరించినట్లు తెలిపారని కార్తీక్ వెల్లడించారు. నామినేషన్ల పరిశీలనలో ఆమోదం పొందిన తన నామినేషన్‌ను ఎందుకు తిరస్కరించారని ప్రశ్నించగా, తనకు ప్రతిపాదకులుగా ఉన్నవారు నామినేషన్లను వెనక్కి తీసుకున్నారని సమాధానం ఇచ్చినట్లు వివరించారు. అయితే తాను నామినేషన్ ఉపసంహరించుకున్నట్లు ఎక్కడా సంతకం చేయలేదని, తనకు ఎలాంటి అధికారిక నోటీసులు కూడా అందలేదని కార్తీక్ పేర్కొన్నారు. ఈ విషయంపై ఇప్పటివరకు ఎన్నికల అధికారుల నుంచి స్పష్టమైన స్పందన రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు తన ఫిర్యాదును పరిశీలించి, నామినేషన్ విషయంలో జరిగిన పరిణామాలపై స్పష్టత ఇవ్వాలని, నిబంధనల ప్రకారం తనకు న్యాయం చేయాలని పెనుకొండ ఆర్డీఓను కోరినట్లు తెలిపారు.

# వార్డుల్లో మంజునాథ్‌కు ఘన స్వాగతం

### -హారతులతో మహిళల ఆత్మీయ అభిమానం -అభివృద్ధే అజెండాగా కూటమి ప్రచారం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతామని టీడీపీ కూటమి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి పురిడి మంజునాథ్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం పట్టణంలోని పలు వార్డుల్లో ఆయా వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులతో కలిసి ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వార్డుల్లోని మహిళలు మంజునాథ్‌కు హారతులు ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ప్రజలు చూపిన ఆదరణతో కూటమి శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. ప్రచారంలో భాగంగా మంజునాథ్ స్థానికులను కలుసుకుంటూ వారి సమస్యలను తెలుసుకున్నారు. పట్టణంలో మౌలిక సదుపాయాల మెరుగుదల, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తామని వివరించారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నాయకత్వంలో హిందూపురం అభివృద్ధికి కృషి చేస్తామని, ప్రతి వార్డును సమానంగా అభివృద్ధి చేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపి గెలిపించాలని మంజునాథ్ ప్రజలను కోరారు. తనతోపాటు వార్డుల్లో కూటమి పార్టీల తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు వెంకటేష్, మారుతి, పామిశెట్టి శేఖర్, అయిషా, జనసేన నాయకులు ఆకుల ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.



# పులివెందులలో టీడీపీ 'చెప్పాం.. చేస్తున్నాం' ప్రచార పోస్టర్ ఆవిష్కరణ

### కూటమి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి - మారెడ్డి లతా రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'చెప్పాం.. చేస్తున్నాం' ప్రచార కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పులివెందుల మాజీ జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి, పులివెందుల నియోజ కవర్గ పరిశీలకుడు సామకోటి ఆదినారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొని పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా మారెడ్డి లతా రెడ్డి మాట్లాడుతూ, ఎన్ని కలకు ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం తూచా తప్పకుండా అమలు చేస్తూ ముందుకు సాగుతోందని అన్నారు. 'చెప్పాం.. చేస్తున్నాం' అనే నినాదం కేవలం నినాదం మాత్రమే కాదని, అది కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం వేసే ప్రతి అడుగును ఈ పోస్టర్ ద్వారా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సుపరిపాలనలో భాగంగా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటికి, ప్రతి ఒక్కరికీ వివరించాల్సిన బాధ్యత కూటమి నాయకులు, కార్యకర్తలపై ఉందని సూచించారు. ప్రజా సంక్షేమమే, రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ఇచ్చిన హామీలను కార్యరూపంలోకి తీసుకువస్తూ ప్రజలకు మెరుగైన పాలన అందిస్తోందని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పులివెందుల పట్టణ టీడీపీ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాధవరం-1 హౌసింగ్ కాలనీలో అస్తవ్యస్తంగా రహదారులు..

### - పిచ్చిమొక్కలతో ఇబ్బందులు



ప్రజాభూమి, సిద్ధవటం: మండల పరిధిలోని మాధవరం-1 గ్రామం హౌసింగ్ కాలనీలో మౌలిక వసతులు లేక స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీలోని ప్రధా న రహదారులకు ఇరువైపులా పిచ్చి చెట్లు, కంప చెట్లు విపరీతంగా పెరిగి పోయి దారులు పూర్తిగా మూసుకు పోయాయి. కాలనీలో రోడ్లు కనుమ రుగై, కంప చెట్లు ముళ్ల మయంగా మారడంతో రాకపోకలకు ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రాత్రి వేళల్లో విషసర్పాలు, తేళ్లు, ఇతర విషపురుగులు సంచరిస్తున్నాయని, చీకటి పడితే ఇళ్ల నుంచి బయటకు రావడానికి భయమేస్తోందని నివాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ నరసయ్యను వివరణ కోరగా.. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమల్లో ఉందని, ఎన్నికల ప్రక్రియ ముగిసిన వెంటనే సిబ్బందిని ఏర్పాటు చేసి కంప చెట్లను పూర్తిగా తొలగిస్తామని తెలిపారు. ఎన్నికల కోడ్‌తో సంబంధం లేకుండా ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ సమస్యపై అధికారులు వెంటనే స్పందించి, జేసీబీలతో కంప చెట్లను తొలగించి తమను రక్షించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# పులివెందులలో కూటమి గెలుపు ఖాయం - ఓటర్ల ఆదరణ చూస్తే తెలుస్తోంది: మారెడ్డి లతా రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా చైర్మన్ అభ్యర్థి గీతా కుమారికి, కూటమి కౌన్సిలర్ అభ్యర్థులకు రెండు ఓట్లు సైకిల్ గుర్తుకు వేసి, వేయించి భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ జెడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. శనివారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో టీడీపీ



కౌన్సిలర్ అభ్యర్థులతో కలిసి ఆమె ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మారెడ్డి లతా రెడ్డి మాట్లాడుతూ, పులివెందులలో ఓటర్లు చూపి స్తున్న ఆప్యాయత, ఆదరణ చూస్తుంటే కూటమి అభ్యర్థుల విజయం కచ్చితంగా ఖాయమ ని ధీమా వ్యక్తం చేశారు. మున్సిపా లిటీలో నెలకొన్న సమస్యలన్నింటినీ బీటెక్ రవి ఆధ్వర్యంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గతంలో జెడ్పీటీసీ ఎన్నికల్లో గ్రామ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఎర్రబల్లి చెరువుకు నీళ్లు తెప్పించిన ఘనత బీటెక్ రవిదేనని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా కూటమి అభ్యర్థులు గెలిస్తే పులివెందులలో ఏ సమస్య లేకుండా అన్ని సమస్యలను పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. కాబట్టి ప్రజలందరూ తమ అమూల్యమైన రెండు ఓట్లను సైకిల్ గుర్తుపై వేసి, వేయించి అత్యధిక మెజార్టీతో చైర్మన్ అభ్యర్థి గీతా కుమారిని, కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కూటమి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ సీఎం జగన్‌కు వివాహ ఆహ్వాన పత్రిక అందజేసిన మాజీ చైర్మన్ వరప్రసాద్ దంపతులు

ప్రజాభూమి, పులివెందుల:

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని పులివెందుల మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, ఆయన సతీమణి వల్లెపు దేవి మర్యాదపూర్వకంగా కలిశారు. నవంబర్ 20న జరగనున్న తమ కుమార్తె జాహ్నవి, హర్షిత్ తేజ్ వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ, తాడేపల్లిలోని జగన్ నివాసంలో వివాహ పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా వివాహ వేడుకకు తప్పకుండా హాజరవుతానని జగన్ తెలిపినట్లు వరప్రసాద్ దంపతులు పేర్కొన్నారు.



# సంక్షేమ సారథి వైఎస్ జగన్ - ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించండి: వైఎస్ ప్రమీలమ్మ

### 13, 14 వార్డుల్లో ఇంటింటి ప్రచారం - కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన వైకాపా చైర్మన్ అభ్యర్థి



ప్రజాభూమి, పులివెందుల:

సంక్షేమ సారథి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని, మళ్లీ పులివెందుల అభివృద్ధి చెందాలంటే తమ అమూల్యమైన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి చైర్మన్ అభ్యర్థిగా తనను, కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని వైకాపా చైర్మన్ అభ్యర్థి వైఎస్ ప్రమీలమ్మ ఓటర్లను కోరారు. శనివారం పట్టణంలోని 13, 14 వార్డుల్లో వైఎస్ ప్రమీలమ్మ, వైఎస్ శిల్పారెడ్డిలు ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని విమర్శించారు. పులివెందుల పట్టణంలో వీధి దీపాల కొరత ఎక్కడ చూసినా ఉందన్నారు. వైకాపాకు మళ్లీ అవకాశం ఇస్తే పట్టణ అభివృద్ధిని ఇంకా చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు. టిడీపీ నాయకులు ఓట్లు వేయనీకుండా చేసేందుకు ప్రయత్నిస్తారని, ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి, వేయించి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యం ఖూనీ. కాపాడండి మహా ప్రభో



ప్రజా భూమి పోరుమామిళ్ల :

కలసపాడు మండలంలో ఎంపీటీసీ, జడ్పిటిసి ల నామినేషన్ల ప్రక్రియ అత్యంత దారుణంగా జరిపి, ప్రజాస్వామ్యాన్ని అధికారులు, ఖూనీ చేసి అదికార పక్ష నాయకులచేతిలో పెట్టినారు. గతమూడు రోజులుగా,జరిగిన నామినేషన్ల ప్రక్రియ ఏకపక్షంగా జరిగినది. నామినేషన్ల కేంద్ర పరిసరాలుపూర్తిగా, వందలాదిమంది తెలుగు దేశం పార్టి,కార్యకర్తలు, గూండాలు పూర్తిగా ఆక్రమించుకొన్నారని ఒద్దెపో గు బాలఓబులు వై యస్ ఆర్ సీ పీ ఎంపీటీసీ అభ్యర్థి తెల్లపాడు. కలసపాడు మండలం ,కడప జిల్లా.. వారికి రక్షణగా బారికెడ్లు ఏర్పాటుచేసి బారికెడ్లకు లోపల, పోలీసులు, అదికార పార్టీ రౌడీలు,బయట మాత్రం ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులను పెట్టినారు,మూడు రోజులుగా నామినేషన్లు వేయుటకు విశ్వ ప్రయత్నంచేసినా నామినేషన్లు వేయనీయలేదు. 23 తేదీన సాయంకాలం ప్రాణాలకు తెగించి నామినేషన్లు వేయుటకు మేము వెళ్లగా,అక్కడే మకాంవేసి ఉన్న పచ్చ మంద ఒక్క సారిగా వచ్చి రామాపురం ఎంపీటీసీ, అభ్యర్థి గా నామినేషన్ల వేయుటకు వచ్చిన మహిళల పై దాడిచేసి చేతిలో ఉన్న నామినేషన్ పత్రాలు చించివేసి వెనుకకు పంపించినారు. తంబళ్లపల్లె ఎంపిటిసి అభ్యర్థి మాదిగ సామాజిక వర్గానికి చెందిన మహిళల పై భయంకరమైన బీభత్సం సృష్టించి ,రక్తం పడే విధంగా తలలు పగలగొట్టి యుద్ధ వాతావరణం సృష్టించినారు. అధికారులు నామినేషన్ కేంద్రం తలుపులు మూసివేసి,పోలీసులు మమ్ములను తరిమి అక్కడ నుండి పంపించినారు అందువలన నామినేషన్లు వేయలేక పోయాము. కాబట్టి పై అదికారులు మాపై దయవుంచి,ఆ పరిసర ప్రాంతంలో ని ,రెవెన్యూ ఆఫీసు,గ్రామీణ బ్యాంక్, ఎంపీడీవో ,ఆఫీసుల దగ్గర బయట ఉన్న సి. సీ .కెమెరాల రికార్డులూ (ఫుటేజి) మూడురోజులవి, పరిశీలించి,కలసపాడు మండలంలో మరలా నామినేషన్లు వేసే అవకాశం మాకు కల్పించి, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించి, మాకు న్యాయం చేయాలని వేడుకొనుచున్నామని తెలిపారు.

# కృష్ణా బోర్డు కార్యాలయాన్ని ఏపీకి తరలించాలి

### - శ్రీశైలం రిజర్వాయర్ సమీపంలో ఏర్పాటు చేయాలి
### - ఏపీసీసీ మీడియా చైర్మన్ డా. ఎన్. తులసి రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె

కృష్ణా నదీ యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని వెంటనే ఆంధ్రప్రదేశ్‌కు తరలించాలని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి కోరారు. సోమవారం జరగనున్న బోర్డు సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకుని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 85 ప్రకారం రాష్ట్ర విభజన జరిగిన 60 రోజుల్లోగా కృష్ణా బోర్డు కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ, 12 ఏళ్లు దాటినా ఇప్పటికీ హైదరాబాద్‌లోనే కొనసాగుతోందని తులసి రెడ్డి పేర్కొన్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం, రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీల వైఫల్యం కనిపిస్తున్నాయని విమర్శించారు. బోర్డు కార్యాలయాన్ని విశాఖపట్నం, విజయవాడ లేదా అమరావతిలో కాకుండా శ్రీశైలం పట్టణంలో లేదా కర్నూలు, నంద్యాల పట్టణాల్లో ఏర్పాటు చేయాలని సూచించారు. తెలుగు గంగ, గాలేరు-నగరి, హంద్రీ-నీవా, వెలిగొండ, కల్వకుర్తి, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టులు శ్రీశైలం రిజర్వాయర్‌పై ఆధారపడి ఉన్నందున, వాటి నిరంతర పర్యవేక్షణకు బోర్డు కార్యాలయాన్ని శ్రీశైలం రిజర్వాయర్ సమీపంలో ఏర్పాటు చేయడం సమంజసమని డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి పేర్కొన్నారు.

# డిగ్రీ అడ్మిషన్ల ఆఖరి విడత రిజిస్ట్రేషన్ ప్రారంభం

### - ఈ నెల 26 వరకు అవకాశం
### - ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ



ప్రజాభూమి, వేంపల్లె

2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి డిగ్రీ ఫేజ్ (ఆఖరి విడత) ప్రవేశాల రిజిస్ట్రేషన్ ప్రారంభమైనట్లు స్థానిక పట్టణంలోని వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా కమిషనరేట్ విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 24 నుంచి 26వ తేదీ వరకు విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఇప్పటివరకు డిగ్రీలో ప్రవేశం పొందని విద్యార్థులు ఈ చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. రిజిస్ట్రేషన్ కోసం కళాశాలను సంప్రదించాలని కోరారు. విద్యార్థుల సౌకర్యార్థం ఆదివారం కూడా అడ్మిషన్ల కోసం కళాశాల పనిచేస్తుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 9491947599, 9492411181 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

# మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో స్థానిక సెలవులు..!

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి

ప్రజాభూమి ప్రతినిధి,కడప : వైఎస్సార్ కడప జిల్లాలో సాధారణ పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలోజిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి సెలవులు ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సవరించిన ఎన్నికల ప్రకటన మేరకు నవంబరు 1న కడప నగరపాలక సంస్థ, జిల్లాలోని పురపాలక సంఘాలు, నగర పంచాయతీల పరిధిలో పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు, అలాగే పోలింగ్, ఓట్ల లెక్కింపు కేంద్రాల నిర్వహణకు వీలుగా సెలవులు ప్రకటించారు.

సెలవుల వివరాలు : అక్టోబరు 31 (శనివారం): పోలింగ్ కేంద్రాలుగా వినియోగించే ప్రభుత్వ భవనాలు, విద్యాసంస్థలు, ఇతర భవనాలకు స్థానిక సెలవు ప్రకటించారు.

నవంబరు 1 (ఆదివారం): పోలింగ్ జరిగే ప్రాంతాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ఇతర ప్రభుత్వ సంస్థలు, ప్రైవేటు, వాణిజ్య సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు స్థానిక సెలవు ప్రకటించారు. ప్రైవేటు సంస్థల ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవు వర్తిస్తుంది. నవంబరు 3 (మంగళవారం): ఓట్ల లెక్కింపు కేంద్రాలుగా వినియోగించే ప్రభుత్వ భవనాలు, విద్యాసంస్థలు, ఇతర భవనాలకు స్థానిక సెలవు ప్రకటించారు. సెలవుల అమలుకు సంబంధించి జిల్లాలోని అన్ని శాఖల అధిపతులు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ ఉత్తర్వులను సంబంధిత జిల్లా అధికారులకు పంపించడంతోపాటు, ఎన్నికల సెలవుల వివరాలను ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని సమాచార శాఖ అధికారులు స్పష్టం చేశారు.

# మైదుకూరు మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్‌లో మార్పులు

### నేడు నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ..
### మధ్యాహ్నం 3 గంటల తర్వాత తుది జాబితా ప్రకటన

ప్రజాభూమి ప్రతినిధి,మైదుకూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు మైదుకూరు పురపాలక సంఘం రెండో సాధారణ ఎన్నికలకు సంబంధించి సవరించిన ఎన్నికల షెడ్యూల్‌ను మున్సిపల్ అధికారులు వెల్లడించారు. ఇప్పటికే 2026 అక్టోబర్ 16 నుంచి 18 వరకు, అలాగే అక్టోబర్ 23, 24 తేదీల్లో నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులకు సంబంధించి అక్టోబర్ 25వ తేదీ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియ నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటల తర్వాత ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సవరించిన షెడ్యూల్ ప్రకారం మైదుకూరు పురపాలక సంఘానికి నవంబర్ 1, 2026న పోలింగ్, నవంబర్ 3, 2026న ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఈ ఎన్నికల షెడ్యూల్ మార్పులను అభ్యర్థులు గమనించి, సంబంధిత ఎన్నికల ప్రక్రియకు నిర్ణీత సమయాల్లో హాజరుకావాలని సూచించారు

# గుర్తుతెలియని వ్యక్తి మృతి



ప్రజాభూమి, పులివెందుల:

పులివెందుల పట్టణంలోని కడప రోడ్డులో ఉన్న పాత పగలగొట్టిన బస్ స్టాండ్ సమీపంలోని బస్సు స్టాప్‌లో శనివారం ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, బస్ స్టాప్‌లో ఒక వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని గమనించారు. వెంటనే అతని ముఖంపై నీళ్లు చల్లి లేపేందుకు ప్రయత్నించారు. అయితే ఎంతసేపటికీ స్పందించకపోవడంతో అనుమానం వచ్చి వెంటనే పోలీసులకు సమాచా రం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే పులివెందుల పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అప్పటికే వ్యక్తి మృతి చెందినట్లు నిర్ధారించారు. అనంతరం మృతదేహాన్ని పంచనామా నిమిత్తం పులివెందుల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి వివరాలు ఇంకా తెలియరాలేదు. ఈ వ్యక్తి ఆచూకీ తెలిసిన వారు, బంధువులు ఎవరైనా ఉంటే వెంటనే పులివెందుల పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# పులివెందుల విద్యార్థుల ఘనత - జాతీయ హ్యాండ్‌బాల్ పోటీలకు ఇద్దరు ఎంపిక

### నల్లపురెడ్డిపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభకు జాతీయ వేదిక
### - ఉమరియాలో అండర్-14 ఛాంపియన్‌షిప్




ప్రజాభూమి, పులివెందుల:

వైఎస్ఆర్ జిల్లా పులివెందుల మండలం నల్లపురెడ్డిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో సత్తా చాటారు. పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులు జాతీయ స్థాయి అండర్-14 హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 10 నుండి 12వ తేదీ వరకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన అంతర్ జిల్లా బాలుర హ్యాండ్‌బాల్ పోటీలలో వైఎస్ఆర్ జిల్లా అండర్-14 బాయ్స్ జట్టు అద్భుత ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయిలో సిల్వర్ మెడల్ సాధించింది. ఈ జట్టులో కీలకంగా ఆడుతూ మంచి ప్రతిభ కనపరిచిన నల్లపురెడ్డిపల్లె పాఠశాలకు చెందిన బి. విజయ్ కుల్లాయప్ప నాయక్, జై వేదాద్రి నాయక్‌లు జాతీయ జట్టుకు ఎంపికయ్యారు. ఈ జాతీయ స్థాయి అండర్-14 బాలుర హ్యాండ్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఉమరియాలో ఈ నెల 27 నుండి 31 వరకు జరగనున్నాయి. వీరిలో బి. విజయ్ కుల్లాయప్ప నాయక్ 9వ తరగతి, జై వేదాద్రి నాయక్ 8వ తరగతి చదువుతున్నారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవిచంద్రారెడ్డి, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు. గ్రామీణ ప్రాంత పాఠశాల నుండి జాతీయ స్థాయికి ఎంపిక కావడం పాఠశాలకే గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు.

# సిద్దవటంలో 32 ఎంపీటీసీ నామినేషన్లు ఆమోదం



ప్రజాభూమి, సిద్దవటం: సిద్దవటం మండలంలో ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి దాఖలైన నామినేషన్ల పరిశీలన ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం నిర్వహించిన పరిశీలనలో అభ్యర్థులు సమర్పించిన పత్రాలను నిబంధనల ప్రకారం పరిశీలించిన అధికారులు.. మొత్తం 32 నామినేషన్లను ఆమోదించినట్లు రిటర్నింగ్ అధికారి ఎన్. కృష్ణయ్య తెలిపారు. 11 ఎంపీటీసీ స్థానాలకు గాను 32 నామినేషన్లు వేయగా అన్ని నామినేషన్లు ఆమోదం పొందడంతో అభ్యర్థుల ఉపసంహరణపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. పరిశీలన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఒంటిమిట్ట సీఐ వెంకటేశ్వర్లు, సిద్దవటం ఎస్సై హారిక ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్వోలు ఫణి రాజకుమారి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

ఆదివారం 25 అక్టోబరు 2026


## తిరస్కరించబడిన ఎంపీటీసీ నామినేషన్లపై అప్పీల్ చేసుకునేందుకు అవకాశం: తిరుపతి ఆర్డీవో రామ్మోహన్..!



ప్రజాభూమి ప్రతినిధి,తిరుపతి,( చంద్రగిరి)

తిరుపతి రెవెన్యూ డివిజన్ పరిధిలో దాఖలు చేసిన ఎంపిటిసి నామినేషన్లలో పరిశీలన సందర్భంగా తిరస్కరింపబడిన నామినేషన్ల పై అభ్యర్థులు అప్పీలుకు అవకాశం ఉందని తిరుపతి ఆర్ డి ఓ రామ్మోహన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి రెవెన్యూ డివిజన్ పరిధిలోని నగరి నియోజకవర్గంలోని పుత్తూరు, వడమాలపేట మండలాలు, చంద్రగిరి నియోజకవర్గంలోని తిరుపతి రూరల్, చంద్రగిరి, రామచంద్రపురం, పాకాల, చిన్నగొట్టిగల్లు, యర్రావారిపాలెం మండలాలు, రైల్వేకోడూరు నియోజకవర్గంలోని కోడూరు, ఓబులవారిపల్లి, పుల్లంపేట, పెనగలూరు, చిట్వేలి మండలాలకు సంబంధించి, 24.10.2026న రిటర్నింగ్ అధికారి పరిశీలనలో తిరస్కరించబడిన ఎంపీటీసీ నామినేషన్లపై అభ్యంతరాలు ఉన్న అభ్యర్థులు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. అప్పీల్ చేయదలచిన అభ్యర్థులు 25.10.2026 సాయంత్రం 5.00 గంటలలోపు ఎయిర్ బైపాస్ రోడ్, తిరుపతిలోని రెవెన్యూ డివిజనల్ అధికారి, తిరుపతి వారి కార్యాలయంలో అప్పీలేట్ అధికారి అయిన రెవెన్యూ డివిజనల్ అధికారికి అప్పీల్ దాఖలు చేసుకోవాలని సూచించారు. దాఖలైన అప్పీళ్లపై 26.10.2026న ఉదయం 8.00 గంటల నుంచి అదే కార్యాలయంలో విచారణ నిర్వహించబడుతుందన్నారు. కావున అప్పీల్ చేసిన అభ్యర్థులు సంబంధిత ఆధార పత్రాలతో నిర్దేశించిన సమయానికి రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం, తిరుపతిలో హాజరుకావాలన్నారు. నామినేషన్ తిరస్కరించబడిన అభ్యర్థులు తమతో పాటు మరొకరిని మాత్రమే తీసుకురావచ్చని తెలియజేశారు.

## అంకురార్పణతో ప్రారంభమైన తొండవాడ రుద్రపాదాల ముక్కోటి ఉత్సవాలు..!

### శ్రీ అగస్త్యేశ్వర స్వామి వారికి అన్నాభిషేకం..

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:



తొండవాడలోని ముక్కోటి క్షేత్రంలో రుద్రపాదాల ముక్కోటి ఉత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ధర్మకర్త మొగిలి ఇందుమౌళి రెడ్డి ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించనున్న ఈ ఉత్సవాలకు అంకురార్పణతో శ్రీకారం చుట్టారు. ఉత్సవాల ప్రారంభ సూచికగా శనివారం ఉదయం మంగళవాయిద్యాలు, వేదమంత్రోచ్చారణల మధ్య అంకురార్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం శ్రీ



మహాగణపతి హోమం నిర్వహించి, శ్రీ సిద్ధి బుద్ధి సమేత శ్రీ వినాయక స్వామివారి ఉత్సవమూర్తులను ఊరేగించారు. అనంతరం శ్రీ అగస్త్యేశ్వర స్వామివారికి విశేషంగా అన్నాభిషేకం, శ్రీ ఆనంద వల్లి అమ్మవారికి సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. స్వామి వార్లను దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పలువురు శివ భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఊరేగింపు నిర్వహించారు. రుద్రపాదాల ముక్కోటి ఉత్సవాలను పురస్కరించుకుని వివిధ ఆధ్యాత్మిక, ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో హరికథ,సంగీత కార్యక్రమాలు నిర్వహించారు. దుబాయ్‌కు చెందిన కౌశిక్ శ్రీపతి పండితారాధ్యులు, కార్తీక్ శ్రీపతి పండితారాధ్యులు లలిత సంగీత కార్యక్రమంతో భక్తులను అలరించారు. శ్రీ విభీషణ శర్మ శ్రీ అగస్త్యేశ్వర స్వామివారి వైభవంపై ధార్మికోపన్యాసం చేశారు. మూడు రోజులపాటుజరిగే ఈ ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త మొగిలి ఇందుమౌళి రెడ్డి మాట్లాడుతూభక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## జిల్లాలోని 27 జెడ్పీటీసీ స్థానాలకు మొత్తం 181 నామినేషన్లు.

### 370 ఎంపిటిసి స్థానాలకు మొత్తం 2,191 నామినేషన్లు

### ప్రారంభమైన నామినేషన్ల స్క్రూటినీ

### జిల్లాపరిషత్ కార్యాలయంలో ఆర్వో ఆధ్వర్యంలో జెడ్పీటీసీ నామినేషన్ల పరిశీలన

### మండల కేంద్రాల్లో ఎంపిటిసి నామినేషన్లను పరిశీలిస్తున్న అధికారులు.

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:27జడ్పిటిసి స్థానాలకు ఎన్నికల నామినేషన్ ఈనెల21 తేదీ నుంచి 23వ తేదీ వరకు నిర్వహించిన నామినేషన్ ప్రక్రియ పూర్తయింది. జడ్పీ కార్యాలయం సమావేశం మందిరంలో ఉదయం 8 గంటలకు నామినేషన్ల పరిశీలన కార్యక్రమం నిర్వహించుచున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్, సుమిత్ కుమార్, జాయింట్ కలెక్టర్, ఆదర్శ రాజేంద్రన్, అసిస్టెంట్ కలెక్టర్, వెంకటేష్, డిఆర్ఓ కే మోహన్ కుమార్, జెడ్పి సీఈవో రవి కుమార్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు. గట్టి భద్రత చర్యల మధ్య కార్యక్రమం నిర్వహించుచున్నారు.

## 69 నామినేషన్లు చెల్లుబాటు

### -వైఎస్సార్‌సీపీ 33.. టీడీపీ 29

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మండలంలో ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి 69 నామినేషన్లు చెల్లుబాటైనట్లు మండల ఎన్నికల అధికారి శివానంద నాయక్ తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల సంఘం నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం నామినేషన్ల పరిశీలన ప్రక్రియను నిర్వహించారు. పరిశీలన అనంతరం పార్టీల వారీగా చెల్లుబాటైన నామినేషన్ల వివరాలను వెల్లడించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున అత్యధికంగా 33 నామినేషన్లు చెల్లుబాటు కాగా, తెలుగుదేశం పార్టీ నుంచి 29, జనసేన పార్టీ నుంచి నాలుగు, స్వతంత్ర అభ్యర్థుల నుంచి మూడు నామినేషన్లు చెల్లుబాటయ్యాయి. మొత్తం 69 నామినేషన్లు ఆమోదం పొందడంతో మండలంలో ఎంపీటీసీ ఎన్నికల పోటీపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ఆయా పార్టీల అభ్యర్థులు తమ స్థానాలను నిలబెట్టుకునేందుకు ఎన్నికల ప్రచారానికి సిద్ధమవుతున్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఎంపీడీవో దామోదరమ్మతో పాటు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో...కౌన్సిలర్

- స్వతంత్ర అభ్యర్థి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం..!
- 3వ వార్డులో "గ్యాస్ సిలిండర్" గుర్తుకు మీ ఓటు వేయాలని ఎన్నిక ఎన్నికల ప్రచారం.
- మున్సిపల్ కౌన్సిలర్ స్వతంత్ర అభ్యర్థిగా గెలిపించాలని కోరిన శ్రీనివాస్ జెమిని.
- గెలుపు బాటలో కౌన్సిలర్ గా స్వతంత్ర అభ్యర్థి శ్రీనివాస్ జెమిని.
- యన్.ఎస్.ఆర్ కాలనీ,భరత్ నగర్ లో ఎన్నికల ప్రచారంలో శ్రీనివాస్ జెమిని.

ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట.



నాయుడుపేట మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్.ఎస్.ఆర్ కాలనీ,భరత్ నగర్,3వ వార్డులో ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలతో స్థానికుడు ఎన్.శ్రీనివాస్ జెమిని మమేకమవుతూ కలిసి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ముందుగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఎన్నికల ప్రచార పాంప్లెట్లను వెంకటేశ్వర స్వామివారి పాదాల వద్ద ఉంచి,ఆ ఏడుకొండలవాడు ఆశీస్సులు తీసుకున్న అనంతరం 3వ వార్డులో ప్రచారానికి శ్రీకారం చుట్టారు. శనివారం ఈ సందర్భంగా వార్డు స్థానిక ప్రజలతో కలిసి ప్రతి ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుసుకుంటూ ప్రచారం నిర్వహించారు. 3వ వార్డు కౌన్సిలర్ స్వతంత్ర అభ్యర్థిగా నక్కిన బోయిన శ్రీనివాసులు (జెమిని )పోటీ చేసి ఉన్నారని "గ్యాస్ సిలిండర్" గుర్తుపై మీ అమూల్యమైన ఓటును వేసి అఖండ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని స్థానిక ప్రజలను,ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ప్రజా ఓటర్లతో మాట్లాడుతూ స్థానికంగా మూడో వార్డులో కౌన్సిలర్ గా పోటీ చేసి ఉన్నానని "గ్యాస్ సిలిండర్" పై ఓటు వేసి నన్ను గెలిపిస్తే మన వార్డులో మెరుగైన పారిశుద్యం, త్రాగునీరు, ప్రజా సమస్యలపై నిరంతరం పర్యవేక్షణ చేపడతానని ఓటర్లకు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో పునబాక శ్రావణ్ కుమార్, మావూడూరు బాలాజీ, పునవాక కళ్యాణ్,చేవూరు బన్ను,పునబాక కళ్యాణ్, కంటేపల్లి వెంకటేష్,అంజూరు శ్రీను,జడ వీరస్వామి,అంజూరు తనూజ్,గణేష్, కె.రవణయ్యా మద్దాలి శ్రీనివాసులు, కాలనీవాసి మహిళలు కరవల్ల మాబ్జాన్,జ్యోతి,పార్వతమ్మ, పారిచర్ల సుప్రియ,మద్దాలి పల్లవి,అంజూరు లత, అరుణమ్మ, వెంకటరత్నం,రేణుక, చెంచులక్ష్మి, జయమ్మ,మైధిలి, సౌమ్య,శ్రీవల్లి, తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు జిల్లాలో 27 జడ్పీటీసీ స్థానాలకు 174 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు

### పార్టీల వారీగా చెల్లుబాటైన అభ్యర్థుల వివరాలు ప్రకటించిన ఎన్నికల అధికారులు

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:

చిత్తూరు జిల్లాలో జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల పరిశీలన అనంతరం చెల్లుబాటైన అభ్యర్థుల వివరాలను ఎన్నికల అధికారులు ప్రకటించారు. 2026 అక్టోబర్ 24వ తేదీన జారీ చేసిన అధికారిక నివేదిక ప్రకారం, జిల్లాలో ఎన్నికలు జరగనున్న 27 జడ్పీటీసీ స్థానాలకు వివిధ రాజకీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు కలిపి మొత్తం 174 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటయ్యాయి.

రాజకీయ పార్టీల వారీగా చెల్లుబాటైన నామినేషన్లు:

- ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) -- 0
- బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) -- 7
- భారతీయ జనతా పార్టీ (బీజేపీ) -- 1
- సీపీఐ (ఎం) -- 0
- భారత జాతీయ కాంగ్రెస్ (ఐఎన్‌సీ) -- 14
- జనసేన పార్టీ (జేఎస్పీ) -- 15
- తెలుగుదేశం పార్టీ (టీడీపీ) -- 72
- వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్సార్‌సీపీ) -- 57
- ఇతర పార్టీలు (ఓథర్స్) -- 2
- స్వతంత్ర అభ్యర్థులు -- 6

మొత్తం చెల్లుబాటైన నామినేషన్లు: 174

నివేదిక ప్రకారం, తెలుగుదేశం పార్టీ తరఫున అత్యధికంగా 72 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు కాగా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున 57, జనసేన పార్టీ తరఫున 15, కాంగ్రెస్ పార్టీ తరఫున 14 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటయ్యాయి. స్వతంత్ర అభ్యర్థులుగా ఆరుగురు, బీఎస్పీ తరఫున ఏడుగురు, బీజేపీ తరఫున ఒకరు, ఇతర పార్టీ తరఫున ఇద్దరు అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటయ్యాయి.

జిల్లాలోని 27 జడ్పీటీసీ స్థానాలకు సంబంధించి ఈ వివరాలను చిత్తూరు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి మరియు అదనపు జిల్లా ఎన్నికల అధికారి జారీ చేసిన ప్రొఫార్మా (బి) నివేదికలో పొందుపరిచారు.

## రేణిగుంట మండలంలో ఎంపీటీసీ నామినేషన్ల పరిశీలన పూర్తి: 50 ఆమోదం,88 తిరస్కరణ

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.




రేణిగుంట మండల పరిధిలోని 21 ఎంపీటీసీ స్థానాలకుసంబంధించిదాఖలైన నామినేషన్ల పరిశీలన ప్రక్రియ పూర్తయింది. మండల ఎన్నికల అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం మొత్తం 138నామినేషన్లు దాఖలుకాగా,అందులో 50 నామినేషన్లు సక్రమంగా ఉండి ఆమోదంపొందగా, 88 నామినేషన్లు వివిధకారణాలతోతిరస్కరణకు గురయ్యాయి. 26డబుల్ సెట్ల నామినేషన్లు ఉన్నాయి.

**పార్టీల వారీగా ఆమోదం మరియు తిరస్కరణ వివరాలు:**

తెలుగుదేశం పార్టీ 32 నామినేషన్లు ఆమోదం పొందగా, 30 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 10 నామినేషన్లు ఆమోదం పొందగా, 39 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. భారతీయ జనతా పార్టీ 5 నామినేషన్లు ఆమోదం పొందగా, 3 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. జనసేన పార్టీ 3 నామినేషన్లు ఆమోదం పొందగా, 3 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. సీపీఐ (ఎం) ఈపార్టీ నుంచి దాఖలైన 8 నామినేషన్లు కూడా తిరస్కరణకు గురయ్యాయి. **ఇండిపెండెంట్లు (స్వతంత్రులు):** దాఖలైన 5 స్వతంత్ర నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. ఇతర పార్టీలు: ఆమ్ ఆద్మీ పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ , సీపీఐ కాంగ్రెస్ పార్టీల నుంచి ఎటువంటి నామినేషన్లు ఆమోదం పొందలేదు. మొత్తంగా పరిశీలన అనంతరం 50 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు అయ్యాయని అధికారులు నివేదికలో పేర్కొన్నారు.

## శనివారం ముగిసిన స్క్రూట్నీ

ప్రజాభూమి, పుట్టూరు. పుట్లూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు శనివారం స్క్రూట్ ని కార్యక్రమం ముగిసినది. స్క్రూట్ నీ నందు అరకటి వేముల గ్రామంలో తెలుగుదేశం నుండి ఇద్దరు, వైయస్సార్ కాంగ్రెస్ నుండి ఇద్దరు, కంది కాపుల నుండి తెలుగుదేశం నుండి ఇద్దరు, సూర్య పల్లి నుండి జనసేనకి చెందిన ఒకరు , వైయస్ఆర్సీపీకి చెందిన ఇద్దరు, చింతకుంట నుండి కాంగ్రెస్ కు ఒకరు, తక్కల్లపల్లి నుండి తెలుగుదేశంనకు ఒకరు, గోపరాజు పల్లి నుండి తెలుగుదేశం నుంచి ఒకరు, వైయస్సార్సీపీకి ఒకరు, పి చింతలపల్లి నుండి వైఎస్ఆర్సిపి ఒకరు, శనగల గూడూరు నుండి ఒకరు జనసేన, ఇద్దరు తెలుగుదేశం, ఒకరు వైఎస్ఆర్సిపికి, గాండ్లపాడు నుండి వైయస్సార్సీపీకి ఒకరు, పుట్లూరు నుండి ఒకరు తెలుగుదేశం, ముగ్గురు వైయస్సార్సీపి, కడవకల్లు నుండి ఇద్దరు తెలుగుదేశం, ముగ్గురు వైఎస్ఆర్సిపికి, చర్లపల్లి నుండి ఒకరు తెలుగుదేశం, ఓబులాపురం నుండి ఇద్దరు వైఎస్ఆర్సిపి కి, గరుగు చింతలపల్లి నుండి ఒకరు తెలుగుదేశం, ఇద్దరు వైఎస్ఆర్సిపి, చాల వేముల నుండి ఇద్దరు తెలుగుదేశం, మడ్డిపల్లి నుండి ఇద్దరు వైఎస్ఆర్సిపి ,ఒకరు జనసేన, జంగం రెడ్డిపేట నుండి ఒకరు తెలుగుదేశం, కుమ్మనమల నుండి ఒకరు తెలుగుదేశం, ఇద్దరు వైఎస్ఆర్సిపి, మడుగు పల్లి నుండి ఇద్దరు తెలుగుదేశం, ఒకరు వైఎస్ఆర్సిపి, ఎల్లుట్ల నుండి బిజెపికి ఒకరు నామినేషన్ వేయడం జరిగినది. స్క్రూట్ని నందు నామినేషన్ను పరిశీలించగా వీరందరివి ఆమోదించినట్లు ఆర్వో తెలిపారు.

## పాకాల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో హెల్త్ క్యాంప్..!

ప్రజాభూమి ప్రతినిధి,

పాకాల:( చంద్రగిరి)




తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలం,పాకాల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శనివారం అపోలో నర్సింగ్ కాలేజీ చిత్తూరు వారి సహకారంతో కళాశాల ప్రిన్సిపాల్ పి.రెడ్డి రామరాజు ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగినది. హెల్త్ క్యాంపు నందు విద్యార్థినులు అందరికీ ఆరోగ్య పరీక్షలు,కంటి పరీక్షలు వ్యక్తిగత ఆరోగ్య శుభ్రతపై సూచనలు సలహాలు,నెలసరి పరిశుభ్రత,బేసిక్ లైఫ్ సపోర్ట్,సిపిఆర్ అవేర్నెస్ ప్రోగ్రాంపై అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారి ఎం.రెడ్డి ప్రతాప్,అపోలో డాక్టర్స్ డాక్టర్ పృథ్వీ , డాక్టర్ గీతాంజలి,కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప రాష్ట్రపతి తిరుమల పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు.

ప్రజాభూమి ప్రతినిధి

రేణిగుంట.



ఎయిర్‌పోర్ట్, తిరుచానూరు, తిరుమలలో ముందస్తు ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ. ఈ నెల 26, 27 తేదీల్లో గౌరవ ఉప రాష్ట్రపతి తిరుమల పర్యటన నేపథ్యంలో జిల్లా అధికారులు ముందస్తు ఏర్పాట్లపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా రేణిగుంట విమానాశ్రయం, తిరుచానూరు, తిరుమలలో చేపడుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు శనివారం తనిఖీ నిర్వహించారు. ఉప రాష్ట్రపతి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, ఇతర అవసరమైన ఏర్పాట్లను పరిశీలించారు. పర్యటన సజావుగా జరిగేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ తనిఖీల్లో సంబంధిత అధికారులు, ఇతర శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

## తిరస్కరించబడిన ఎంపీటీసీ నామినేషన్లపై అప్పీళ్లకు నేడే అవకాశం- కుప్పం ఆర్డీఓ



ప్రజాభూమి ప్రతినిధి,కుప్పం:

కుప్పం రెవెన్యూ డివిజన్ పరిధిలోని కుప్పం, శాంతిపురం, రామకుప్పం మరియు గుడిపల్లె మండలాల్లో జరగనున్న ఎంపీటీసీ సభ్యుల ఎన్నికల నామినేషన్ల పరిశీలనలో తిరస్కరణకు గురైన అభ్యర్థులు అప్పీల్ చేసుకోవడానికి 25.10.2026 (ఆదివారం) ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు కుప్పంలోని ఆర్డీఓ కార్యాలయంలో తమ అప్పీల్ దరఖాస్తులను సమర్పించాల్సి ఉంటుంది. అవకాశం కల్పించినట్లు కుప్పం రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) ఒక ప్రకటనలో తెలిపారు. నిర్ణీత గడువు ముగిసిన తర్వాత వచ్చే ఎటువంటి అప్పీళ్లను పరిగణలోకి తిసుకోనబడదు, కావున సంబంధిత అభ్యర్థులు ఈ సమయాన్ని గమనించి తగిన ఆధారాలతో సకాలంలో అప్పీళ్లను దాఖలు చేయవచ్చు అని ఆర్డీఓ స్పష్టం చేశారు

## జెడ్పీటీసీ నామినేషన్ల తిరస్కరణపై అప్పీళ్లకు అవకాశం

### -జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు: స్థానిక సంస్థల ఎన్నికలు--2026లో భాగంగా జెడ్పీటీసీ నామినేషన్ల పరిశీలనలో తిరస్కరించబడిన నామినేషన్లపై అభ్యంతరాలు ఉన్న వివిధ రాజకీయ పార్టీల, మరియు ఇండిపెండెంట్ అభ్యర్థులు అప్పీల్ చేసుకునేందుకు అవకాశం కల్పించినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జెడ్పీటీసీ నామినేషన్లకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీల తిరస్కరించబడిన నామినేషన్లపై అప్పీళ్లను చిత్తూరు జెడ్పీ కార్యాలయంలో జిల్లా ఎన్నికల అధికారి వారికి దాఖలు చేసుకోవాలని పై ప్రకటనలో తెలిపారు. అప్పీళ్లను అక్టోబర్ 25వ తేదీన(ఆదివారం) ఉదయం 9.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు చిత్తూరు జెడ్పీ కార్యాలయంలో దాఖలు చేసుకోవచ్చని తెలిపారు.

## వాల్మీకి జయంతి వేడుకలను విజయవంతం చేయండి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



వాల్మీకి మహర్షి జ యంతి వేడుకలను ఈ నెల 26వ తేదీన వాల్మీకి సేవా సంఘం ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్నట్లు సంఘ అధ్యక్షులు వెంకటరమణ తెలిపారు. ఇందులో భాగంగా ఆదివారం వాల్మీకి దేవాలయంలో పార్వతి అమ్మవారికి సామూహిక కుంకుమార్చన, అమ్మవారి మూల మంత్ర పఠనం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదే విధంగా 26వ తేదీన వాల్మీకి జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని చిన్న మార్కెట్ కూడలి నుండి వాల్మీకి దేవాలయం వరకు జ్యోతుల ఉత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. అధిక సంఖ్యలో వాల్మీకులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 9
ఆదివారం 25 అక్టోబరు 2026

# సత్యవేడు మండలంలో ప్రారంభమైన ఎంపీటీసీ నామినేషన్ల పరిశీలన

## 15 ఎంపీటీసీ స్థానాలకు దాఖలైన 145 నామినేషన్ల పరిశీలన.. పోలీసుల పటిష్ట బందోబస్తు

ప్రజా భూమి ప్రతినిధి -- సత్యవేడు:
తిరుపతి జిల్లా సత్యవేడు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల పరిశీలన ప్రక్రియ ప్రారంభమైంది. శుక్రవారంతో నామినేషన్ల దాఖలు గడువు ముగియడంతో, ఎన్నికల అధికారులు శనివారం ఉదయం 8 గంటల నుంచి నామినేషన్ పత్రాల పరిశీలన చేపట్టారు. సత్యవేడు మండలంలోని 15 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి దాఖలైన మొత్తం 145 నామినేషన్లను ఎన్నికల అధికారులు పరిశీలించనున్నారు. సంబంధిత ఎన్నికల అధికారి విజయ్ భరత్, సహాయ ఎన్నికల అధికారులు వెంకటేశ్వర్లు, శివప్రసాద్‌ల బృందం నామినేషన్ పత్రాలను నిబంధనల ప్రకారం పరిశీలించనుంది.



ఈ పరిశీలన ప్రక్రియ సజావుగా సాగేందుకు స్థానిక ఎస్సైలు సాయినాథ్ చౌదరి, లావణ్య పర్యవేక్షణలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు.
ఈ 15 ఎంపీటీసీ స్థానాల్లో పరిశీలన సత్యవేడు మండలంలోని పీవీపురం, కన్నవరం, దాసుకుప్పం, అంబాకం, శిరణంబుదూరు, మదనంబేడు, సత్యవేడు--1, సత్యవేడు--2, సత్యవేడు--3, సత్యవేడు--4, కాలమనాయుడుపేట, పెద్దఈటిపాకం, ఇరుకులం, మల్లవారిపాలెం తూర్పు, చెరివి ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి నామినేషన్ల పరిశీలన చేపట్టనున్నారు. ఈ సందర్భంగా సహాయ ఎన్నికల అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పైన పేర్కొన్న 15 ఎంపీటీసీ స్థానాలకు దాఖలైన నామినేషన్ పత్రాలను సంబంధిత నిబంధనల ప్రకారం పరిశీలించనున్నట్లు వివరించారు. పరిశీలన అనంతరం అర్హత కలిగిన అభ్యర్థుల నామినేషన్లపై తదుపరి ఎన్నికల ప్రక్రియ కొనసాగనుంది.
ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్ల పరిశీలనను పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు, పోలీసు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహిస్తున్నారు.

# గెలుపుపై నమ్మకం లేకే టీడీపీ శిఖండి రాజకీయాలు!

- రాజధానిలో వైయస్ఆర్‌సీపీ కండువాలతో టీడీపీ అభ్యర్థుల నామినేషన్లు.. సిగ్గుచేటు
- కండువాలు కప్పుకొని నామినేషన్లు వేయాల్సిన దుస్థితి టీడీపీకి పట్టింది.
- వైయస్ఆర్‌సీపీ అభ్యర్థులకు రక్షణ కల్పించలేని పోలీసు వ్యవస్థ ఎందుకు?
- అధికార పార్టీకి ఒక న్యాయం.. ప్రతిపక్షానికి మరో న్యాయమా? పోలీసుల తీరు మారాలి.
- నామినేషన్లు వేసే హక్కును అడ్డుకునే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.
- దౌర్జన్యాలు ఆపి, స్థానిక సంస్థల ఎన్నికలను స్వేచ్ఛగా, ప్రజాస్వామ్యబద్ధంగానిర్వహించాలి.
- వైయస్ఆర్‌సీపీ మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు స్పష్టం.

ప్రజాభూమి ప్రతినిధి,గుంటూరు:
స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల సందర్భంగా వైయస్ఆర్‌సీపీ అభ్యర్థులను అడ్డుకోవడం, నామినేషన్ కేంద్రాల వద్ద దాడులు, బెదిరింపులకు పాల్పడటం, మహిళా అభ్యర్థుల పట్ల అవమానకరంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధమని పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మండిపడ్డారు. రాజధాని ప్రాంతంలో వైయస్ఆర్‌సీపీ కండువాలు కప్పుకొని టీడీపీ అభ్యర్థులు నామినేషన్లు వేయాల్సిన పరిస్థితి రావడం ఆ పార్టీ దిగజారుడు రాజకీయాల దుస్థితికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల సందర్భంగా రాజధాని ప్రాంతంలో చోటుచేసుకున్న పరిణామాలు, పోలీసుల వ్యవహారశైలిపై గుంటూరులోని జేకేసీ రోడ్డులో ఉన్న తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో నంబూరు శంకరరావు మాట్లాడారు. పోలీసులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించకుండా నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని, ప్రతి అభ్యర్థికి స్వేచ్ఛగా నామినేషన్ వేసే హక్కును కల్పించాలని స్పష్టం చేశారు.
మీడియా సమావేశంలో నంబూరు శంకరరావు ఏమన్నారంటే..
– ఇది టీడీపీ శిఖండి రాజకీయాలకు పరాకాష్ఠ
"43--44 ఏళ్ల చరిత్ర ఉందని చెప్పుకునే తెలుగుదేశం పార్టీ, ఎన్నికలను ప్రజాస్వామ్య పద్ధతిలో ఎదుర్కోలేక దౌర్జన్యాలకు దిగజారడం సిగ్గుచేటు. రాజధానికి ఆనుకొని ఉన్న పెదకూరపాడు నియోజకవర్గం, అమరావతి మండలంలోనే వైయస్ఆర్‌సీపీ అభ్యర్థులు నామినేషన్లు వేసుకోలేని పరిస్థితి తీసుకొచ్చారు. గెలుపుపై నమ్మకం ఉంటే ఎన్నికలను స్వేచ్ఛగా ఎదుర్కోవాలి. కానీ రౌడీలు, గూండాలను రంగంలోకి దించి, కర్రలు, కత్తులు, రాడ్లతో భయభ్రాంతులకు గురిచేసి నామినేషన్లను అడ్డుకోవడమేంటి? వైయస్ఆర్‌సీపీ కండువాలు కప్పుకొని టీడీపీ అభ్యర్థులు నామినేషన్లు వేసే దుస్థితి ఎందుకు వచ్చింది? ఇది టీడీపీ శిఖండి రాజకీయాలకు పరాకాష్ఠ. చంద్రబాబు నాయుడు గారు, మీ పాలనలో రాజధాని పక్కనే ఎన్నికలను సక్రమంగా నిర్వహించలేని పరిస్థితి ఎందుకు వచ్చిందో సమాధానం చెప్పాలి.
– నామినేషన్ కేంద్రాల వద్ద దాడులు.. మహిళా అభ్యర్థులకూ రక్షణ లేదా?
నామినేషన్లు వేయడానికి వెళ్లిన మా అభ్యర్థులను అడ్డుకోవడం, కొట్టడం, నామినేషన్ పత్రాలు లాక్కోవడం, ఫోన్లు ధ్వంసం చేయడం, బెదిరింపులకు పాల్పడటం ఏ ప్రజాస్వామ్యంలోనైనా సమర్థించగలమా? అమరావతి నుంచి నామినేషన్ వేయడానికి వెళ్లిన మహిళా అభ్యర్థులపైనా దాడులు జరిగాయని, వారి పత్రాలను లాక్కునే ప్రయత్నాలు జరిగాయని మా దృష్టికి వచ్చింది. కోసూరు నుంచి వెళ్లిన చిన్నబాబును తీవ్రంగా కొట్టారు, ఫోన్ లాక్కొని చెవికి గాయమయ్యేలా దాడి చేశారని చెబుతున్నారు. మా నాయకులను అర్ధరాత్రి ఇళ్ల నుంచి తీసుకెళ్లడం, గృహ నిర్బంధాలు చేయడం, పోలీస్ స్టేషన్ల ఎదుటే బెదిరింపులకు పాల్పడటం ఏమిటి? నామినేషన్లు వేయడానికి వెళ్లిన అభ్యర్థులకు భద్రత కల్పించాల్సిన వ్యవస్థే వారికి అడ్డంకిగా మారితే ప్రజాస్వామ్యానికి రక్షణ ఎక్కడ? ఇలాంటి ఘటనలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.
– పోలీసులూ, ఉన్నతాధికారులూ బాధ్యత గుర్తించాలి
ఎస్పీ, కలెక్టర్, ఎన్నికల అధికారులకు మా అభ్యర్థుల జాబితాలు పంపించి, వారికి రక్షణ కల్పించి నామినేషన్లు వేసే అవకాశం ఇవ్వాలని కోరాం. 60 మంది ఎంపీటీసీ అభ్యర్థులు, ఐదుగురు జెడ్పీటీసీ అభ్యర్థుల భద్రత కోసం కూడా విజ్ఞప్తులు చేశాం. అయినా నామినేషన్ల ప్రక్రియలో మా అభ్యర్థులు ఎదుర్కొన్న ఇబ్బందులు ఆందోళన కలిగిస్తున్నాయి. పోలీసులకు ఒకటే చెబుతున్నాం..మీరు ఏ రాజకీయ పార్టీకి బానిసలు కాదు; ప్రజలకు, చట్టానికి జవాబుదారీగా పనిచేయాల్సిన ప్రభుత్వ ఉద్యోగులు. ప్రజల పన్నులతోనే మీకు జీతాలు వస్తున్నాయి. అధికారంలో ఉన్నవారు ఐదేళ్లకే మారిపోతారు, కానీ మీరు దశాబ్దాల పాటు ప్రజలకు సేవ చేయాల్సి ఉంటుంది. అధికార పార్టీకి ఒక న్యాయం, ప్రతిపక్షానికి మరో న్యాయం ఉండకూడదు. పోలీసుల వ్యవహారశైలి మారాలి. దాడులు, బెదిరింపులు, అర్ధరాత్రి అరెస్టులు, అసభ్య పదజాలంతో దూషించడం వెంటనే ఆగాలి.
– వైయస్ఆర్‌సీపీ కండువాలతో టీడీపీ నామినేషన్లు.. ఇదేం రాజకీయం?
అమరావతి, లకడపాడు, ఇతర ప్రాంతాల్లో వైయస్ఆర్‌సీపీ కండువాలు కప్పుకొని టీడీపీకి చెందిన అభ్యర్థులు నామినేషన్లు వేశారు. పల్నాడు పోలీసుల అధికారిక సామాజిక మాధ్యమ పేజీలోనూ వైయస్ఆర్‌సీపీ కండువాలతో అభ్యర్థులను తీసుకెళ్లిన దృశ్యాలు ఉన్నాయి. మా అభ్యర్థులు నామినేషన్లు వేయడానికి వెళ్తే అడ్డంకులు, దాడులు. మరోవైపు మా పార్టీ కండువాలతో ఇతర అభ్యర్థులకు నామినేషన్ల అవకాశం..ఇది ఎలాంటి వ్యవస్థ? నిజంగా ప్రజల మద్దతు ఉందని నమ్మితే ఎన్నికలను స్వేచ్ఛగా నిర్వహించండి. ఎవరు గెలుస్తారో ప్రజలే నిర్ణయిస్తారు. ప్రజల తీర్పును ఎదుర్కోలేక ఇలాంటి పద్ధతులకు దిగడం ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచడమే.
– ఎన్నికలను స్వేచ్ఛగా నిర్వహించాలి
స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల సందర్భంగా జరిగిన ఘటనలపై ఎన్నికల సంఘం తక్షణమే స్పందించాలి. నామినేషన్లు వేయకుండా అడ్డుకున్న అభ్యర్థులకు న్యాయం చేయాలి. ప్రతి అభ్యర్థికి భద్రత కల్పించి, నామినేషన్ వేసే హక్కును పరిరక్షించాలి. నామినేషన్ల ప్రక్రియలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. రాబోయే పంచాయతీ ఎన్నికల్లోనైనా ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి. ఎన్నికల్లో గెలవడం, ఓడిపోవడం సహజం. దౌర్జన్యాలతో ఎన్నికలను ప్రభావితం చేయాలని చూస్తే ప్రజాస్వామ్యంపై ప్రజలకు నమ్మకం దెబ్బతింటుంది. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించండి..ప్రజల తీర్పును గౌరవించండి" అంటూ నంబూరు శంకర్‌రావు డిమాండ్ చేశారు.

# అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలి

- ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి
- టెలికాన్ఫరెన్స్ లో అధికారులకు ఆదేశాలు జారీ చేసిన వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:
వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో విజయవాడ నగరంలో భారీ వర్షాలు, ఉరుములు, మెరుపులతో కూడిన వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున శనివారం సాయంత్రం విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్ని శాఖాధిపతులు, జోనల్ కమిషనర్లు, వార్డు స్థాయి అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. నగరంలో వర్షపు నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి వెంటనే చర్యలు చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. స్టార్మ్ వాటర్ డ్రెయిన్లు, కాలువలు, కల్వర్టులు, అవుట్‌ఫాల్స్ పూర్తిస్థాయిలో పనిచేసేలా చూసుకోవాలని, ఎక్కడైనా అడ్డంకులు ఉంటే వెంటనే తొలగించాలని సూచించారు.నగరంలోని లోతట్టు ప్రాంతాలు, వరద ముంపుకు గురయ్యే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. అవసరమైతే ప్రజలను తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ముందస్తు కార్యాచరణ సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. పునరావాస కేంద్రాలను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచి, తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, వైద్య సేవలు, ఆహారం తదితర మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, ఎస్టేట్ మరియు సంబంధిత అధికారులకు సూచించారు.పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు కొండ ప్రాంతాలు, ప్రమాదకర ప్రదేశాలు, వాగులు మరియు కాలువల పరివాహక ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలను గుర్తించి అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రాణనష్టం సంభవించే అవకాశాలు ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు.నగరంలో భారీ వృక్షాలు కూలిపోకుండా ముందస్తుగా ప్రమాదకర కొమ్మలను తొలగించాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు ప్రత్యేక బృందాలను6 సిద్ధంగా ఉంచాలని డిప్యూటీ డైరెక్టర్



(హార్టికల్చర్)ను ఆదేశించారు. అలాగే ఎక్కడైనా వృక్షాలు నేలకొరిగిన వక్షంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వెంటనే తొలగించే చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.పట్టణ ప్రణాళిక శాఖ అధికారులు నగరంలోని హోర్డింగులు, ప్రకటన బోర్డులు, యూనిపోల్స్ తదితర నిర్మాణాలను పరిశీలించాలని సూచించారు. స్థిరత్వం లేని, అనుమతులు లేని లేదా ప్రమాదకర స్థితిలో ఉన్న హోర్డింగులను తక్షణమే తొలగించి ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.అదనపు కమిషనర్ (జనరల్) నగర ప్రధాన కార్యాలయంతో పాటు అన్ని జోనల్ కార్యాలయాల్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి 24 గంటలపాటు ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే స్వీకరించి పరిష్కరించే విధంగా వ్యవస్థను బలోపేతం చేయాలని ఆదేశించారు.అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) వర్షాకాల సన్నద్ధత చర్యలు, డ్రెయిన్ల డీ-సిల్టింగ్ పనులు, మౌలిక సదుపాయాల నిర్వహణ తదితర అంశాలపై ప్రతిరోజూ సమీక్ష నిర్వహించి నివేదికలు అందించాలని కమిషనర్ పేర్కొన్నారు. జోనల్ కమిషనర్లు తమ పరిధిలోని లోతట్టు ప్రాంతాలు, ముంపు సమస్యలు తలెత్తే ప్రాంతాలు, ప్రమాదకర నిర్మాణాలను నిరంతరం పర్యవేక్షిస్తూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. శాఖాధిపతులు అందరూ అప్రమత్తంగా ఉండి అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అవసరమైన యంత్రాంగం, సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి విజయవాడ నగరాన్ని సురక్షితంగా ఉంచేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు.

# పులివెందుల మహిళా డిగ్రీ కళాశాలలో పోలియోపై అవగాహన సదస్సు

## -టీకాలే రక్షణ - పోలియో రహిత సమాజమే లక్ష్యంగా విద్యార్థుల ప్రతిజ్ఞ

ప్రజాభూమి, పులివెందుల:
ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పోలియోపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కళాశాల ఎన్.ఎస్.ఎస్. యూనిట్ వన్ అండ్ టూ ఆధ్వర్యంలో డాక్టర్ బి. శ్రీనివాసులు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. వైస్ ప్రిన్సిపాల్ మరియు ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ డాక్టర్ యు. శ్రీనిత ఈ కార్యక్రమంలో పాల్గొని పోలియో వ్యాధి లక్షణాలు, వ్యాప్తి, నివారణ చర్యలు, టీకాల ప్రాముఖ్యత గురించి విద్యార్థినులకు వివరించారు. పోలియో ఒక వైరస్ ద్వారా వ్యాపించే అంటువ్యాధి అని, ఇది ముఖ్యంగా చిన్నపిల్లల నాడీ వ్యవస్థపై ప్రభావం చూపి శాశ్వత వైకల్యానికి కారణమవుతుందని తెలిపారు. పోలియోను నివారించడానికి టీకాలు అత్యంత ముఖ్యమైనవని, ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలకు ప్రభుత్వం సూచించిన షెడ్యూల్ ప్రకారం పోలియో టీకాలు వేయించాలని సూచించారు.ఈ ఏడాది ప్రపంచ పోలియో దినోత్సవాన్ని అక్టోబర్ 24న నిర్వహిస్తున్నారని, 2026 థీమ్‌గా వన్ డే, వన్ ఫోకస్: ఎండింగ్ పోలియో ఫర్ గుడ్ అనే నినాదంతో నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పోలియో



నిర్మూలనకు కృషి చేస్తున్న వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, స్వచ్ఛంద సేవకుల సేవలను అభినందించారు.భారతదేశం 2014లో పోలియో రహిత దేశంగా ధృవీకరణ పొందినప్పటికీ, పిల్లలందరికీ టీకాలు అందించడం, వ్యాధి పర్యవేక్షణ కొనసాగించడం అవసరమని కేంద్ర ఆరోగ్య మంత్రి సూచించినట్లు తెలిపారు. పోలియోకు టీకా - ప్రతి చిన్నారికి రక్షణ; పోలియో రహిత సమాజమే మన లక్ష్యం అంటూ విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్. శ్రీనివాస్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు కనీస సౌకర్యాల కల్పనపై కమిషనర్ పరిశీలన



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:
విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శనివారం సాయంత్రం రెండవ సాధారణ పురపాలక ఎన్నికలు--2026 నేపథ్యంలో నగర పరిధిలోని పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇందులో భాగంగా కుందావారి కంట్రీకలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి, ఎన్నికల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను సమీక్షించారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలకు ఓటు వేసేందుకు వచ్చే ప్రజలకు అవసరమైన అష్యూర్డ్ మినిమమ్ ఫెసిలిటీస్ (ఏఎంఎఫ్) అందుబాటులో ఉన్నాయా లేదా అనే అంశాలను కమిషనర్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో లైట్లు, ఫ్యాన్లు, ర్యాంపులు, తాగునీటి సౌకర్యాలు తదితర కనీస మౌలిక సదుపాయాలు సమకూర్చిన తీరును క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు.దివ్యాంగులు, వృద్ధ ఓటర్లు సులభంగా పోలింగ్ కేంద్రాలకు చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ర్యాంపులు ఏర్పాటు చేయడం, పోలింగ్ కేంద్రాల్లో తగిన వెలుతురు, గాలి ప్రసరణ, తాగునీటి సదుపాయాలు కల్పించడం వంటి అంశాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించేందుకు అధికారులు చేపట్టిన ఏర్పాట్లపై కమిషనర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన సదుపాయాలను ముందస్తుగా సిద్ధం చేయడం ద్వారా ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. ఈ పర్యటనలో చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మురళి గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపు ప్రక్రియ విజయవంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు

## కౌంటింగ్ కేంద్రంలో బ్యాలెట్ బాక్సుల భద్రత, వార్డుల వారీగా కౌంటింగ్ ఏర్పాట్లపై కమిషనర్ ధ్యానచంద్ర పరిశీలన



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:
విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శనివారం రెండవ సాధారణ పురపాలక ఎన్నికలు--2026 నేపథ్యంలో పోలింగ్ అనంతరం నిర్వహించనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియను సమర్థవంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు ఆంధ్రా లయోలా కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా వివిధ పోలింగ్ కేంద్రాల నుంచి తరలించే బ్యాలెట్ బాక్సులను భద్రపరిచేందుకు ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములు, బ్యాలెట్ బాక్సులను వార్డుల వారీగా అమర్చే విధానం, కౌంటింగ్ ప్రక్రియకు అనుకూలంగా చేపట్టాల్సిన ఏర్పాట్లను పరిశీలించారు. కౌంటింగ్ సమయంలో సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, బ్యాలెట్ బాక్సులను సులభంగా గుర్తించి కౌంటింగ్ టేబుళ్లకు తరలించే విధంగా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. వార్డుల వారీగా కౌంటింగ్ టేబుళ్లను ఏర్పాటు చేయడం, ఆయా వార్డులకు సంబంధించిన బ్యాలెట్ బాక్సులను క్రమబద్ధంగా అమర్చడం, కౌంటింగ్ సిబ్బందికి బ్యాలెట్ పత్రాలను సక్రమంగా అందజేసే విధానం, కౌంటింగ్ రౌండ్ల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను కమిషనర్ పరిశీలించారు. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు సిబ్బంది విధుల కేటాయింపు, వారికి కేటాయించిన ప్రదేశాలు, కౌంటింగ్ టేబుళ్ల వద్ద అవసరమైన మౌలిక సదుపాయాలపై అధికారులతో సమీక్షించారు.అదేవిధంగా కౌంటింగ్ విధుల కోసం వివిధ ప్రాంతాల నుంచి వచ్చే సిబ్బంది బస్సుల పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. సిబ్బందిని తీసుకువచ్చే బస్సులు కౌంటింగ్ కేంద్రానికి సమీపంలో సులభంగా చేరుకునేలా, సిబ్బంది దిగిన వెంటనే బస్సులు త్వరగా వెళ్లిపోయే విధంగా పార్కింగ్ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. బస్సుల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా, సిబ్బంది సకాలంలో కౌంటింగ్ కేంద్రానికి చేరుకునేలా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు తెలిపారు.అనంతరం కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాటు చేయనున్న కౌంటింగ్ టేబుళ్లు, సిబ్బంది కూర్చునే ఏర్పాట్లు, బ్యాలెట్ బాక్సుల భద్రత, స్ట్రాంగ్ రూముల నిర్వహణ, కౌంటింగ్ కేంద్రంలో సిబ్బంది రాకపోకలు, అవసరమైన మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు, నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఎన్నికల నిర్వహణలో ప్రతి దశను అధికారులు సమన్వయంతో పర్యవేక్షిస్తూ, కౌంటింగ్ కేంద్రంలో బ్యాలెట్ బాక్సుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, కౌంటింగ్ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని కమిషనర్ తెలిపారు. ఈ పర్యటనలో మేయర్ ఆర్ ఓ మరియు హౌసింగ్ పీడీ రజనీకుమారి, చీఫ్ ఇంజనీర్ పి సత్యకుమారి చీఫ్ సిటీ ప్లానర్ కే సంజయ్ రత్నకుమార్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు, అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# ఖైదీల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

**– కడప కేంద్ర, మహిళా ప్రత్యేక కారాగారాల్లో బోర్డ్ ఆఫ్ విజిటర్స్ కమిటీ తనిఖీలు**

ప్రజాభూమి ప్రతినిధి, కడప లీగల్
బోర్డ్ ఆఫ్ విజిటర్స్ కమిటీ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రామ గోపాల్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు కడప కేంద్ర కారాగారం, మహిళా ప్రత్యేక కారాగారాలను సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కారాగారాల్లోని సౌకర్యాలు, ఖైదీల సంక్షేమం, న్యాయ సహాయం అందుతున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మొక్కలు నాటే కార్యక్రమం కూడా చేపట్టారు. కమిటీ సభ్యులు ఖైదీల గదులు, వంటశాలలు, ఆసుపత్రి, నిల్వ గదులు, మరుగుదొడ్లు, పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. ఖైదీలకు అందిస్తున్న ఆహార నాణ్యత, వసతి, వైద్య సదుపాయాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఖైదీలు వివిధ వృత్తి నైపుణ్యాలతో తయారు చేస్తున్న వస్తువులు, వాటి తయారీ ప్రక్రియను పరిశీలించి, సంబంధిత అధికారులతో చర్చించారు.

## లితుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ఏపీసీపీడీసీఎల్ సమీక్షా సమావేశంలి

### తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా అప్రమత్తంగా ఉండాలి: సీఎండీ పి. పుల్లారెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:
తూర్పు మధ్య, ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా తుఫాన్ ప్రభావంతో బలమైన గాలులు, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో, ఏపీసీపీడీసీఎల్ పరిధిలో విద్యుత్ సరఫరా వ్యవస్థ సన్నద్ధతపై సీఎండీ పి. పుల్లారెడ్డి అన్ని జిల్లాల సూపరింటెండింగ్ ఇంజనీర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ, తుఫాన్ ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భారీ వర్షాలు, బలమైన గాలుల కారణంగా విద్యుత్ స్తంభాలు, విద్యుత్ లైన్లు దెబ్బతినే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడిన సందర్భాల్లో వాటిని సాధ్యమైనంత త్వరగా పునరుద్ధరించేందుకు అవసరమైన సిబ్బంది, వాహనాలు, మరమ్మతు పరికరాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు క్షేత్రస్థాయి సిబ్బంది అందుబాటులో ఉండాలని, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.అన్ని సర్కిల్,డివిజన్ స్థాయిలో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేశామని,తుఫాన్ ప్రభావం దృష్ట్యా ఏ విద్యుత్ ఉద్యోగి సెలవు తీసుకోవడానికి వీలు లేదని సీఎండీ తెలిపారు. తుఫాన్ సమయంలో ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, తెగిపడిన విద్యుత్ తీగలను ఎట్టి పరిస్థితుల్లోనూ తాకవద్దని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాలు లేదా సరఫరా అంతరాయాలకు సంబంధించిన సమాచారం అందిన వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## రాచకండ్రిగలో తాగునీటి సమస్యకు తాత్కాలిక పరిష్కారం

### ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా.. పంచాయతీ కార్యదర్శి యూసఫ్ ఖాన్ చొరవకు గ్రామస్తుల హర్షం




ప్రజా భూమి ప్రతినిధి -- వరదయ్యపాలెం:
తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలంలోని బత్తలవల్లం పంచాయతీ పరిధిలోని రాచకండ్రిగ గ్రామంలో గత కొన్ని రోజులుగా ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు పంచాయతీ కార్యదర్శి యూసఫ్ ఖాన్ చొరవతో తాత్కాలిక పరిష్కారం లభించింది. గ్రామస్తులకు ఇబ్బందులు కలగకుండా ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయడంతో ప్రజలకు కొంత ఉపశమనం కలిగింది.గ్రామంలో బోర్ల మరమ్మతులు, పైపులైన్ల లీకేజీలు, మోటార్లలో తలెత్తిన సమస్యల కారణంగా గత కొన్ని రోజులుగా తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామస్తులు ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి యూసఫ్ ఖాన్ దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన ఆయన గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయడానికి చర్యలు చేపట్టారు. సంబంధిత సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ నీటి సరఫరా సమస్యను పరిష్కరించేందుకు కృషి చేశారు. అదేవిధంగా, బోర్లు, మోటార్లు, పైపులైన్లకు సంబంధించిన మరమ్మతులు పూర్తి చేసి, గ్రామంలో పూర్తిస్థాయిలో తాగునీటి సరఫరాను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి యూసఫ్ ఖాన్ తెలిపారు. తాగునీటి సమస్యపై తక్షణమే స్పందించి ట్యాంకర్ల ద్వారా నీటిని అందించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై ఫ్లయింగ్ స్క్వాడ్ క్షేత్రస్థాయి తనిఖీలు



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:
రెండవ సాధారణ పురపాలక ఎన్నికలు--2026 నేపథ్యంలో విజయవాడ నగరపాలక సంస్థ ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి డాక్టర్ డి. హరీష్ తన బృందంతో శనివారం నగర పరిధిలోని భవానీపురం, ఊర్మిళనగర్, చిట్టినగర్, ఐ.వి. ప్యాలెస్, 5 రూట్ ప్రాంతాల్లో క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, ఎన్నికలకు సంబంధించిన నిబంధనల పాటింపు, ఎన్నికల నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలు, ఇతర ఎన్నికల సంబంధిత అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుతీరును తనిఖీ చేసి, ఎన్నికలకు సంబంధించిన నిబంధనలపై పర్యవేక్షణ చేపట్టారు.ఎన్నికల ప్రక్రియలో భాగంగా నగర పరిధిలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలును నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎన్నికల సంబంధిత అంశాలపై ఫ్లయింగ్ స్క్వాడ్ క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహిస్తోంది.

# కూటమి పాలనలో మున్సిపాలిటీలకు మహార్దశ

## -మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు



ప్రజాభూమి ప్రతినిధి అమరావతి:
రాష్ట్ర ఎన్నికల సంఘం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఇచ్చిన అదనపు నామినేషన్ల గడువు ఈరోజు మధ్యాహ్నం 3:00 గంటలతో ముగిసిందని, వైసీపీ వారు ప్రచారం చేసుకున్నట్లు ఎక్కడా విపరీతంగా నామినేషన్లు దాఖలు కాలేదని మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు స్పష్టం చేశారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈరోజు మధ్యాహ్నం 3:00 గంటల వరకు ఎస్ఈసీ ఇచ్చిన గడువు ముగిసింది. ఇప్పటివరకు ఎన్నికల కమిషన్ వెల్లడించిన నివేదికను గమనిస్తే.. జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, వార్డుల్లో తెలుగుదేశం పార్టీతో సమానంగానే ఒకటీ రెండు లేదా మహా అయితే 5% మేర మాత్రమే అదనపు నామినేషన్లు వచ్చాయి. తాము నామినేషన్లు వేయలేకపోయామని వైసీపీ నేతలు పక్కా ప్లాన్ ప్రకారం గొడవలు సృష్టిస్తూ నాటకాలాడుతున్నారు. రాష్ట్రంలోని 28 జిల్లాల కలెక్టర్లు, ఎస్పీల నుంచి ఎన్నికల కమిషన్ స్వయంగా నివేదికలు తెప్పించుకుని, నిజంగా హింస లేదా రాజకీయ ఒత్తిళ్ల వల్ల నామినేషన్లు వేయలేకపోయిన వారికే సమయం పొడిగించిన సంగతి అందరికీ తెలిసిందే. రాష్ట్రంలో అర్బన్ లోకల్ బాడీస్ విషయానికి వస్తే.. 17 కార్పొరేషన్లు, దాదాపు 100 పైచిలుకు మున్సిపాలిటీలు ఉన్నాయి. గత హయాంలో తాడేపల్లి, మంగళగిరి వంటి ప్రాంతాలను కార్పొరేషన్లుగా మార్చడం జరిగింది. కోర్టు పరిధిలో ఉన్న సుమారు 23 స్థానాలు మినహా మిగిలిన అన్ని చోట్లా ఎన్నికలు జరుగుతున్నాయి. ఒక్క మైదుకూరు మినహాయిస్తే దాదాపు 99 మున్సిపాలిటీల్లో నోటిఫికేషన్ ఇచ్చారు. సాధారణంగా ఏ రాజకీయ పార్టీ అయినా స్థానిక ఎన్నికలకు వెళ్లేటప్పుడు 'మేము ఇది చేశాం, మాకు మళ్లీ అవకాశం ఇవ్వండి' అని చెప్పుకుని ప్రజలను ఓట్లు అడుగుతుంది. కానీ ఈరోజు జగన్ ఏ మొహం పెట్టుకుని మున్సిపాలిటీల్లో ఓట్లు అడుగుతారు? ఆయన మున్సిపాలిటీల్లో చేసినదంతా తీవ్ర విధ్వంసమే. నేపాల్‌లో భూకంపం వచ్చినప్పుడు కేవలం 15--20 సెకన్లలో అంతా అతలాకుతలమైపోయింది; మూడు నాలుగేళ్లు గడిచినా ఆ దేశం ఇప్పటికీ కోలుకోలేదు. ప్రస్తుతం మన రాష్ట్రంలోని మున్సిపాలిటీల పరిస్థితి కూడా అచ్చం అలాగే తయారైంది. జగన్ చేసిన మొదటి పెను విధ్వంసం ఏంటంటే.. కేంద్ర ఫైనాన్స్ కమిషన్ ద్వారా పట్టణాలకు, పంచాయతీలకు రావాల్సిన అభివృద్ధి నిధులను పూర్తిగా తన పథకాల కోసం దారిమళ్లించుకున్నారు. మున్సిపాలిటీలకు కనీసం నయాపైసా ఇవ్వలేదు. ఫలితంగా మురుగు కాల్వల్లో చల్లడానికి బ్లీచింగ్ పౌడర్ కూడా కొనుగోలు చేయలేని దుస్థితిలోకి మున్సిపాలిటీలు, పంచాయతీలు దిగజార్చారు. 2014-19 మధ్య చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వంలో పట్టణాలకు మహర్దశ పట్టింది. మున్సిపల్ నిధులు కేటాయించడమే కాకుండా, కేంద్రం నుంచి భారీగా నిధులు తీసుకువచ్చి అమృత్, జల్ జీవన్ మిషన్, ఎన్ఆర్ఈజీఎస్ (ఉపాధి హామీ) వంటి పథకాల ద్వారా పట్టణాల్లో అద్భుతమైన మౌలిక వసతులు కల్పించాం. కానీ ఈ ఐదేళ్ల పాలనలో జగన్ ఆ అభివృద్ధి మొత్తాన్ని సున్నా చేశారు. విధ్వంసం సృష్టించిన జగన్ ముఠాకు రాబోయే స్థానిక ఎన్నికల్లో పట్టణ ప్రజలే గట్టి బుద్ధి చెప్పడం ఖాయం.

**వైసీపీ పాలనలో మున్సిపాలిటీలపై నిలువుదోపిడీ.. టీడీపీ హయాంలోనే పట్టణాలకు పూర్వవైభవం**

వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలోని పురపాలక సంఘాలు, నగరపాలక సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేసి, ప్రజలపై మోయలేని పన్నుల భారం మోపారని మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో జరిగిన ఆర్థిక అరాచకాలు, ప్రస్తుత కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కేంద్ర ఆర్థిక సంఘం (ఫైనాన్స్ కమిషన్) నుంచి స్థానిక సంస్థల కోసం వచ్చిన దాదాపు కేంద్ర ప్రభుత్వం నుంచి కోట్ల రూపాయల నిధులను జగన్ ప్రభుత్వం తన ఇతర అవసరాల కోసం దారిమళ్లించింది. మున్సిపాలిటీలకు రూపాయి కూడా విదల్చలేదు. ఈ ఘోరాన్ని గమనించిన కేంద్ర ప్రభుత్వమే స్వయంగా స్థానిక సంస్థల బ్యాంక్ ఖాతాల్లోకి నేరుగా నిధులు జమ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒక ముఖ్యమంత్రి చేసిన తప్పుల వల్ల రాష్ట్ర పరపతి ఢిల్లీ స్థాయిలో ఎలా దెబ్బతిందో ప్రజలు గమనించాలి. తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అభివృద్ధి, సంక్షేమాలను సమపాళ్లలో తీసుకెళ్తుంది. నాడు పట్టణాలు, నగరాల్లో పేదలు, కార్మికుల ఆకలి తీర్చడానికి అన్నా క్యాంటీన్లు పెడితే జగన్ అధికారంలోకి రాగానే కక్షగట్టి ఆ అన్నా క్యాంటీన్లను మూసేసి పేదల కడుపు కొట్టారు. తర్వాత మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 269 అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసి, రోజుకు 2 లక్షల మందికి పైగా నాణ్యమైన భోజనం పెట్టింది. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం పట్టణాలు, పల్లెలు, మురికివాడల్లో ఏకంగా 25,000 కిలోమీటర్ల సీసీ రోడ్లు వేసింది. బురద అంటని వందలాది గ్రామాలను తయారు చేశాం. నాడు 5 లక్షల ఎల్ఈడీ లైట్లు వేస్తే, కేంద్ర సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 69 లక్షల ఎల్ఈడీ లైట్లు అమర్చి రికార్డు సృష్టించాం. జగన్ పాలనలో మున్సిపాలిటీల అభివృద్ధికి ఏడాదికి కనీసం 7,000 కోట్లకు మించి కేటాయించలేదు. కానీ ప్రస్తుత ప్రభుత్వం మున్సిపాలిటీల బాగు కోసం ఏకంగా ?14,000 కోట్లు బడ్జెట్‌లో కేటాయించింది. నాడు అమరావతి అభివృద్ధిలో భాగంగా విజయవాడ, గుంటూరు నగరాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల కోసం కేంద్రం ఇచ్చిన ?1,000 కోట్లను ఆపేయడంతో ఎల్ అండ్ టీ (ఛాడు) వంటి దిగ్గజ సంస్థ పనులు వదిలేసి వెళ్లిపోయింది. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తమైంది. ఇప్పుడు మళ్లీ బాధ్యత తీసుకుని ఆ పనులను పూర్తి చేస్తున్నాం. పట్టణాల్లో తాగునీరు, డ్రైనేజీ, పారిశుధ్యం ముఖ్యం. కానీ జగన్ ప్రభుత్వం మాత్రం 'చెత్త మీద పన్ను' వేసి అసలైన చెత్త ప్రభుత్వంగా పేరు తెచ్చుకుంది. ?200 కోట్లకు పైగా వసూలు చేశారు, కానీ ఎక్కడా రూపాయికి రశీదు ఇవ్వలేదు. నెలకు ?20 కట్టకపోతే పంపు కనెక్షన్లు కట్ చేస్తామని ప్రజలను బెదిరించారు. ఆ ?200 కోట్లు ఎవరి జేబుల్లోకి వెళ్లాయి? అంతేకాకుండా, గతంలో అద్దె ఆధారంగా ఉన్న ఇంటి పన్ను విధానాన్ని మార్చి, కేంద్రం వద్ద అప్పులు తెచ్చుకోవడం కోసం భూమి విలువల ఆధారంగా మార్చేశారు. గతంలో ?6,000 ఉన్న నా ఇంటి పన్నే నేడు ?15,000 అయ్యిందంటే సామాన్యుల పరిస్థితి ఏంటి? కేంద్రానికి జగన్ ఇచ్చిన లిఖితపూర్వక హామీ వల్ల ఆ భారాన్ని ఒక్కసారిగా రద్దు చేయలేని పరిస్థితి తెచ్చారు. భూకంపం వచ్చిన నేపాల్ దేశం ఇప్పటికీ కోలుకోలేకపోయింది. జగన్ పాలనలో మున్సిపాలిటీలు కూడా డ్రైనేజీ లీకేజీలు, పేరుకుపోయిన చెత్త, దోమలతో నరకప్రాయంగా మారాయి. ఆ విధ్వంసం నుంచి పట్టణాలను కాపాడేందుకు కూటమి ప్రభుత్వం రాగానే ?2,500 కోట్లతో 6,000 కిలోమీటర్ల రోడ్లను బాగు చేశాం. మున్సిపాలిటీల పరిధిలోని కాలనీల్లో గత పాలకులు ఫీజులు వసూలు చేసి రోడ్లు వేయకపోతే, మా ప్రభుత్వం 883 కిలోమీటర్ల అంతర్గత సీసీ రోడ్లను పూర్తి చేసింది. గత ప్రభుత్వం కేంద్ర పథకాల మ్యాచింగ్ గ్రాంట్లు చెల్లించకపోవడంతో ఆగిపోయిన అమృత్, జల్ జీవన్ మిషన్ వంటి పథకాలకు రాష్ట్ర వాటా నిధులను వెంటనే విడుదల చేశాం. దీంతో రాష్ట్రానికి దాదాపు ?16,000 కోట్ల విలువైన జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టులు అందుబాటులోకి వచ్చి ప్రతి ఇంటికీ రక్షిత తాగునీరు అందబోతోంది. కేటాయించిన బడ్జెట్‌ను ఖర్చు చేయకుండా కాగితాలకే పరిమితం చేసిన చరిత్ర జగన్‌ది అయితే, కేటాయింపులను నూరుశాతం ఖర్చు చేసి పట్టణాలను బాగు చేస్తున్న చరిత్ర చంద్రబాబు గారిది.

**నగర జీవితాన్ని నరకంగా మార్చిన వైసీపీ.. మున్సిపల్ ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కే లేదు**

వైసీపీ ఐదేళ్ల అస్తవ్యస్త పాలనలో పట్టణాల్లోని పేదలు, మధ్యతరగతి ప్రజలు, మురికివాడల ప్రజలు పడ్డ నరకయాతన వర్ణనాతీతమని అశోక్ బాబు మండిపడ్డారు. పట్టణ ప్రజలకు ఏనాడూ సౌకర్యాలు కల్పించని జగన్ మోహన్ రెడ్డి, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్లు వేస్తారని ఆయన నిలదీశారు. మున్సిపాలిటీల్లో ధనవంతులు తమ భవనాలు తాము కట్టుకుని ఎలాగోలా ఉండగలిగారు గానీ, చిన్న చిన్న ఇళ్లల్లో, స్లమ్ ఏరియాల్లో నివసించే నిరుపేదలు వైసీపీ హయాంలో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. 'పట్టణ ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి నేను ఇది చేశాను' అని చెప్పుకోవడానికి జగన్ మేనిఫెస్టోలో ఒక్కటంటే ఒక్క అంశమైనా ఉందా? పేదలకు సెంటు స్థలం, 30 లక్షల ఇళ్లు ఇస్తామని చెప్పి జగన్ ప్రభుత్వం భారీ మోసానికి తెరలేపింది. పనికిరాని భూములు, 5--6 అడుగుల మేర ముంపునకు గురయ్యే లోతట్టు భూములను ల్యాండ్ అక్విజిషన్ పేరుతో సేకరించి దాదాపు ?6,000 కోట్ల అవినీతికి పాల్పడ్డారు. ఉచితంగా ఇసుక, ఐరన్, సిమెంట్ ఇస్తామని కాంట్రాక్టర్లకు బిల్లులు ఎగ్గొట్టి లబ్ధిదారులను నిలువునా మోసం చేశారు. విశాఖపట్నం, కాకినాడ, రాజమండ్రి, తిరుపతి వంటి పెద్ద కార్పొరేషన్లకు సొంత ఆదాయ వనరులు ఉండటంతో నెట్టుకొచ్చాయి. కానీ గుడివాడ, జగ్గయ్యపేట, తిరువూరు, రాయలసీమలోని చిన్న మున్సిపాలిటీలు నిధులు లేక, డ్రైనేజీ వ్యవస్థలు పాడై, దోమలు, రోగాలతో అల్లాడిపోయాయి. పక్క ఊర్ల నుంచి ఎవరైనా పట్టణాలకు రావాలంటేనే భయపడే పరిస్థితులు కల్పించారు. తెలుగుదేశం పార్టీ తరఫున మేము ఈ ఎన్నికల్లో ప్రజల ముందుకు సగర్వంగా వెళ్లి చేసిన పనులను చెప్పుకోగలం. పేదల కడుపు నింపడానికి 269 అన్నా క్యాంటీన్లు నడిపాం. వీధుల్లో వెలుగులు నింపడానికి 69 లక్షల ఎల్ఈడీ లైట్లు వేశాం. సమర్థవంతమైన వాటర్ మేనేజ్‌మెంట్ ద్వారా ఒకప్పుడు మూడు నాలుగు రోజులకు ఒకసారి వచ్చే మంచినీటిని, అవసరమైన పట్టణాల్లో రోజుకు 8 నుంచి 10 గంటల పాటు సరఫరా చేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో వేల కోట్ల విలువైన అమృత్, జల్ జీవన్ మిషన్ పనులను వేగవంతం చేశాం. విజయవాడ మేయర్ భాగ్యలక్ష్మి గారిని తన ఐదేళ్ల పాలనలో ప్రజలకు ఏం చేశారో ఒక్క పేజీ రాయమనండి.. కనీసం ఒక్క లైన్ కూడా రాయలేరు. జగన్ ఆదేశాలతో చెత్త పన్ను వేశారు, హౌస్ టాక్స్ భారీగా పెంచారు, అర్హులైన పేదల రేషన్ కార్డులు తొలగించారు, స్లమ్ ఏరియాల్లో పారిశుధ్యం గాలికొదిలేశారు. విజయవాడ, గుంటూరు అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ పనుల బిల్లులు ఎగ్గొట్టి ఎల్ అండ్ టీ కంపెనీ వెళ్లిపోయేలా చేశారు. ఆ బకాయిలన్నీ చెల్లించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించింది కూటమి ప్రభుత్వమే. జగన్ తన పాలనలో మున్సిపాలిటీలకు ఏనాడూ 7,000 కోట్లకు మించి బడ్జెట్ ఇవ్వలేదు. కానీ నేడు కూటమి ప్రభుత్వం ఏకంగా 14,000 కోట్లతో రికార్డు స్థాయి బడ్జెట్ ఇచ్చింది. గతంలో పాడైపోయిన 6,000 కిలోమీటర్ల రోడ్లను సరిచేశాం. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలోని కాలనీల్లో 880 కిలోమీటర్ల మేర సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేశాం. మనుషులతో చెత్త తోయించే పద్ధతి మారాలని సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, పంచాయతీల్లో చెత్త సేకరణ కోసం 2,000 బ్యాటరీ ఆపరేటెడ్ వెహికల్స్‌ను రంగంలోకి దించాం. జగన్ కేవలం పార్టీ ప్రచారం కోసం బియ్యం వ్యాన్లు కొంటే, ఈ బ్యాటరీ వాహనాలు రాష్ట్రంలోని 5 కోట్ల మంది ప్రజల ఆరోగ్యానికి ఉపయోగపడుతున్నాయి. గతంలో పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు పెంచినట్లే పెంచి తగ్గించిన జగన్ పాలనకు భిన్నంగా.. మా ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికులకు పూర్తి రక్షణ కల్పిస్తోంది. విధుల్లో ప్రమాదవశాత్తూ ఎవరైనా మరణిస్తే ?1 కోటి ప్రమాద బీమా (ఇన్సూరెన్స్), గాయపడితే ?25 లక్షల సంక్షేమ సహాయం అందిస్తున్నాం. కార్మికుల భద్రత కోసం చేతి గ్లౌజులు, ఆధునిక రక్షణ పరికరాలను సమకూరుస్తూ వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం.

**లక్షలాది టిడ్కో ఇళ్లను శిథిలావస్థకు చేర్చి అసాంఘిక శక్తులకు అడ్డాగా మార్చిన పాపం వైసీపీదే**

గత వైసీపీ ఐదేళ్ల పాలనలో పట్టణాలు, మున్సిపాలిటీలను సర్వనాశనం చేసి, పేదల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మున్సిపల్ ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అన్నిటికంటే దౌర్భాగ్యమైన అంశం టిడ్కో ఇళ్ల వ్యవహారం. గత టీడీపీ ప్రభుత్వం పేదల కోసం లక్షలాది సకల సౌకర్యాలతో కూడిన టిడ్కో ఇళ్లను నిర్మించి, పదవీకాలం ఆఖరి నెలల్లో గృహప్రవేశాలు కూడా చేయించింది. కానీ అధికారంలోకి వచ్చిన జగన్, కక్షగట్టి ఆ ఇళ్ల కేటాయింపులను నిలిపివేశారు. ఆయన హయాంలో ఆఖరి రోజు వరకు ఒక్క ఇల్లు కూడా పేదలకు ఇవ్వలేదు. ఫలితంగా తలుపులు, కిటికీలు ఊడిపోయి, అసాంఘిక కార్యకలాపాలకు నిలయాలుగా మారాయి. నేడు కూటమి ప్రభుత్వం ఆ ఇళ్లన్నింటినీ మరమ్మతులు చేసి పేదలకు అప్పగించే ప్రక్రియను వేగవంతం చేసింది. పేదలకు సెంటు భూమి ఇస్తామని చెప్పి, 5-10 లక్షల విలువైన భూములను 30-40 లక్షలకు కొని, వైసీపీ నాయకులు పంచుకుని ?6,000 కోట్ల భారీ స్కామ్‌కు పాల్పడ్డారు. ఊరికి 30-40 కిలోమీటర్ల దూరంలోని కొండ ప్రాంతాల్లో నివాసయోగ్యం కాని భూములను పేదల మొహాన కొట్టారు. కానీ కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి అర్బన్ ప్రాంతాల్లో 2 సెంట్లు, రూరల్ ప్రాంతాల్లో 3 సెంట్లు కేటాయించడమే కాకుండా, కేంద్రంతో మాట్లాడి లక్షలాది పక్కా ఇళ్లను మంజూరు చేయిస్తోంది. విజయవాడ, మంగళగిరి ప్రాంతాల్లో దాదాపు 30 ఏళ్లుగా ప్రభుత్వ భూముల్లో నివాసముంటున్న 60 వేల మంది నిరుపేదలకు, దాదాపు 60,000 కోట్ల మార్కెట్ విలువైన ఆస్తులపై సర్వహక్కులు కల్పిస్తూ రిజిస్ట్రేషన్ పట్టాలు అందజేశాం. విజయవాడ బనవపున్నయ్య స్టేడియంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు స్వయంగా పట్టాలు ఇస్తున్నప్పుడు పేదల కళ్లల్లో కనిపించిన ఆనందం వెలకట్టలేనిది. 'రెండు కోట్ల విలువైన ఈ ఆస్తిని అమ్ముకోను.. నా బిడ్డల భవిష్యత్తు కోసం దాచుకుంటాను' అని ఒక పేద మహిళ చెప్పిన మాటలు ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం. మున్సిపాలిటీల్లో సమస్యల పరిష్కారం కేవలం రూ.10 బల్బు మార్చినంత సులువు కాదు; డ్రైనేజీ నెట్‌వర్క్‌లు, సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల కోసం కోట్లాది రూపాయల నిధులు వెచ్చించాలి. జగన్ వదిలేసి వెళ్లిన మిలియన్ల టన్నుల చెత్తను క్లియర్ చేస్తూ, వేస్ట్-టు-ఎనర్జీ, ఎరువుల తయారీ ప్రాసెసింగ్ కేంద్రాలను పునరుద్ధరించాం. రాష్ట్రాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రతి నెల మూడో శనివారం సీఎం చంద్రబాబు గారే స్వయంగా 'స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో పాల్గొని ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రోత్సాహంతో సోలార్ విద్యుత్ వాడకం పెరిగి లక్షలాది కుటుంబాలకు కరెంట్ బిల్లుల భారం తగ్గింది. మధ్యతరగతి ప్రజలకు నెలకు దాదాపు ?2,500 వరకు ఆదా అవుతోంది. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ పరికరాలను అందిస్తున్నాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేస్తున్నాం. గత ఐదేళ్లలో ఒక్క రోడ్డు వేయని జగన్ పాలనను తుడిచిపెడుతూ, ?2,500 కోట్లతో వేల కిలోమీటర్ల రోడ్లను సరిదిద్దాం. జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ తాగునీరు, ప్రతి వీధిలో ఎల్ఈడీ వెలుగులు నింపాం. బటన్లు నొక్కామని చెప్పుకోవడం తప్ప అర్హులైన వేలాది మందికి పథకాలు ఎగ్గొట్టిన చరిత్ర జగన్‌ది. మున్సిపల్ ఎన్నికల వేళ తమ వాళ్లతోనే టీడీపీ కండువాలు కప్పించి, నామినేషన్ పత్రాలు చించివేసి, దొంగ వీడియోలు చిత్రీకరించి మీడియాలో ప్రచారం చేయించిన ఘనుడు జగన్. ఇలాంటి క్రిమినల్ ఆలోచనలతో సుప్రీంకోర్టుకు వెళ్లి టీడీపీ రౌడీయిజం చేస్తోందని అబద్ధాలు చెప్పారు. ఈ నెల 27న సుప్రీంకోర్టు విచారణలో వైసీపీ బండారం మొత్తం బయటపడటం ఖాయం. కనీసం కన్నతల్లిని, తోడబుట్టిన చెల్లెలిని గౌరవించని, చెల్లి పెళ్లికి కూడా వెళ్లని వ్యక్తి ప్రజా జీవితంలో ఉంటూ రాష్ట్రాన్ని, ప్రజలను ఎలా కాపాడతారని మహిళా లోకం ప్రశ్నిస్తోంది. విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, తిరుపతి, కాకినాడ, చివరకు సొంత జిల్లా కడప కార్పొరేషన్లలో ఐదేళ్లలో ఏం అభివృద్ధి చేశారో ఒక్క పేజీ నివేదిక రూపంలో చూపించగలరా? ఒకవేళ చూపిస్తే మేమే 'శభాష్' అంటాం. కానీ వారు చెప్పుకోవడానికి ఒక్క పనీ లేదు. అదే కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించడానికి పేజీలు కూడా సరిపోవు. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమిలో సీట్ల సర్దుబాట్లు పూర్తయ్యాయి. త్వరలోనే జాబితా విడుదల చేసి పూర్తిస్థాయి ప్రచారంలోకి వెళ్తున్నాం. ప్రజలు కూడా పరిసరాల పరిశుభ్రతకు సహకరిస్తూ, పట్టణాల సమగ్ర అభివృద్ధి కోసం రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నామని అశోక్ బాబు అన్నారు.

# స్థానిక ఎన్నికల్లో వెన్నుపోటు పార్టీ రావణకాష్టం -వైయస్సార్‌సీపీ మహిళా అభ్యర్థులపైనా పైశాచికత్వం

## -నోటికొచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకోబోం: బండి పుణ్యశీల

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి:
స్థానిక ఎన్నికల్లో ఓటమి తప్పదన్న భయంతో, ఎలాగైనా ప్రధాన విపక్షం బరిలో నిలవకూడదన్న ఉద్దేశంతో వెన్నుపోటు పార్టీ కూటమి ప్రభుత్వం పలు చోట్ల విధ్వంసం సృష్టిస్తోందని వైయస్సార్‌సీపీ అధికార ప్రతినిధి బండి పుణ్యశీల ఫైర్ అయ్యారు. అందులో భాగంగా, చివరకు వైయస్సార్‌సీపీ మహిళా అభ్యర్థులను సైతం వదలకుండా, దాడులు చేస్తూ పైశాచికత్వం ప్రదర్శిస్తున్నారని ఆమె ధ్వజమెత్తారు. మహిళలన్న కనీసం గౌరవం కూడా లేకుండా, అత్యంత హేయంగా గర్భిణిపై దాడి చేయడంతో పాటు, మరో మహిళ పట్ల దుశ్శాసన పర్వం చేశారని ఆక్షేపించారు.

వెన్నుపోటు పార్టీ చేస్తున్న అరాచకాలను ఆధారాలతో సహా జగన్‌గారు బయట పెట్టడంతో, ఓర్చుకోలేక ఆయనపై అవాకులు చెవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. వెన్నుపోటు పార్టీ నాయకులు ఇకనైనా నోరు అదుపులో పెట్టుకోవాలని తేల్చి చెప్పారు. లేకపోతే వారికి తగిన గుణపాఠం చెబుతామని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన బండి పుణ్యశీల వార్నింగ్ ఇచ్చారు. ప్రెస్‌మీట్‌లో బండి పుణ్యశీల ఇంకా ఏం మాట్లాడారంటే..:

స్థానిక ఎన్నికల్లో వెన్నుపోటు పార్టీ రావణకాష్టం:
రాష్ట్రంలో ఇప్పుడు స్థానిక ఎన్నికల్లో చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు, విధ్వంసం చూస్తుంటే మనం అసలు ప్రజాస్వామ్యం అనేది ఉందా? అన్న సందేహం కలుగుతోంది. స్థానిక ఎన్నికల్లో ఓటమి తప్పదన్న భయంతో, పోటీలో ప్రధాన విపక్షం లేకుండా చేసి, ఎలాగైనా గెలవాలన్న దురుద్దేశంతో పలు రకాల కుట్రలు చేస్తున్నారు. మా పార్టీ నుంచి పోటీ చేస్తారన్న అభ్యర్థులను తొలుత బెదిరించారు. ఆ తర్వాత తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేసే ప్రయత్నం చేశారు. అంతటితో ఆగకుండా, మా పార్టీ అభ్యర్థులు నామినేషన్లు వేయకుండా దారుణంగా వ్యవహరించారు. వారిపై దాడి చేశారు. వారి చేతుల్లోని నామినేషన్ పత్రాలు లాక్కుని చింపేశారు. ఎక్కడైనా నామినేషన్ వేస్తే, చివరకు ఆర్ఓ చేతిలో నుంచి కూడా లాక్కుని చింపేశారు. ఇవన్నీ పోలీసుల సమక్షంలోనే జరిగాయి. అయినా ఎక్కడైనా నామినేషన్లు ఉంటే, రకరకాల సాకులు చూపి, వాటిని స్క్రూటినీలో తీసేసే కుట్ర చేస్తున్నారు.

అడుగడుగునా మహిళలపై పైశాచికత్వం:
అభ్యర్థుల నుంచి నామినేషన్ పత్రాలు లాక్కుంటున్నప్పుడు కనీసం మహిళలని కూడా చూడడం లేదు. వారి పట్ల అత్యంత హేయంగా ప్రవర్తించారు. నిండు గర్భిణీని సైతం విడిచిపెట్టలేదు. మరో అభ్యర్థిని చీర లాగేశారు.. అంటూ పలు ఘటనలు ఉదహరించారు.

అనంతపురం జిల్లా ధర్మవరం మున్సిపాలిటీలో 32వ వార్డు కౌన్సిలర్ స్థానానికి నామినేషన్ వేయడానికి వెళుతున్న వైయస్సార్ సీపీ మహిళా అభ్యర్థిని, బోయ -- వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన తలారి నళిపై టీడీపీ నేత శంకర్ దాడి చేసి చీర లాగాడు. చీర లాగేయడమేంటి, మీరేమైనా కీచకులా? చిత్తూరులో నామినేషన్ వేయడానికి వెళ్తున్న యువతిని అసభ్యంగా తాకుతూ, నామినేషన్ పత్రాలను లాక్కోవడానికి టీడీపీ మూకలు ప్రయత్నించాయి. శ్రీసత్యసాయి జిల్లాలో తాడిమర్రి మండల నాయకుడు తాడమర్రి చంద్రశేఖర్ రెడ్డి, ఆయన బంధువుల ఇళ్లలోకి పోలీసులు చొరబడి 9 నెలల గర్భవతిని, ఇతర మహిళలను, వైయస్సార్ సీపీ కార్యకర్తలను దారుణంగా కొట్టారు. మాజీ మంత్రి విడదల రజినీ గారిని మూడు రోజుల పాటు ఇంట్లోనే బంధించి, అభ్యర్థులకు నామినేషన్ పత్రాలు, బీఫామ్ లు కూడా ఇచ్చే పరిస్థితి లేకుండా చేయడమే కాకుండా, ఓ మహిళా ఎస్సై దారుణంగా కిందకు తోసేశారు. చంద్రబాబు భజన చేయడంలో ముందుండే మహిళా హోంమంత్రి వంగలపూడి అనిత గారికి ఇవేవీ కనిపించడం లేదా?.

కడపలో ఎమ్మెల్యే మాధవీరెడ్డి.. ప్రెస్‌మీట్లో తన మేయర్ అభ్యర్థిని పక్కనబెట్టుకుని, ప్రత్యర్థుల్ని నామినేషన్ వేయనీయకండి, అడ్డుకోండని మాట్లాడుతోందంటే అసలు ఆమె ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధేనా, ఓ మహిళేనా అని అడుగుతున్నాం.

జగన్‌గారిపై నోరెత్తితే ఊరుకునేది లేదు:
గల్లా మాధవి వంటి ఎమ్మెల్యేలు జగన్‌గారి మేనకోడలు పెళ్లి గురించి తెగ బాధపడిపోతున్నారు. రాష్ట్రంలో ఇన్ని దారుణాలు జరుగుతుంటే వాటి గురించి మాట్లాడటం మానేసి, నిస్సిగ్గుగా ఇలాంటి మాటలు మాట్లాడతారా? అసలు మీరు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ఎమ్మెల్యేలుగా, ప్రజలకు సమాధానం చెప్పాల్సిన వ్యక్తులేనా అని అడుగుతున్నాం. చంద్రబాబు భజన చేసుకుంటే చాలు, ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదనుకుంటున్నారా?అందుకే ఆయన జగన్‌గారిపై అవాకులు చెవాకులు పేలుతున్నారు. స్థానిక ఎన్నికల్లో మీరు మా పార్టీ పేరుతో దాఖలు చేసిన ఫేక్ నామినేషన్లతో సహా, ప్రతి అంశాన్ని మా పార్టీ అధినేత, మాజీ సీఎం శ్రీ వైయస్ జగన్ చూపారు. దీంతో దిక్కు తోచక, వాటికి సమాధానం చెప్పలేక పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారు. 'బొండా ఉమా, నీకు నిజంగా దమ్ము ధైర్యం ఉంటే జగన్‌గారు చెప్పిన వివరాలు, చూపిన ఆధారాలకు సమాధానం చెప్పు. అంతే కానీ నోరు ఉంది కదా అని ఇష్టారాజ్యంగా మాట్లాడితే చూస్తూ ఊరుకోం. ఇకనైనా నోరు అదుపులో పెట్టుకో. లేకపోతే మా పార్టీ మహిళలే నీకు తగిన బుద్ధి చెబుతారు'.. అని బండి పుణ్యశీల హెచ్చరించారు.

ప్రజాభూమి

పోలవరం

ఆదివారం, అక్టోబర్ 25, 2026

11

# వీఆర్‌పురంలో నామినేషన్ల పరిశీలనపై ఉన్నతాధికారుల తనిఖీ

❋ స్క్రూటినీ ప్రక్రియను పరిశీలించిన సాధారణ పరిశీలకులు చేతన్ టీఎస్, కలెక్టర్ దినేష్ కుమార్

❋ నిబంధనల మేరకు పారదర్శకంగా పరిశీలన జరపాలి






ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం: పోలవరం జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పూర్తికావడంతో శనివారం విఆర్ పురం ఎంపీడీవో కార్యాలయంలో కొనసాగుతున్న నామినేషన్ల పరిశీలన (స్క్రూటినీ) ప్రక్రియను సాధారణ పరిశీలకులు చేతన్ టీఎస్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. దినేష్ కుమార్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ పత్రాలు, అభ్యర్థులు సమర్పించిన ధ్రువపత్రాలను ఎన్నికల నిబంధనలు, రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

అభ్యర్థుల అర్హతలు, సమర్పించిన పత్రాల చెల్లుబాటు తదితర అంశాలను నిబంధనల ప్రకారం ధ్రువీకరించిన అనంతరం మాత్రమే నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశించారు. నామినేషన్ల పరిశీలనలో పూర్తిస్థాయి పారదర్శకత, నిష్పక్షపాత వైఖరిని పాటించాలని పరిశీలకులు, కలెక్టర్ స్పష్టం చేశారు.

ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు, వివాదాలకు అవకాశం లేకుండా ప్రతి అంశాన్ని నిబంధనల మేరకు నమోదు చేయాలని సూచించారు. అలాగే అవసరమైన రికార్డులను సక్రమంగా నిర్వహిస్తూ, ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా స్క్రూటినీ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ నరేంద్ర పడాల్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి చంద్రశేఖర్, ఎన్నికల అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# గంగవరం వైసీపీ జడ్పీటీసీగా బీఫామ్ ఎవరికి?

## దిండి బాబీ, బల్లెం శివ మధ్య ఆసక్తికర పోటీ.. అధిష్ఠానం నిర్ణయంపై ఉత్కంఠ




ప్రజాభూమి ప్రతినిధి గంగవరం : పోలవరం జిల్లా గంగవరం మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి ఎంపికపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది పార్టీ తరపున సీనియర్ నాయకుడు దిండి వీర వెంకట సత్య నాగ మహేష్ (బాబీ) సూరంపాలెం పంచాయతీ మాజీ అధ్యక్షుడు బల్లెం శివ పోటీకి సిద్ధమవడంతో,పార్టీ అధిష్ఠానం ఎవరి పేరును అధికారిక అభ్యర్థిగా ఖరారు చేస్తుందన్న చర్చ జోరందుకుంది సీనియర్ నాయకుడిగా దిండి బాబీ వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడైన దిండి వీర వెంకట సత్య నాగ మహేష్ (బాబీ) పార్టీ తరఫున జడ్పీటీసీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు పార్టీ కోసం పనిచేస్తూ,తన రాజకీయ అనుభవంతో జడ్పీటీసీ స్థానాన్ని ఆశిస్తున్న ఆయనకు అధిష్ఠానం బీఫామ్ ఇస్తుందా? అన్నది పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారింది.

ఐదేళ్ల పంచాయతీ పాలన అనుభవంతో బల్లెం శివమరోవైపు,సూరంపాలెం పంచాయతీ అధ్యక్షుడిగా ఐదేళ్లపాటు కొనసాగిన బల్లెం శివ కూడా జడ్పీటీసీ అభ్యర్థిత్వాన్ని ఆశిస్తున్నారు పంచాయతీ అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవంతో ఆయనకు పార్టీ అధిష్ఠానం అవకాశం కల్పిస్తుందా? అన్న ప్రశ్న కూడా రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది అధిష్ఠానం నిర్ణయమే కీలకంఒకవైపు పార్టీ సీనియర్ నాయకుడిగా దిండి బాబీ మరోవైపు ఐదేళ్లపాటు పంచాయతీ అధ్యక్షుడిగా పనిచేసిన బల్లెం శివ ఇద్దరూ జడ్పీటీసీ అభ్యర్థిత్వాన్ని ఆశిస్తున్న నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ అధిష్ఠానం తీసుకునే నిర్ణయంపై ఉత్కంఠ నెలకొంది.

ఇద్దరిలో ఎవరికి పార్టీ అధికారిక బీఫామ్ అందుతుంది?ఎవరిని ఎన్నికల బరిలో పార్టీ అభ్యర్థిగా నిలబెడుతుంది? అనేది ఇప్పుడు ప్రధాన చర్చగా మారింది నామినేషన్లు దాఖలు



చేసిన ఇద్దరు నాయకుల్లో పార్టీ అధిష్ఠానం ఎవరికి ప్రాధాన్యం ఇస్తుందన్నది అధికారిక ప్రకటన వెలువడిన తర్వాతే స్పష్టత రానుంది. అప్పటివరకు గంగవరం జడ్పీటీసీ అభ్యర్థి ఎంపికపై ఉత్కంఠ కొనసాగనుంది

# బొంగరాలపాడులో కత్తులతో దాడి.. ఇద్దరికి గాయాలు!

### భూ వివాదమే కారణమని బాధితుల ఆరోపణ



### పోలీసుల అదుపులో నిందితుడు?

ప్రజా భూమి ప్రతినిధి అడ్డతీగల పోలవరం జిల్లా అడ్డతీగల మండలం బొంగరాలపాడు సమీపంలో భూ వివాదం



నేపథ్యంలో ఇద్దరిపై గుర్తుతెలియని వ్యక్తులు కత్తులతో దాడికి పాల్పడిన ఘటన కలకలం రేపింది. బీజేపీ నాయకురాలు బొమ్మిడి వీణ భారతి, ఎర్రబెల్లి శ్రీరామకృష్ణారావులపై దాడి జరగడంతో వారు గాయపడ్డారు.వివరాల్లోకి వెళితే.. రాజమహేంద్రవరానికి చెందిన శ్రీరామకృష్ణారావు బొంగరాలపాడులోని తన భూమికి సంబంధించిన రీ-సర్వే పనుల నిమిత్తం అక్కడికి వెళ్లారు. ఈ సమయంలో కొందరు వ్యక్తులు వీణ భారతి, శ్రీరామకృష్ణారావులపై ఒక్కసారిగా దాడికి దిగినట్లు సమాచారం. గాయపడిన వారిని స్థానికులు వెంటనే అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరానికి తరలించారు.

### భూ వివాదమే కారణమా?

తన భూమికి సంబంధించిన వివాదాల నేపథ్యంలోనే ఈ దాడి జరిగినట్లు శ్రీరామకృష్ణారావు మీడియాకు వెల్లడించారు. ఘటనకు దారితీసిన పరిస్థితులు, దాడిలో పాల్గొన్న వ్యక్తుల వివరాలపై పోలీసులు విచారణ చేపట్టారు. నిందితుల్లో ఒకరు పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం. దీనిపై అధికారిక ధ్రువీకరణ రావాల్సి ఉంది.

### క్షతగాత్రులకు నాయకుల పరామర్శ

దాడి ఘటన గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే మిర్యాల శిరీషాదేవి భర్త మట్టం విజయభాస్కర్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి స్వప్నకుమారి, కోసూరి విశ్వనాథం తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. క్షతగాత్రులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితినితెలుసుకున్నారు. బాధితులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

### పోలీసుల దర్యాప్తు

సమాచారం అందుకున్న సీఐ గజేంద్రకుమార్, అడ్డతీగల ఎస్సై బి. వినోద్ ఘటనాస్థలాన్ని పరిశీలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది. భూ వివాదాలు హింసాత్మక ఘటనలకు దారితీయకుండా చట్టపరమైన మార్గాల్లో పరిష్కరించుకోవాల్సిన అవసరాన్ని ఈ ఘటన మరోసారి గుర్తుచేస్తోంది. దాడికి గల పూర్తి కారణాలు, నిందితుల పాత్రపై పోలీసుల విచారణలో స్పష్టత రావాల్సి ఉంది.

# పొత్తులు విఫలం

## అన్ని పార్టీలు జెడ్పిటిసి బరిలో

### పార్టీల నుంచి రెబల్స్?

### జడ్పిటిసి ఎవరిని వరించెనో..

ప్రజాభూమి ప్రతినిధి కూనవరం..

మండలంలోని జెడ్పిటిసి స్థానానికి అన్ని పార్టీలు వారి వారి అభ్యర్థులతో నామినేషన్లు దాఖలు చేయడం జరి గింది. మండలంలో కూటమి ప్రభు త్వం అయినా బిజెపి టిడిపి జనసేన పొత్తు అనుకున్నారు పొత్తులో భాగంగా బిజెపికి జెడ్పిటిసి కేటాయించడం జరిగిందని, కొన్ని వార్త కథనాలు రావడం జరిగింది దాని తర్వాత టిడిపిలో గందరగోళం అలుముకొని బిజెపి నుండి రెండు నామినేషన్లు టిడిపి నుండి మూడు నామినేషన్లు వేయడం జరిగింది అలాగే జనసేన నుండి కూడా ఒక నామినేషన్ సిపిఎం వైసీపీ పొత్తు అని అన్నారు తదుపరి వైసిపి నుండి భార్య భర్తలు నామినేషన్ వేయగా ఒకరు వైఎస్ఆర్ సిపి రెబల్ గా నామినేషన్ వేయడం జరిగింది, అలాగే పొత్తును విఫలం అవ్వడంతో సిపిఎం కూడా జడ్పిటిసి స్థానానికి నామి నేషన్ దాఖలు చేయడం జరిగింది. మండలంలో కాంగ్రెస్ పార్టీ నుండి కూడా జడ్పిటిసి స్థానానికి నామి నే షన్ దాఖలు చేయడం జరిగింది అలాగే అన్ని పార్టీల నుండి కూడా జెడ్పిటిసి స్థానాలకి పోటీపడుతు న్నారు మరి జెడ్పిటిసి స్థానం ఎవరిని వరిస్తుంది పొత్తులు సఫలీకృతం అయితే ఒకలాగా సఫలీ కృతం కాకపోతే ఒకలాగా జడ్పిటిసి స్థానానికి పోటీపడుతున్న జడ్పిటిసి అభ్యర్థులు ఈ స్థానం ఎవరిని వరిస్తుందో చూడాలి అలాగే ప్రజలు ఎవరి వైపు మొగ్గు చూపుతారనేది కూడా ఒక ఆశాజనకంగానే ఉంది.

# అడ్డతీగల మండలానికి 9,123 సెమిస్ట్ రీ2 పుస్తకాలు

## త్వరలో పాఠశాలలకు పంపిణీ

ప్రజా భూమి ప్రతినిధి అడ్డతీగల

పోలవరం జిల్లా అడ్డతీగల మండలంలోని 92 పాఠశాలలకు పంపిణీ చేసేందుకు 9,123 సెట్ల సెమిస్ట్రీ 2 పుస్తకాలు చేరుకున్నాయని మండల విద్యాశాఖాధికారి-2 పి. శ్రీనివాసరావు తెలిపారు.మండల విద్యాశాఖాధికారి కార్యాలయానికి ఈ పుస్తకాలు చేరుకున్నాయని, త్వరలోనే ఆయా పాఠశాలలకు పంపిణీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.

విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలను సకాలంలో అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.









# అడ్డతీగలలో బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభం

### యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి: సీఐ గజేంద్రకుమార్

ప్రజా భూమి ప్రతినిధి అడ్డతీగల

పోలవరం జిల్లా అడ్డతీగలలో బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను శుక్రవారం సీఐ గజేంద్రకుమార్ ప్రారంభించారు. ఈ నెల 24, 25 తేదీల్లో రెండు రోజుల పాటు ఈ పోటీలు నిర్వహించనున్నట్లు టోర్న మెంట్ నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీల్లో వివిధ మండలాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఐ గజేంద్రకుమార్ మాట్లాడుతూ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఇలాంటి టోర్నమెంట్లు ఎంత గానో దోహదపడతాయన్నారు. యువత చెడు మార్గాలకు దూరంగా ఉంటూ క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వంతోపాటు క్రమశిక్షణ, ఐకమత్యం, పట్టుదలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. యువత ఇటువంటి క్రీడా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా న్యాయవాది రమణ, దంగేటి సత్యనారాయణ, అడ్డాల బాబు, రాంప్రసాద్, వేణు అప్పారావు, బోండ్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. టోర్నమెంట్ ప్రారంభంతో క్రీడాకారుల్లో ఉత్సాహం నెలకొంది.

# స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ నామినేషన్లను పరిశీలించిన కలెక్టర్



ప్రజా భూమి ప్రతినిధి కూనవరం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీ టీసీ నామినేషన్ల పరిశీలన ప్రక్రియను పరిశీలించిన సాధారణ పరిశీలకులు చేతన్ టీఎస్, జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్పోలవరం జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు



సంబంధించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో, శనివారం కూనవరం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్న నామినేషన్ల పరిశీలన (స్క్రూటినీ) ప్రక్రియను సాధారణ పరిశీలకులు చేతన్ టీఎస్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. దినేష్ కుమార్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నామినేషన్ పత్రాలను ఎన్నికల నిబంధనలు, రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించాలని, అభ్యర్థుల అర్హతలు, సమర్పించిన ధ్రువపత్రాలను నిబంధనల మేరకు తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు.స్క్రూటినీ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని పరిశీలకులు, కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా ప్రతి నామినేషన్‌పై నిర్ణయం తీసుకోవాలని, సంబంధిత రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. పరిశీలన ప్రక్రియలో ఎన్నికల అధికారులు, సబ్ కలెక్టర్ నరేంద్ర పడాల్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి చంద్రశేఖర్ సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# గంగవరం జడ్పీటీసీ అభ్యర్థిగా దిండి నాగ మహేష్ (బాబీ)కు వైసీపీ నేతల మద్దతు



ప్రజాభూమి ప్రతినిధి గంగవరం : పోలవరం జిల్లా గంగవరం మండల జడ్పీటీసీ అభ్యర్థిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున దిండి వీర వెంకట సత్య నాగ మహేష్ (బాబీ) నామినేషన్ దాఖలు చేశారు శుక్రవారం రంపచోడవరం జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీకి చెందిన పలువురు నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు గంగవరం మండలంలో జడ్పీటీసీ స్థానం జనరల్ కేటగిరీకి కేటాయించడంతో పార్టీ తరఫున బరిలో నిలిచిన వీర వెంకట సత్య నాగ మహేష్ (బాబీ)కు నాయకులు,కార్యకర్తలు మద్దతుగా నిలిచారు రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి సమష్టిగా కృషి చేయాలని,ప్రజల్లోకి వెళ్లి పార్టీ విధానాలను వివరించాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు గంగవరం మండలంలో జడ్పీటీసీ ఎన్నికలు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్న నేపథ్యంలో ప్రధాన పార్టీల అభ్యర్థుల ప్రచారం,వ్యూహాలు,ప్రజా మద్దతు ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపనున్నాయి ఈ కార్యక్రమంలో పిల్లా అచారావు మామిడి సత్యనారాయణ వైఎస్ఆర్సిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గంగవరంలో నామినేషన్ల పరిశీలనకు పటిష్ట పోలీస్ భద్రత



❖ జిల్లా ఎస్పీ ఆదేశాలతో అప్రమత్తమైన పోలీస్ సిబ్బంది ❖ అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేక తనిఖీలు

ప్రజాభూమి ప్రతినిధి గంగవరం:

పోలవరం జిల్లా గంగవరం మండలంలో జడ్పీటీసీ,ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 21నుంచి 23వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగగా,24వ తేదీన నిర్వహించిన నామినేషన్ల పరిశీలన కార్యక్రమం సందర్భంగా పోలీసులు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టారు జిల్లా ఎస్పీ చక్రవర్తి ఆదేశాల మేరకు గంగవరం ఎస్సై వెంకయ్య పోలీస్ సిబ్బందిని అప్రమత్తం చేసి,నామినేషన్ల పరిశీలన కేంద్రం వద్ద పటిష్ట తనిఖీలు నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు నామినేషన్ల పరిశీలన ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు పోలీస్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేపట్టారు ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా భద్రతా చర్యలు అమలు చేస్తూ,ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులకు తావులేకుండా విధులు నిర్వహించారు ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని,శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్సై వెంకయ్య సిబ్బందికి సూచించారు.

# నామినేషన్ల పరిశీలన కేంద్రాలను సందర్శించిన కలెక్టర్, ఎస్పీ



### నామినేషన్ల స్క్రూటినీ ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా జరిగేలా పటిష్ట భద్రతా ఏర్పాట్లు అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచన

ప్రజాభూమి మచిలీపట్నం ప్రతినిధి:

జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల పరిశీలన (స్క్రూటినీ) ప్రక్రియ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు లు గన్నవరం, ఉంగుటూరులలోని నామినేషన్ల పరిశీలనా కేంద్రాలను సందర్శించి అక్కడ చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా నామినేషన్ల పరిశీలన ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా, కేంద్రాల వద్ద శాంతిభద్రతలకు విఘాతం ఏర్పడకుండా అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎన్నికల నిబంధనలను పక్కాగా అమలు చేస్తూ, అభ్యర్థులు, వారి ప్రతినిధులు, ఎన్నికల సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు.ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీస్, ఎన్నికల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు.



## ఎన్నికల ప్రచారాన్ని ముగించి అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ కౌన్సిలర్

### సంతోషంలోనే కాదు.. సంతాపంలోనూ సమీపం లోనే ఉంటానని నిరూపించుకున్న మనసున్న ప్రజా ప్రతినిధి



ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం:

మచిలీపట్నం 21 వ డివిజన్ పరిధిలోని జనశక్తి నగర్ లో పోతబోయిన కోటేశ్వరరావు ( 45 ) కొంతకాలంగా అనారో గ్యంతో బాధపడుతూ శుక్రవారం రాత్రి మరణించారు. తోపుడు బండి పై కూరగాయలు విక్రయించుకుంటూ జీవించే పోతబోయిన నాంచారమ్మ కుమారుని మరణ వార్త తెలుసుకొని వెంటనే స్పందించి కోటేశ్వరరావు అంత్యక్రియలను జరిపించేవరకు బాధ్యత తీసుకున్న వైఎస్ఆర్సిపి మాజీ కౌన్సిలర్ బందెల థామస్ నోబుల్ మంచి మనసు పట్ల స్థానికులు ప్రశంసిస్తున్నారు ప్రస్తుత 21 వ వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా అభ్యర్థిని శ్రీమతి తంటిపూడి కవిత పోటీ చేస్తున్నారు. ఆమె భర్త బందెల థామస్ నోబుల్ శనివారం ఉదయం సతీసమేతంగా డివిజన్లో ఎన్నికల ప్రచారా న్ని నిర్వహిస్తున్నారు. కార్యకర్తల ద్వారా కోటేశ్వరరావు మరణ వార్త తెలుసుకొని అప్పటికప్పుడే డో ర్ టు డోర్ క్యాంపెయిన్ ముగించి విచారంలో ఉన్న కుటుంబాన్ని పరామర్శించారు. అంతేకా కుండా మృతి చెందిన కోటేశ్వరరావు శవపేటికను స్వయంగా భుజం కలిపి మోసారు. స్థానిక నవీన్ మిట్టల్ కాలనీలోని బరియల్ గ్రౌండ్లో అంత్యక్రియలు ముగిసే వరకు ఆయన బాధిత కుటుంబంతో ఉన్నారు.

## కూటమి నాయకులు మైనార్టీ ద్రోహులు ఎంసిపి పార్టీ సహాయ కార్యదర్శి ఖాదర్ బాషా




ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ

మైనారిటీల ద్రోహులు కూటమి ప్రభుత్వం ఎంసిపిఐ (యు )పార్టీ రాష్ట్ర సహాయ కార్య దర్శి ఎస్ కె ఖాదర్ బాషా,ఎంసీపిఐ (యు )పార్టీ విజయవాడ నగర కార్య లయం సీ ఎస్ ఐ చర్చి వించిపేట కార్య లయం లో మీడియా సమావేశం జరిగింది ఈ సమావేశం లో పార్టీ రాష్ట్ర సహాయ కార్య దర్శి ఎస్ కె ఖాదర్ బాషా మాట్లాడు తు కూటమి ప్రభుత్వం వక్ఫ సవరణ బిల్ పేరుతో భూములను లాక్కొవాటానికి ముస్లిం సమాజం పెద్ద ఎత్తున్న ఉద్యమం చేస్తే కూటమి లో ఉన్న ముస్లిం లు పాల్గొనలేదు అని అలాగే జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ముస్లిం లు ఉగ్రవాదులు అని అన్నా రు అప్పుడు కూడా కూటమి లో ఉన్న ముస్లిం లు నోరులు పడి పోయాయి అని కూటమి విజయవాడ పశ్చిమ అభ్యర్థులు డివిజన్ లో ఓట్ల ప్రచారం లో ఒటర్ లను మాకు ఓట్లు వేయకపోతే మీకు సంక్షేమ పథకాలు రావు అని భయభ్రాంతుల కు గురి చేస్తున్నారు అని కొన్ని డివిజన్ లో పక్క నియోజకవర్గం లో నుండి అభ్యర్థులను నిల బెట్టారు అని అన్నా రు పార్టీ రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యులు ఎస్ డి సలీం మాట్లాడు తు సర్ పేరుతో ఓట్ హక్కు పై దాడి చేస్తుంటే దానికి వ్యతిరేకం గా ఉద్యమాలు చేస్తుంటే ముఖ్యం గా మైనారిటీ ల ఓట్లు తీస్తుంటే కనీసం కూటమి లో ఉన్న ముస్లిం సమాజం నోర్లు పడిపోయాయి అని ఈ రోజు ఏ మొఖాలు పెట్టు కొని ఓట్లు అడుగుతున్నా రు అన్నా రు ఈ సమావేశం లో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్ కె అజా జ్ పాల్గొన్నారు.

## 55 వ డివిజన్లో తెదేపా అభ్యర్థి పెద్ది రమేష్ ప్రచారానికి ప్రజాదరణ

ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ



విజయవాడ , నవంబర్ 1వ తేదీన జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి తనను గెలిపించాలని 55వ డివిజన్ ఓటర్లకు ఆ డివిజన్ తెలుగుదేశం అభ్యర్థి పెద్ది రమేష్ విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక 55 డివిజన్లో పెద్ది రమేష్ డివిజన్లోని పలు ప్రాంతాల్లో కూటమి నాయకులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ది రమేష్ మాట్లాడుతూ డివిజన్లో తనకు మంచి ప్రజాదరణ లభిస్తోందని సంతోషం వ్యక్తం చేశారు. జనసేన, బిజెపి బలపరిచిన కూటమి అభ్యర్థిగా ఎన్నికల్లో నిలిచిన తన పట్ల ప్రజల్లో ఎంతో ఆదరణ కనబడుతోందని చెప్పారు. 55వ డివిజన్ సమస్యల పరిష్కారం కోసం అహర్నిశం కృషి చేస్తానని అన్నారు. కార్పొరేటర్ గా ఎన్నికైన తర్వాత 55వ డివిజన్ ప్రజానీకానికి తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని పెద్ది రమేష్ హామీ ఇచ్చారు. నవంబర్ 1వ తేదీన జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి తనను , మేయర్ అభ్యర్థి వంగవీటి రాధాకృష్ణకు గాజు గ్లాస్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. 55వ డివిజన్ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఎన్నికల్లో తనను కార్పొరేటర్ గా గెలిపించి ఆశీర్వదించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గెలుపు రేసులో తిరుపతి అనూష

### గ్లాస్ గుర్తుకు ఓటేయాలని ప్రజలకు అభ్యర్థన
### డివిజన్లో పర్యటించిన బుద్ధా వెంకన్న,చెన్నుపాటి శ్రీను,వక్ఫ్ బోర్డు డైరెక్టర్ ఖాజా



ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ

విజయవాడ పశ్చిమ నియోజకవర్గం భవానీ పురం 39వ వార్డులో జనసేన పార్టీ అభ్యర్థి అనూష తిరుపతికి మద్దతుగా తెలుగుదేశం పార్టీ మరియు విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి బుద్ధా వెంకన్న, తెలుగుదేశం పార్టీ నాయకులు చెన్నుపాటి శ్రీను, వక్ఫ్ బోర్డు మాజీ డైరెక్టర్ ఖాజా, ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వార్డులోని వివిధ ప్రాంతాల్లో ప్రజలను కలుస్తూ జనసేన అభ్యర్థి అనూష తిరుపతి కి మద్దతు తెలిపారు.

స్థానిక ప్రజలతో మమేకమవుతూ వార్డులోని సమస్యలు, అభివృద్ధి అవసరాలపై చర్చించారు.కూటమి అభ్యర్థికి మద్దతుగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన అభ్యర్థి తిరుపతి అనూష మాట్లాడుతూ 39వ వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు వార్డులోని సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని చెప్పారు.ప్రజలు తనపై ఉంచే నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, వారి అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.వార్డులోని ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తానని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి తన వంతు ప్రయత్నం చేస్తానని పేర్కొన్నారు. వార్డు అభివృద్ధి అనేది కేవలం మాటలకే పరిమితం కాకుండా ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడేలా ఉండాలని తిరుపతి అనూష అన్నారు.

స్థానికంగా ప్రజలు ఎదుర్కొనే సమస్యలను గుర్తించి, వాటికి పరిష్కార మార్గాలను అన్వేషిస్తూ వార్డు అభివృ ద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తానని, ప్రజలతో నిరంతరం సంబంధాలు కొనసాగిస్తూ వారి అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి బుద్ధా వెంకన్న,చెన్నుపాటి శ్రీను, వక్ఫ్ బోర్డు మాజీ డైరెక్టర్ ఖాజాలు మాట్లాడుతూ కూటమి అభ్యర్థి తిరుపతి అనూష,కి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్లు తెలిపారు.

వార్డు అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ అభ్యర్థి ప్రజల ముందుకు వెళ్తున్నారని చెప్పారు. ఎన్నిక ల ప్రచారంలో భాగంగా ప్రజలను నేరుగా కలుసుకుంటూ అభ్యర్థి లక్ష్యాలను వివరిస్తున్న ట్లు తెలిపారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయ కులు, కార్యకర్తలు పరస్పర సమన్వ యంతో పనిచేస్తూ ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. 39వ వార్డులో ప్రజల అవసరాలను గుర్తించి, వారి ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్ర మాలు ముందుకు తీసుకెళ్ల డమే లక్ష్యంగా అనూష తిరుపతి ప్రచారం కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని అభ్యర్థికి మద్దతు తెలిపాలని విజ్ఞప్తి చేశారు.

# అర్నబ్ తుపానుపై అప్రమత్తంగా ఉండాలి

### ముందస్తు చర్యలు, సహాయక కేంద్రాల ఏర్పాటు, విద్యుత్, తాగునీరు, నిత్యావసర సరుకుల సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలి
### జిల్లా కలెక్టర్ డీకే బాలాజి



ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:

అర్నబ్ తుపాను ముప్పును దృష్టిలో ఉంచుకుని జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి ఆదేశించారు. శనివారం సాయంత్రం ఆయన తన క్యాంపు కార్యాలయం నుంచి జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ తో కలిసి జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో తుపాను సన్నద్ధతపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తుపాను తీరం దాటే ప్రాంతంపై స్పష్టత రావాల్సి ఉన్నందున, అత్యంత ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనేలా సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ నెల 27వ తేదీ నుంచి తుపాను హెచ్చరికలు ఉన్న నేపథ్యంలో, ఈ నెల 26వ తేదీ రాత్రి నుంచి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా తమ తమ హెడ్క్వార్టర్స్లో అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు.ప్రమాదకర ప్రాంతాల ప్రజలను ముందుగానే గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, సహాయక కేంద్రాల్లో ఆహారం, తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, వైద్య సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. వీలైనంత వరకు పోలింగ్ కేంద్రాలకు వేరుగా సహాయక కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. చెట్లు కూలి రహదారులకు అంతరాయం కలగకుండా జేసీబీలు, పవర్ యంత్రాలు, ట్రాక్టర్లు సిద్ధంగా ఉంచాలని, విద్యుత్ శాఖ అదనపు స్తంభాలు, కార్మిక బృం దాలు, క్రేన్లు, ఇతర పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. తెగిపడిన విద్యుత్ తీగల వల్ల ప్రాణనష్టం జరగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యు త్ అంతరాయం ఏర్పడినా తాగునీటి సరఫరా కొనసాగేందుకు ఓవర్హెడ్ ట్యాంకులను ముందుగానే నింపాలని, మొబైల్ టవర్ల జనరేటర్లకు తగినంత డీజిల్ సిద్ధంగా ఉంచాలని తెలిపారు. రేషన్ దుకాణాలకు నిత్యావసర సరుకుల రవాణాను వేగవంతం చేసి, ఆహార కొరత రాకుండా చూడాలన్నారు.మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని, కాలువలు, డ్రైనేజీల్లో నీటి ప్రవాహానికి అడ్డంకులను తొలగించాలని ఆదేశించారు. గర్భిణులు, డయాలసిస్ రోగులు వంటి అత్యవసర వైద్య సేవలు అవసరమైన వారిని ముందుగానే గుర్తించి అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు.

పశువులకు తాగునీరు, పశుగ్రాసం అందుబాటులో ఉంచాలని సూచించారు.అన్ని మండల, డివిజన్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేసి, వాటి ఫోన్ నంబర్లను ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల ప్రాణాలను కాపాడటం, అత్యవసర సేవలకు అంతరాయం కలగకుండా చూడటం ప్రధాన లక్ష్యాలుగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

# ఎన్టీఆర్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల వ్యయ పరిశీలకులుగా బి.విజయ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:

ఎన్టీఆర్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల వ్యయ పరిశీలకులుగా రాజమహేంద్రవరం ఎ.పి రాష్ట్ర అటవీ అకాడమీ ప్రధాన అటవీ సంరక్షణాధికారి & సంచాలకులు బి.విజయ కుమార్ ని నియమిస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ ను శనివారం విజయవాడ కలెక్టరేట్ ఏవీఎస్ రెడ్డి సమావేశ మందిరం నందు జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు బి.విజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలుసుకొని స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై చర్చించడం జరిగింది. జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు బి.విజయ కుమార్ ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు తమ రోజువారీ ఖర్చులు, బ్యాంకు ఖాతా లావాదేవీలకు సంబంధించి నిర్వహించే ఎన్నికల వ్యయ రిజిస్టర్లను ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా తనిఖీ చేసి పర్యవేక్షించడం, ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలు, వ్యయ పరిమితులను ఏ అభ్యర్థి కూడా ఉల్లంఘించకుండా క్షేత్రస్థాయిలో కట్టుదిట్టమైన నిఘా ఉంచడం, జిల్లావ్యాప్తంగా పర్యటిస్తూ అభ్యర్థులు నిర్వహించే ర్యాలీలు, బహిరంగ సభలు, ప్రచార వాహనాలు, ప్రచార సామగ్రి (ఫ్లెక్సీలు, పోస్టర్లు తదితర) ఖర్చులను గుర్తించి, అధికారికంగా సమర్పించే లెక్కలతో సరిపోల్చడం జరుగుతుంది. అలాగే ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు వ్యయ పరిశీలన పురోగతి, అభ్యర్థుల ఖర్చుల వివరాలపై ఎప్పటికప్పుడు ఎన్నికల సంఘం నిర్దేశించిన అధికారిక ఇమెయిల్ observers. apsec@gmail.com ద్వారా రాష్ట్ర ఎన్నికల సంఘానికి నేరుగా నివేదికలను సమర్పించనున్నారు.

ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు జరిగే నగదు, బహుమతులు, మద్యం పంపిణీలను అడ్డుకునేందుకు జిల్లా స్థాయి ఫ్లయింగ్ స్క్వాడ్లు, స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్లు, వీడియో సర్వైలెన్స్ టీమ్లు, అకౌంటింగ్ బృందాలతో సమన్వయం చేసుకోవడం జరుగుతుంది. ఎన్నికలకు సంబంధించి ఏదైనా సమాచారాన్ని 62810 72815 కు అందజేయాలని బి.విజయ కుమార్ కోరారు.

# అవనిగడ్డ డిగ్రీ కళాశాలలో ముగిసిన మొబైల్ రిపేర్ శిక్షణ..సర్టిఫికెట్ల ప్రదానం





ప్రజా భూమి ప్రతినిధి అవనిగడ్డ

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో మొబైల్ రిపేర్ నైపుణ్య శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. మొవ్వ వి.ఎస్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ & పి.జి. కళాశాల ఆధ్వర్యంలో, అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల భాగ స్వామ్యంతో పి.ఎం. ఉషా (ప్రధానమంత్రి ఉచ్ఛతర్ శిక్షా అభియాన్) పథకం కింద, జెండర్ ఇన్క్లూజన్ అండ్ ఈక్విటీ విభాగంలో యాక్సిస ్పా యింట్ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ సహకారంతో ఈ ప్రత్యేక శిక్షణను నిర్వహించారు. ఉన్నత విద్యా సంస్థల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించి, వారిని స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహించడమే లక్ష్యంగా పి.ఎం. ఉషా స్కిల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ను అమలు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుజాత అధ్యక్షతన జరిగిన ఈ ముగింపు సభకు ముఖ్య అతిథిగా మొవ్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమారాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ సుజాత మాట్లాడుతూ గత 15 రోజుల పాటు పూర్తి అంకితభావంతో శిక్షణ తీసుకున్న విద్యార్థులను అభినందించారు. విద్యార్థులకు సాధారణ చదువుతో పాటు వృత్తి విద్యను నేర్పించడం ఎంతో అవసరమని, దీనివల్ల వారిలోని నైపుణ్యాలు గణనీయంగా అభివృద్ధి చెందుతాయని తెలిపారు. పి.ఎం. ఉషా కింద అందించిన ఈ మొబైల్ రిపేర్ శిక్షణ విద్యార్థుల భవిష్యత్తుకు ఎన్నో విధాలుగా ఉపయోగపడుతుందని, సొంతంగా ఉపాధి పొంది ఆర్థిక స్వావలంబన సాధించేందుకు ఎంతగానో దోహదపడుతుందని ఆమె పేర్కొన్నారు. అనంతరం శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న 60 మంది విద్యార్థులకు అతిథులు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మొబైల్ రిపేర్ రిసోర్స్ పర్సన్ మాధవరావుతో పాటు కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మంజుల, అంకారావు, అయ్యప్ప, స్వర్ణజ్యోతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీలో చేరిన వైసీపీ నాయకులు స్వాగతం పలికిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్





ప్రజా భూమి ప్రతినిధి అవనిగడ్డ

అవనిగడ్డ మండలం వేకనూరుకు చెందిన వైసీపీ నాయకులు గరికపాటి వెంకటేశ్వరరావు (పెద్ద బ్బాయి) వైసీపీని వీడి జనసేన పార్టీలో చేరారు. ఆయనతో పాటు పెద్దబ్బాయి మిత్రులు 16మంది కూడా పార్టీలో చేరారు. అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, జనసేన పార్టీ మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త మండలి వెంకట్రామ్ వారికి జనసేన కండువాలతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు గుడివాక శేషుబాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Sri Lakshmi Offset Printers, R.S. No.268/2;D.No. 8/180,Surampalli Village, Gannavaram Mandalam, Krishna district, Andhra Pradesh and Published from D.NO. 32-26-85/6, MSR Street Marutinagar, Eluru Road, Vijayawada-520004,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677

# పిండ లింగ నిర్ధారణ నిషేధిత (పీసీ-పీఎన్ డీటీ) చట్టం ప్రధాన లక్ష్యం

- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



ప్రజాభూమి ప్రతినిధి కాకినాడ

సమాజంలో లింగ సమా నత్వాన్ని పెంపొందించడం ప్రతి ఒక్కరి నైతిక, సామాజిక బాధ్యత అని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ స్పష్టం చేశారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా స్థాయి గర్భస్థ- పిండ లింగ నిర్ధారణ నిషేధిత (పీసీ- పీఎన్‌డీటీ) చట్ట అమలు తీరుపై నిర్వహించిన సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,పీసీ--పీఎన్‌డీటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తూ, గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ, లింగ ఎంపిక పద్ధతులను పూర్తిస్థాయిలో నిరోధించాలని అధికారులను ఆదేశించారు. జన్యుపరమైన లోపాలు, వంశపారంపర్య వ్యాధులు, క్రోమోజోమ్ సంబంధిత అసాధారణతలను గుర్తించడం వంటి చట్టబద్ధమైన వైద్య అవసరాల కోసమే ప్రీ-నేటల్ డయాగ్నస్టిక్ పరీక్షలను నిర్వహించాలని స్పష్టం చేశారు. ఆడపిల్లల భ్రూణ హత్యలను అరికట్టి, బాలికా లింగ నిష్పత్తిని మెరుగు పరచడంతోపాటు, బాలికల పట్ల వివక్షను నిర్మూలించడమే లింగ నిర్ధారణ నిషేధిత (పీసీ-- పీఎన్‌డీటీ) చట్టం ప్రధాన లక్ష్య మన్నారు. లింగ నిర్ధారణ చేయడం చట్టరీత్యా నేరమన్నారు. బాలికల జననాన్ని ప్రోత్స హించడం,వారికి నాణ్యమైన విద్య, ఆరోగ్యం, రక్షణ, సమాన అవకాశాలు కల్పించడం ద్వారా మాత్రమే సమాజంలో నిజమైన లింగ సమానత్వం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'బేటీ బచావో-- బేటీ పఢావో' కార్యక్రమం ద్వారా బాలికల మనుగడ, సంరక్షణ,విద్యకు ప్రాధాన్యత కల్పించడంతో పాటు, లింగ ఆధారిత వివక్షను అరికట్టేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అల్ట్రాసౌండ్ యంత్రాలు కలిగిన అన్ని వైద్య సంస్థలు చట్ట నిబంధనల ప్రకారం తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.తనిఖీలలో అసంపూర్ణ సమాచారం లేదా తప్పుడు వివరాలు గుర్తించినట్లయితే సంబంధిత కేంద్రాలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కొత్త గా రెండు కేంద్రాల దరఖాస్తులను, రెన్యూవల్ కొరకు ఆరు దరఖాస్తులను కమిటీ సభ్యులు అనుమతి తో ఆమోదం తెలిపారు.

**ఆకస్మిక తనిఖీలు,నిరంతర పర్యవేక్షణ తప్పనిసరి అని**

నమోదైన కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, స్పెసిఫికేస ్న్ రికార్డులు, యంత్రాల స్థితి, ప్రకటనలు, వైద్యుల అర్హతలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.నిబంధనలను ఉల్లం ఘించే కేంద్రాలపై జరిమానాలు,శిక్షల తోసహా చట్టపరమైన చర్యలు తీసు కోవాలని స్పష్టం చేశారు. అక్రమంగా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న కేంద్రాలను గుర్తించేందుకు జిల్లా టాస్క్‌ఫోర్స్ బృందాలు సమర్థవంతంగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన సందర్భాల్లో చట్ట నిబంధన లకు అనుగుణంగా డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించి, అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. చట్ట ఉల్లంఘనలు గుర్తించి నప్పుడు నిబంధనల ప్రకారం అల్ట్రాసౌండ్ యంత్రాలను సీజ్ చేయడం తోపాటు,బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అల్ట్రాసౌండ్ యంత్రాల వినియోగంపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంచాలని, వాటి నమోదు,వినియోగ వివరాలను పరిశీలించాలని సూచించారు.అక్రమంగా వైద్య పరికరాలను వినియోగించి లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే అవకాశాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు వైద్య ఆరోగ్య శాఖ,పోలీసు శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు సమన్వయం తో పనిచేయాలన్నారు. గ్రామస్థాయి లో ఆశా కార్యకర్తలు,అంగన్‌వాడీ కార్యకర్తల సహకారంతో పీసీ--పీఎన్‌డీటీ చట్టంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ చేయించడం చట్టవిరుద్ధమనే విషయాన్ని ప్రజలకు తెలియజేస్తూ, బాలికల పట్ల సానుకూల దృక్పథాన్ని పెంపొందించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.

అక్రమ లింగ నిర్ధారణ పరీక్షలను పూర్తిగా అరికట్టడం, బాలికలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించడం ద్వారా ఆరోగ్య కరమైన, సమానత్వం తో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి శాఖ బాధ్యతాయుతంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే అనిత, డి సి హెచ్ ఎస్ డాక్టర్ మహేష్, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ చలమయ్య, కే సూర్య చంద్రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బుట్టాయగూడెం మండల ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్లన్నీ సక్రమమే

- ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎవి. సుబ్బరాయన

ప్రజాభూమి, బుట్టాయగూడెం

బుట్టాయగూడెం మండల ప్రాదేశిక నియోజకవర్గం ఎన్నికలలో అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లన్నీ సక్రమంగా ఉన్నట్లు ఎన్నికల అధికారి ఎవి. సుబ్బరాయన స్పష్టం చేశారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల నామినేషన్ల స్వీకరణ కేంద్రంలో శనివారం నామినేషన్ల పరిశీలనను ఎన్నికల అధికారులు చేపట్టారు. ఈ ఎన్నికలకు వివిధ పార్టీల నుండి, స్వతంత్ర అభ్యర్థుల నుండి 82 నామినేషన్లు దాఖలైనట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ - 20, వైయస్ఆర్సీపీ - 28, జనసేన పార్టీ - 14, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ - 2, సిపిఎం - 3, ఇండిపెండెంట్ లు -15 నామినేషన్లను వేసినట్లు వివరించారు. తమకు అందిన నామినేషన్లన్నీ సక్రమంగా ఉన్నట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఈనెల 27వ తేదీ మధ్యాహ్నం 3:00 లోపుగా రాజకీయ పార్టీల నుండి నామినేషన్లను దాఖలు చేసిన అభ్యర్థులు తమ బీఫారాలను అందించవలసి ఉన్నట్లు అధికారులు చెప్పారు. ఈ ఎన్నికల పరిశీలన కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి కె. జ్యోతి, తహసిల్దార్ ప్రమద్వర, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పాత ఎక్సైజ్ కేసుల్లోని ముద్దాయిలకు కౌన్సెలింగ్

- రూ.1 లక్షకు బైండోవర్ కేసుల నమోదు



ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు

స్థానిక ఎన్నికల నేపథ్యంలో,పాత ఎక్సైజ్ కేసుల్లోని ముద్దాయిలకు కౌన్సెలింగ్ మరియు రూ.1 లక్షకు బైండోవర్ కేసుల నమోదు శనివారం పాలకొల్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో, ఎక్సైజ్ సీఐ మద్ది రామశేషయ్య గారి ఆధ్వర్యంలో గతంలో సుంకం చెల్లించిన మద్యం( మరియు సుంకం చెల్లించని మద్యం (), కేసుల్లో ఉన్న పాత ముద్దాయిలకు కౌన్సెలింగ్ నిర్వహించారు. తదుపరి మొత్తం ఆరుగురు(06) పాత ముద్దాయిలకు భవిష్యత్తులో ఎటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడకుండా, చట్టాన్ని గౌరవిస్తూ జీవించాలని సూచించారు. అనంతరం వారిని పాలకొల్లు మండల రెవెన్యూ అధికారి ఎదుట ముగ్గురుని (3),పోడూరు మండల రెవిన్యూ అధికారి) వారి ఎదుట ముగ్గురిని(3) హాజరుపరిచి, ఒక్కొక్కరికి రూ.1 లక్ష చొప్పున సంవత్సర కాలానికి బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ మద్ది రామశేషయ్య తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికలను స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

- స్థానిక సంస్థల ఎన్నికల సాధారణ పరిశీలకురాలు బి.లావణ్య వేణి

ప్రజాభూమి ప్రతినిధి కాకినాడ

స్థానిక సంస్థల ఎన్నికలను స్వేచ్ఛాయుత,నిష్పక్షపాత వాతావరణంలో ప్రశాంతం గా నిర్వహించేందుకు పటిష్టమైన ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు బి.లావణ్య వేణి అధికారులను ఆదేశించారు.

శనివారం స్థానిక కలెక్టరేట్ లో మున్సిపల్,ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ పై స్థానిక సంస్థల ఎన్నికల సాధారణ పరిశీల కురాలు,వ్యయ పరిశీలకులు గరుడ్ సంకేత్ సునీల్,జిల్లా కలెక్టర్ ఎం. ఎన్.హరేంధిర ప్రసాద్,జిల్లా ఎస్ పి బిందుమాధవ్ తో కలసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి చేపట్టిన ముందస్తు ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, సిబ్బంది నియామకం, శిక్షణ,పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ,భద్రతా చర్యలు తదితర అంశాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సాధారణ పరిశీలకులకు,వ్యయ పరిశీలకులకు వివరించారు. జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల సాధారణ పరిశీలకులు బి.లావణ్య వేణి మాట్లాడుతూ.. ఎన్నికల నిర్వహణలో అన్ని శాఖల అధికారులు సమన్వయం తో పనిచేస్తూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని, ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జిల్లాలో మొత్తం 1,312 పోలింగ్ కేంద్రాలు ఉన్నా యని, గత ఎన్నికల్లో సమస్యలు తలెత్తిన, సున్నితమైన ప్రాంతాల్లోని 626 పోలింగ్ కేంద్రాలను గుర్తించి ప్రత్యేక దృష్టి సారించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. సంబంధిత అధికారుల సమన్వయం తో ఇప్పటికే 257 కేంద్రాల్లో సమస్యలను పరిష్కరించామని, మిగిలిన కేంద్రాల్లోనూ రానున్న ఒకటి, రెండు రోజుల్లో అవసరమైన చర్యలు చేపట్టి సమస్యలు పునరావృతం కాకుండా పర్యవేక్షణ చేపడతామని వివరించారు. ఎన్నికల నిర్వహణ కోసం సుమారు 10 వేల మంది సిబ్బందిని నియమించి నట్లు తెలిపారు. పోలింగ్ విధులకు అవసరమైన సిబ్బందిని సమర్థవంతం గా వినియోగించుకుం టూ, అన్ని కేంద్రాల్లో ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అర్హులైన ఉద్యోగులు తమ ఓటు హక్కును సులభంగా వినియోగించుకునేలా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను సౌకర్యవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు జిల్లా కలెక్టర్ వివరించారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయాల్సిన అర్హులైన ఉద్యోగులు, ఇతర సిబ్బంది జాబితాను ఇప్పటికే సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రతి మండలానికి విడివిడి గా పోస్టల్ బ్యాలెట్లు పంపడం,సిబ్బందిని ఇతర మండలాలకు తరలించడం వల్ల ఎదురయ్యే ఇబ్బందులనుతగ్గించేందుకు ప్రత్యామ్నాయ విధానాన్ని రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఓటరు ఏ మండలంలో నమోదై ఉన్నారో,అదే మండల కేంద్రంలో లేదా సమీపం లోని ఎంపీడిఓ కార్యాలయం లో తగిన వసతులున్న సమావేశ మందిరాలను గుర్తించి ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీంతో అర్హులైన ఉద్యోగులు తమ ఓటు నమోదైన మండలంలోనే పోస్టల్ బ్యాలెట్ ద్వారా




ఓటు వేసేందుకు సౌకర్యం కల్పించవచ్చన న్నారు ఫెసిలిటేషన్ కేంద్రాల నిర్వహణకు సంబంధిం చిన తేదీలు, విధివిధానాలను ఎన్నికల షెడ్యూల్, సంబంధిత నిబంధనలకు అనుగుణంగా ఖరారు చేయనున్నట్లు వివరించారు. జిల్లాలోని 1,312 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ప్రిసైడింగ్ అధికారులు (ప్రా), సహాయ ప్రిసైడింగ్ అధికారులకు (ఏప్రా) మొదటి విడత శిక్షణ పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎన్నికల విధులపై సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించ డంతోపాటు, పోలింగ్ నిర్వహణలో అనుసరిం చాల్సిన నిబంధనలు, విధివిధానాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతోందని వివరించారు.

శాంతి భద్రతలకు ట్రాఫిక్ రద్దీకి ఏర్పాటు పటిష్టం చేసినట్లు జిల్లా ఎస్పి బిందు మాధవ్ వివరించారు. ఈ సమావేశంలో జడ్పిటిసి రిటర్నింగ్ అధికారి జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, వ్యయ పరిశీలకులు సంకేత్ గరుడ, డి ఆర్వో డాక్టర్ తిప్పే నాయక్, జడ్పీ సీఈఓ లక్ష్మణ రావు, డిపిఓ రవికుమార్ ఎన్నికల నిర్వహణకు నీ మింపబడిన వివిధ శాఖల అధికారులు, వ్యయ పరిశీలకులు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను ముప్పు నేపథ్యంలో ముందస్తు అప్రమత్తతతో

# సహాయక చర్యలకు సిద్ధం కావాలి



- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

ప్రజాభూమి ప్రతినిధి కాకినాడ

బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన అల్పపీడనం బలపడి తీవ్ర తుఫాను గా మారే అవకాశం ఉన్న నేప థ్యం లో జిల్లాలోని అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజల ప్రాణ,ఆస్తి నష్టాలను నివారించేందుకు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేం ధిర ప్రసాద్ ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లో జిల్లాస్థాయి అధికారుల తో తుఫాను ప్రభావం, ముందస్తు సన్నద్ధత,ప్రజల తరలింపు,అత్యవసర సేవల నిర్వహణ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... తుఫాను ప్రభావంతో గంటకు 100 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని, 24 గంటల్లో 20 నుంచి 25 సెంటీమీటర్ల వరకు భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని తెలి పారు. ఈ నెల 27వ తేదీ రాత్రి లేదా 28వ తేదీ ఉదయం తుఫాను తీరం దాటే అవకాశం ఉందని, తీరం దాటే ప్రాంతంపై ఈ నెల 26వ తేదీ సోమవా రం ఉదయం స్పష్టత వచ్చే అవకాశం ఉందని తెలిపారు. మచిలీపట్నం నుంచి దక్షిణ ఒడిశా తీరం మధ్య ఎక్కడైనా తుఫాను తీరం దాటే అవకాశం ఉన్నందు న తీర ప్రాంత ప్రజలను ముందుగానే గుర్తించి అవసరమైన సందర్భాల్లో సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. తీర ప్రాంతాల్లోని మత్స్య కారులు సముద్రంలో వేటకు వెళ్లకుండా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని, సముద్రంలో ఉన్న బోట్లు, మెకనైజ్డ్, మోట రైజ్డ్ పడవల వివరాలను సేకరించి అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. తీర ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాం తాలకు తరలించేందుకు అవసరమైన వాహనాలు, సిబ్బందిని ముందుగానే సిద్ధం చేయాలన్నారు. తీర ప్రాంతాల్లో ప్రసవ తేదీలు సమీపించిన గర్భిణులను గుర్తించి ఈ నెల 26వ తేదీలోగా ఆసు పత్రులకు లేదా సురక్షిత ప్రాంతాలకు తరలించే ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో మినహా ఈ నెల 27వ తేదీ ఉదయం 11 గంటల తర్వాత ప్రజలు బయటకు రాకుండా అవసరమైన అవగాహన కల్పించాలని తెలిపారు. వ్యవసాయ,ఉద్యానవన శాఖల అధికారులు రైతులను అప్రమత్తం చేసి కోతకు సిద్ధంగా ఉన్న పంటలను వీలైనంత త్వరగా కోసుకునేలా సూచనలు ఇవ్వాలన్నా రు. అరటి,బొప్పాయి, మామిడి తదితర ఉద్యానవన పంటలు ఈదురుగాలులకు దెబ్బతినకుండా తగిన రక్షణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. గత వర్షాలకు దెబ్బతిన్న కాలువలు,గండ్లు పడిన ప్రాంతాలను వెంటనే పరి శీలించి మరమ్మతులు చేపట్టాలన్నారు. ఏలేరు, పంపా,సుబ్బారెడ్డి సాగర్ రిజర్వాయర్ల తోపాటు మైనర్ ఇరిగేషన్ చెరువుల నీటిమట్టాలు,పరివాహక నీటి ప్రవాహాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ఆర్అండ్‌బీ, మున్సిపల్ కార్పొరేషన్, పంచాయ తీరాజ్ శాఖల ఇంజనీర్లు రహదారులపై రాకపోక లకు అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.ఈదురు గాలులకు చెట్లు కూలిన సందర్భాల్లో సంబంధిత శాఖల అధికారులు రెవెన్యూ శాఖ సహకారంతో వెంటనే స్పందించి జేసీబీలు, మినీ క్రేన్ల సహాయంతో చెట్లను తొలగించి రాకపోకలను పునరుద్ధరించాలని సూచించారు.దెబ్బతిన్న రహదారుల వద్ద హెచ్చ రిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. కాలువలు,డ్రైనేజీల్లో పేరుకుపోయిన గుర్ర పుడెక్క, ఇతర అడ్డం కులను తొలగించి నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా చూడాలన్నారు. సామర్లకోట కాలువ వంటి ప్రాంతాల్లో గతంలో ఎదు రైన సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఇరుకైన కల్వర్టులు, చిన్న పైపులు, జాతీయ రహ దారుల వద్ద నీటి ప్రవాహానికి అడ్డంకిగా ఉన్న ప్రాంతాలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. మున్సిపల్ పరిధిలోని వార్డులను వేర్వేరు బృందాలకు కేటాయించి, అవసరమైన యంత్రాలు, సిబ్బందితో పారిశుద్ధ్య, డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరించేలా సిద్ధంగా ఉండాలన్నారు. సముద్ర ముఖద్వారం వద్ద ముంపునీరు సజావుగా సముద్రంలోకి వెళ్లేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈదురుగాలుల కారణంగా విద్యుత్ స్తంభాలు నేలకూలే ప్రమాదం ఉన్నందున తగినన్ని విద్యుత్ స్తంభాలు, వైర్లు, ఇతర సామగ్రి, మరమ్మతు సిబ్బందిని ముందుగానే సిద్ధంగా ఉంచాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. తుఫాను సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉన్నందున పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని తాగునీటి పథకాలకు ప్రత్యామ్నాయ విద్యుత్ ఏర్పాట్లు చేయాలని, జనరేటర్లు, డీజిల్ అందుబాటులో ఉంచా లని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తాగునీటి సరఫరా నిలిచిపోకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. తుఫాను షెల్టర్లను వెంటనే తనిఖీ చేసి తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, జన రేటర్లు, నాణ్యమైన భోజనం తదితర వసతులు అందుబాటు లో ఉండేలా రెవెన్యూ, సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోస్తా ప్రాంతంలోని పెట్రోల్ బంకుల్లో డీజిల్ నిల్వలు సరిపడా ఉండేలా చూడా లన్నారు. తుఫాను సమ యంలో అత్యవసర సేవలకు ఇంధన కొరత ఏర్పడకుండా ముందస్తు సమన్వయం చేసుకో వాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కాకినాడ జీజీహెచ్‌లో విద్యుత్ అంతరాయం కలగకుండా జనరేటర్లు, తగినంత డీజిల్ నిల్వలు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఆపరేషన్ థియేటర్లు, ఐసీయూలు నిరంతరం పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పీహెచ్‌సీలలో యాంటీ వెనమ్‌తో సహా అత్యవ సర మందులు అందుబా టులో ఉండేలా చూసు కోవాలని సూచించారు. అన్ని మొబైల్ సర్వీస్ ప్రొవైడర్ల టవర్లు నిరం తరం పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, మొబైల్ టవర్ల జనరేటర్లకు తగి నంత డీజిల్ అందుబాటు లో ఉంచాలని ఆదేశించా రు. తహసీల్దార్ కార్యాల యాల్లోని వైర్‌లెస్ సెట్లు సక్రమంగా పనిచేస్తు న్నాయో లేదో తనిఖీ చేయాలని తెలిపారు. తీర ప్రాంత మండలాలతో పాటు కాకినాడ అర్బన్, రూరల్ ప్రాంతాల్లోని కమ్యూనికేషన్ వ్యవస్థలు సక్రమంగా పనిచేసేలా చూడాలని, కలెక్టరేట్‌లో ఈ నెల 26వ తేదీ ఉద యం నుంచి కంట్రోల్ రూమ్ ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అన్ని లైన్ డిపార్ట్‌మెంట్లు, ఇంజనీరింగ్ శాఖల సిబ్బంది కంట్రోల్ రూమ్ తో సమన్వయం చేసు కుంటూ అందుబాటులో ఉండాలన్నారు. వరద నీటిలో మూగ జీవాలు చిక్కుకోకుండా ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించేం దుకు ఏర్పాట్లు చేయా లని జిల్లా కలెక్టర్ సూచించారు. కాకినాడ రూరల్, ఏలేశ్వరం, రైతులపూడి తదితర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నం దున అక్కడి ప్రజలు, పశుపోషకులను అప్రమత్తం చేయాల న్నారు. పశు వులను చెట్ల కింద కట్టకుండా సురక్షిత షెల్టర్లకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీ ఆర్ఎఫ్ బృందాలను మోహరించేందుకు ఈ నెల 26వ తేదీలోగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదే శించారు. కోరింగ పర్యాటక ప్రాంతంలో తుఫాను ప్రభావం దృష్ట్యా అటవీ శాఖ అధికారులు రెండు రోజుల పాటు పర్యాటకుల సందర్శనను నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు నిత్యావసర సరుకుల కొరత ఏర్పడకుండా ఈ నెల 26వ తేదీలోగా పంపిణీకి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో పంచాయతీ కార్యద ర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు గ్రామ సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా అందు బాటులో ఉండాలని తెలిపారు.ఈ నెల 27, 28 తేదీల్లో అన్ని శాఖల సిబ్బంది తమ హెడ్‌క్వా ర్టర్లలోనే ఉండి విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. తుఫాను సన్నద్ధత చర్యల్లో భాగంగా ఈ నెల 29వ తేదీ వరకు ఎలాంటి సెలవులు మంజూరు చేయరాదని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేం ధిర ప్రసాద్ స్పష్టం చేశారు. సమావేశంలో డీ ఆర్వో డాక్టర్ డి తిప్పే నాయక్, డిపిఓ రవికుమార్, జలవనుల శాఖ ఈ ఈ శేషగిరిరావు, డ్రైనేజీ విభాగం ఈ ఈ ఎం వి వి కిషోర్, డీఈవో పి రమేష్, ఎమ్ హెచ్ ఓ పృధ్వి చరణ్, ఆర్ డబ్ల్యూ ఎస్,ఎస్ ఈ మహమ్మద్ అబ్దుల్ మదీన్, పి ఆర్ ఎస్ ఈ, పి రామ కృష్ణా రెడ్డి, ఆర్డిఓ ఎస్ మల్లి బాబు, డి ఎం సివిల్ సప్లై ఆనందరావు, డీఎస్ఓ టి ప్రసన్నలక్ష్మి వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## కాజులూరులో 97ఎంపీటీసీ నామినేషన్లు సక్రమం

**ప్రజాభూమి ప్రతినిధి,కాజులూరు**

స్థానిక సంస్థలు ఎన్నికల్లో భాగంగా ఎంపీటీసీ ఎన్నికల సంబంధించి నామినేషన్ల ప్రక్రియ శుక్రవారంతో నామినేషన్ల ఘట్టం ముగిసేసరికి మొత్తం 97 నామినేషన్లు దాఖలు అయ్యాయి. శనివారం ఆయా అభ్యర్థుల సమక్షంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో నామినేషన్లు పరిశీలించారు. దీంతో దాఖలైన నామినేషన్లు అన్నీ సక్రమంగా ఉన్నాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఒక ప్రకటనలో తెలియజేశారు.బిజేపి పార్టీ నుండి 4,తెలుగుదేశం పార్టీ నుండి 22, జనసేన పార్టీ నుండి, 22, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి 43, స్వతంత్ర అభ్యర్థులుగా 6 నామినేషన్లు సక్రమంగా ఉన్నాయని పేర్కొన్నారు. మండల పరిధిలోని అంద్రంగి- 4, ఆర్యవటం -8, బంధనపూడి- 6 ,చేదువాడ- 4 ,దుగ్గుదుర్రు-4 గొల్లపాలెం -4, అయితపూడి- 4 జగన్నాథగిరి -8 ,కాజులూరు1- 6 ,కాజులూరు2- 4, కాజులూరు3 -4 కోలంక -4, మంజేరు-7, మతకుమిల్లి- 5, పల్లిపాలెం-3 ,శలపాక -5 ఉప్పుమిల్లు- 4 మొత్తం 97 నామినేషన్లు పరిశీలించి అన్ని సక్రమంగా ఉన్నాయని పేర్కొన్నారు 27.వతేది మధ్యాహ్నం 3.00 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుందని ఈసందర్భంగా తెలిపారు.

### వార్డుల్లో హోరెత్తిన ఎన్నికల ప్రచారం

## ప్రజల నుంచి అపూర్వ ఆదరణ!



**ప్రజాభూమి ప్రతినిధి నూజివీడు**

నూజివీడు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, కొలుసు కమలాలక్ష్మి వారి తనయులు శ్రీ కొలుసు నితిన్ కృష్ణ వివిధ వార్డుల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. 26వ వార్డులో మంత్రి కొలుసు పార్థసారథి15, 16వ వార్డుల్లో కొలుసు కమలాలక్ష్మి 4వ వార్డులో శ్రీ కొలుసు నితిన్ కృష్ణ ప్రచారానికి విచ్చేసిన మంత్రి కుటుంబ సభ్యులకు స్థానిక మహిళలుమంగళహారతులతో, నుదుటన కుంకుమ తిలకం దిద్ది ఆత్మీయ స్వాగతం పలికారు. ప్రజల నుంచి లభించిన అపూర్వ ఆదరణతో ప్రచార కార్యక్రమాలు ఉత్సాహంగా సాగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దశలవారీగా పరిష్కరించి, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు నూజివీడు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు. తమపై ప్రజలు చూపిస్తున్న ఆదరాభిమానాలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఏలూరులో వాకర్స్‌ను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించిన కూటమి నాయకులు



**ప్రజాభూమి ఏలూరు**

నగరంలో ఎన్డీఏ కూటమి ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది.ఇందులో భాగంగా ఎన్డీఏ కూటమి బలపరిచిన మేయర్ అభ్యర్థి రెడ్డి అప్పలనాయుడు, ఏలూరు సీనియర్ జనసేన నాయకుడు నారా శేషు శనివారం నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భం గా సర్ సీ.ఆర్. రెడ్డి కాలేజీ,ఇండోర్ స్టేడియం,పంపుల చెరువు, జూనియర్ కాలేజీ ప్రాంతాల్లో వాకర్స్‌ను కలిసి మేయర్ అభ్యర్థి రెడ్డి అప్పలనాయుడుకు గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.అలాగే ఏలూరు నగరంలోని 62 డివిజన్లలో పోటీ చేస్తున్న ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపి గెలిపించాలని కోరారు.ప్రచారంలో భాగంగా వాకర్స్‌తో నాయకులు మమేకమై, ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యక ర్తలు, వీరమహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

## టీడీపీలోకి భారీగా చేరికలు!

**ప్రజాభూమి ప్రతినిధి,కోటబొమ్మాళి:**

నందిగాం మండలంలో వైకాపాకు చెందిన నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. దేవుపురం గ్రామ పంచాయతీ పరిధిలోని పాలవలసపేట గ్రామానికి చెందిన 15 మంది వైకాపా కుటుంబాలు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. మంత్రి అచ్చెన్నాయుడు వారిని సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కర్రుకోల లక్ష్మనాయుడు, కర్రుకోల జనార్ధనరావు, కర్రుకోల కామేశ్వరరావు (మాజీ ఎంపీటీసీ), కర్రుకోల రామకృష్ణ, కర్రుకోల షణ్ముఖరావు, కర్రుకోల వాసుదేవరావు, కర్రుకోల శ్రీనిల్, కర్రి మహిమారావు, కర్రి సుధాకరరావు, కర్రి సతీష్ కుమార్, పిన్నెల కోనలేశన్, గుంట కవిరావు, తారసి బాలకృష్ణ, బొనమిడి కృష్ణ, కర్రుకోల కృష్ణరావు, కర్రుకోల జయరావు తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు.

# అభివృద్ధి, సంక్షేమంతో పాటు పట్టణ అభివృద్ధి

- రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి



**ప్రజాభూమి ప్రతినిధి నూజివీడు**

నూజివీడు మున్సిపాలిటీ 33వ వార్డులో మున్సిపల్ ఎన్నికలు సందర్భంగా గడప గడపకు ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్ళి రాష్ట్ర, నూజివీడు నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు బ్రోచర్లలను అందజేశారు. నూజివీడు పట్టణం 29వ వార్డులో డ్రైనేజీపై సీల్డ్ వే లు (మూతలు)వేయిస్తానని మంత్రి హామీఇచ్చారు. 29 వార్డులో రామాలయం అభివృద్ధికి, ధూప, దీప, నైవేద్యాలకు శ్రీవాణి ట్రస్టు ద్వారా నిధులు సమకూర్చుతానని మంత్రి హామీఇచ్చారు. ఒక కమ్యూనిటీ హాలును మంజూరు చేస్తానని అన్నారు. ప్రజా ప్రయోజనాలు మేరకు ఇరువర్గాలతో చర్చించి సివిల్ మ్యాటరు పరిష్కారం, రాకపోకలకు అంతరాయాలను తొలగించడం పట్ల వార్డుప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, మంత్రి కొలుసు పార్థసారథికి కృతజ్ఞతలు తెలిపారు.ముందుగా వార్డు ప్రజలు, నాయకులు మంత్రికి ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ?కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సమగ్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి మున్సిపల్ ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మంత్రి ప్రజలను కోరారు. ?రాష్ట్రంలో ప్రజాసంక్షేమమే పరమావధిగా ప్రజాపాలన సాగుతోందని, పట్టణాలు సర్వతోముఖాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో కుంటుపడిన అభివృద్ధి, సంక్షేమాన్ని తిరిగి గాడిన పెట్టి, వార్డులు వారీగా మౌళిక సదుపాయాలు కల్పనకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని వివరించారు. పట్టణాల్లోని త్రాగునీరు, డ్రైనేజీ, రహదారులు, తాగునీరు, పార్కులు, తదితర అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిచేసి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు పారదర్శకంగా మంజూరు చేస్తామని, మున్సిపాలిటీలో మిగిలిన ఉన్నపనులు దశలువారీగా పూర్తిచేస్తామని అన్నారు.పట్టణాల్లో అభివృద్ధి పనులు మరింత వేగవంతం కావాలంటే కూటమి బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో ఆశీర్వదించాలని ఓటర్లకు మంత్రి విజ్ఞప్తి చేశారు.?ఈ కార్యక్రమంలో పోటీలో ఉన్న అధికారిక అభ్యర్థులు, కూటమి నాయకులు, వార్డునాయకులు, కార్యకర్తలు,వార్డుప్రముఖులు, వార్డుప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాట ఇచ్చాం.. నిలబెట్టుకున్నాం.. అభివృద్ధి చేసి చూపించాం.

- రామచంద్రపురంలో మంత్రి వాసంశెట్టి సుభాష్ ఎన్నికల ప్రచార జోరు
- ప్రజల నమ్మకమే మా బాధ్యత.. పట్టణ ప్రగతే మా లక్ష్యం
- చైర్మన్ అభ్యర్థి మేడిశెట్టి శేషారావుతో పాటు కూటమి అభ్యర్థులకు ప్రజలు మద్దతు కోరిన మంత్రి సుభాష్

**ప్రజాభూమి ప్రతినిధి, రామచంద్రపురం**

రామచంద్రపురం పట్టణ అభివృద్ధి ప్రస్థానాన్ని కొనసాగించడమే లక్ష్యంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శనివారం పట్టణంలోని 31, 29, 30 తదితర వార్డుల్లో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజలతో నేరుగా మమేకమయ్యారు. మున్సిపల్ చైర్మన్ కూటమి అభ్యర్థి మేడిశెట్టి శేషారావుతో పాటు ఆయా వార్డుల్లో కూటమి తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే తమ ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు. ప్రజలకు ఏది చెబితే అదే చేసి చూపించామని, ఇచ్చిన హామీలకే పరిమితం కాకుండా, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. మాటలు చెప్పడం కాదు.. చేతల్లో చూపించడమే మా ప్రభుత్వ నిబద్ధత. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాం.. అభివృద్ధి చేసి చూపించాం.. భవిష్యత్తులో అంతకంటే మెరుగైన అభివృద్ధిని అందిస్తాం అని మంత్రి పేర్కొన్నారు. రామచంద్రపురం పట్టణంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను ప్రతి ఒక్కరూ పరిశీలించాలని కోరారు. పట్టణంలోని ప్రతి వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలన్నదే తమ సంకల్పమని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.



**అనుభవానికి అవకాశం ఇవ్వండి.. అభివృద్ధికి బాటలు వేయండి**

మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి మేడిశెట్టి శేషారావు ప్రజా సమస్యలపై విస్తృత అవగాహన కలిగిన వ్యక్తి అని, సమాజం పట్ల బాధ్యతతో పనిచేసే నాయకుడని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. పట్టణ ప్రజల అవసరాలను అర్థం చేసుకుని, సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకత్వం స్థానిక సంస్థల్లో ఉండటం ఎంతో ముఖ్యమన్నారు. రామచంద్రపురం పట్టణ అభివృద్ధిని మరింత వేగవంతం చేయాలంటే చైర్మన్ అభ్యర్థి మేడిశెట్టి శేషారావుతో పాటు కూటమి తరఫున బరిలో ఉన్న అభ్యర్థులకు ప్రజలు తమ మద్దతు అందించాలని పిలుపునిచ్చారు. పట్టణంలో ఇప్పటికే చేపట్టిన అభివృద్ధి పనులను మరింత ముందుకు తీసుకెళ్లడంతో పాటు, ప్రజల అవసరాలకు అనుగుణంగా కొత్త కార్యక్రమాలను అమలు చేసేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.

**ఇంటింటికీ వెళ్లి అభివృద్ధి వివరించిన మంత్రి.. ప్రజలతో ముఖాముఖి**

ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి సుభాష్ ఆయా వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. కూటమి ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాల గురించి వివరించారు. పట్టణ అభివృద్ధి కోసం భవిష్యత్తులో చేపట్టనున్న కార్యక్రమాలపై ప్రజలకు తన ఆలోచనలను తెలియజేశారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వారి అభిప్రాయాలను వింటూ ప్రచారాన్ని కొనసాగించారు. పట్టణానికి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకురావడానికి ప్రజల సహకారం అవసరమని పేర్కొంటూ, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి మేడిశెట్టి శేషారావును, వార్డుల కూటమి అభ్యర్థులను తమ అమూల్యమైన ఓటుతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

**పట్టణ ప్రగతికి ప్రజల భాగస్వామ్యం కీలకం**

రామచంద్రపురం పట్టణాన్ని అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో మరింత ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో కూటమి నాయకులు సమష్టిగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలను బలోపేతం చేసుకుంటూ, పట్టణ అభివృద్ధికి సంబంధించిన అంశాలను వివరిస్తూ ఓటర్ల మద్దతు కోరుతున్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం, వారి సమస్యలకు పరిష్కారం చూపడం, పట్టణ అభివృద్ధిని నిరంతరం కొనసాగించడం తమ ప్రధాన బాధ్యతలని మంత్రి సుభాష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూటమి అభ్యర్థి మేడిశెట్టి శేషారావు, 31వ వార్డు అభ్యర్థి గుబ్బల వెంకటరమణ,29 వార్డ్ కూటమి అభ్యర్థి అంగర జయలక్ష్మి, 30 వ వార్డు అభ్యర్థి చింతాకుల చంద్రకాంతం, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవల్లి శివ, నియోజకవర్గ బీసీ నాయకులు దంగేటి గౌరీశంకర్, కట్టా నాగేశ్వరరావు, మేడిశెట్టి సూర్యనారాయణ, దొమ్మలపాటి విజయలక్ష్మి, రాజశేఖర్, వాసంశెట్టి చంద్రశేఖర్‌తో పాటు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో కూటమి గెలుపు ఏకపక్షమే కావాలి

- పార్టీ శ్రేణులకు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దిశానిర్దేశం!
- నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి

**ప్రజాభూమి ప్రతినిధి,కోటబొమ్మాళి:**

స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపు ఏకపక్షంగా ఉండేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు.

నందిగాం, టెక్కలి మండలాలకు చెందిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ అభ్యర్థులు నిమ్మాడలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. నామినేషన్ల ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితి, కూటమి పార్టీల మధ్య సమన్వయం తదితర అంశాలపై మంత్రి అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. గ్రామస్థాయిలో ప్రజలతో మమేకమవుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రతి నాయకుడు, కార్యకర్త సమష్టి బాధ్యతతో పనిచేస్తూ కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా ముందుకు సాగుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. గత వైకాపా ప్రభుత్వ పాలనలో రాష్ట్రం ఎదుర్కొన్న సమస్యలను ప్రజలకు వివరిస్తూ, కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని, క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎన్నికల కార్యాచరణను సమర్థవంతంగా అమలు చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు.నాయకులు పినకాన అజయ్ కుమార్, పి.చంద్రశేఖర్, సుబ్రమ్మ, పద్మావతి, లాడి శ్రీను తదితరులు ఉన్నారు,



# పశ్చిమ జడ్పీ చైర్మన్ రేసులో ముందున్న నరసింహ రాజు

- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గ్రీన్ సిగ్నల్!
- చర్చనీయాంశంగా మారిన కూటమి అభ్యర్థుల పోటీ

**ప్రజాభూమి ప్రతినిధి,పాలకొల్లు**

పశ్చిమగోదావరి జిల్లా ఉండి జడ్పిటిసి కూటమి అభ్యర్థిగా గా నామినేషన్ వేసిన జనసేన నాయకుడు పీవీఎల్ నరసింహా రాజు జడ్పీ చైర్మన్ రేస్లో ముందున్నట్లు ప్రచారం సాగుతుంది. శాసనసభ డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురాం కృష్ణంరాజు ఆశీస్సులతో నరసింహారాజు నామినేషన్ వేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే పవన్ కళ్యాణ్ నరసింహారాజుకు జడ్పీ చైర్మన్ పదవి ఇప్పించేందుకు సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు సీఎం చంద్రబాబు నుంచి కూడా పవన్ కళ్యాణ్ మాట్లాడి ఒప్పించినట్లు తెలుస్తోంది. దీంతో



జనసేనకు పశ్చిమ జెడ్పి చైర్మన్ పదవిని కేటాయించడానికి సీఎం కూడా అంగీకరించి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది.

**చర్చనీయాంశంగా మారిన కూటమి అభ్యర్థుల పోటీ:**

జడ్పీ చైర్మన్ పదవి రేసులో ఉన్న జనసేన పార్టీ నేత పివిఎల్ నరసింహారాజు ఇప్పటికే కూటమి అభ్యర్థి గా జడ్పిటిసి పదవి కి ఉండి మండలంలో నామినేషన్ వేసిన విషయం తెలిసిందే. అయితే నరసాపురం టిడిపి ఇంచార్జ్ పోత్తూరి రామరాజు కూడా ఉండిలో కూటమి జెడ్పిటిసి అభ్యర్థి గా నామినేషన్ వేయడం జిల్లా వ్యాప్తంగా చర్చనీయామ్ శం గా మారింది. ఒకే జడ్పిటిసి స్థానానికి కూటమి పార్టీలైన జనసేన, తెలుగుదేశం నాయకులు నామినేషన్ వేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

ఇలా కూటమి పార్టీకి చెందిన ఇద్దరు అభ్యర్థులు ఫోట పోటీగా నామినేషన్లు వేయడం కూటమి పార్టీ ఐక్యత చెడిన సంకేతం ప్రజలకు వెళ్లదా అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ జడ్పీ చైర్మన్ పదవి కూటమి పార్టీలోని జనసేనకు దక్కుతుందా లేక టిడిపికి దక్కుతుందా అనేది సమీకరణ లు ఏ మేరకు మారుతాయి అనేది వేచి చూడాల్సిందే.